
దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ



Reg.No : AMC/NTR/DCO/2024/03
BHAVANI
BHAVANI MUTUALLY AIDED COOPERATIVE THRIFT AND CREDIT SOCIETY LIMITED
(ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే గుర్తింపబడిన సంస్థ)
మీ పొదుపుకు... మీ రాబడి... బంగారు భవిష్యత్తు కోసం
చిన్న డిపాజిట్ ... పెద్ద రాబడి ...
Plot No. 71, Road No.3, P&T New Colony No.2, VIJAYAWADA - 520 008. Ph : 0866 2489456, M : 898 575 3456.



| విజయవాడ | సంపుటి : 25 | సంచిక : 55 | ది. 29-5-2026 | శుక్రవారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 25 | Issue No : 55 | Date : 29-5-2026 | Friday | Pages : 8 | Rs.1/- |


# జై కార్యకర్త... జై జై కార్యకర్త

- 2029 ఎన్నికలకు సిద్ధం కావాలి... ప్రతి ఎన్నికల్లోనూ గెలవాలి... మళ్లీ మళ్లీ ఎన్డీఏ రావాలి
- గొడ్డలి పార్టీకి అధికారం పోయినా అహంకారం పోలేదు
- విధ్వంసం సృష్టించేందుకు గొడ్డలి పార్టీకి ఏడు విభాగాలు
- మహిళలకు 33 శాతం సీట్లిస్తాం... జెన్-జీ, జెన్-అల్ఫాకు అవకాశాలిస్తాం
- డబ్బు పోతే సంపాదించుకోగలం... క్యారెక్టర్ పోతే కోలుకోలేం
- వెనుకబడిన వర్గాలను ముందుకు తీసుకెళ్తాం... బడుగులకు అండగా ఉంటాం
- సిగ్గు లేకుండా మెగా డీఎస్సీ నిర్వహణపై ఆరోపణలా...?
- సీఎం అంటే కామన్ మ్యాన్ అనేలా పాలన
- మహానాడులో టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు
- రెండు రోజుల మహానాడుకు 24.5 లక్షల మంది హాజరు
- క్లస్టర్ల వారీగా డిజిటల్ మహానాడు నిర్వహణతో క్షేత్ర స్థాయిలో కన్పించిన మహానాడు సందడి

**అమరావతి,మే 28 (వార్తాప్రభ) :** జై కార్యకర్త... జైజై కార్యకర్త అంటూ మహానాడు వేదికగా టీడీపీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నినదించారు. రెండు రోజుల మహానాడు ఆసాంతం కార్యకర్తే అధినేత అనే అంశాన్ని అడుగు అడుగునా ప్రతిబింబించేలా నడిచింది. మహానాడు రెండు రోజుల కార్యక్రమంలో జరిగిన ప్రసంగాల్లోనూ ఇదే ప్రతిఫలించింది. కార్యకర్తను మరిచిపోవద్దు అంటూ స్వయంగా చంద్రబాబు నేతలకు దిశా నిర్దేశం చేశారు. కేడర్.. కేడర్.. కేడర్.. ఇదే తారక మంత్రం కావాలని చంద్రబాబు స్పష్టం చేశారు. గురువారం రెండో రోజు మహానాడు సందర్భంగా సీఎం చంద్రబాబు ముగింపు ఉపన్యాసంలో వివిధ కీలకాంశాలను ప్రస్తావించారు. ఈ సందర్భంగా టీడీపీ అధినేత చంద్రబాబు మాట్లాడుతూ..."వర్చువల్ మహానాడు విజయవంతమైంది. అదరగొట్టింది. అత్యద్భుతంగా మహానాడు కార్యక్రమాన్ని నిర్వహించాం. రాష్ట్ర వ్యాప్తంగా 1,875 క్లస్టర్లతో పాటు 12 దేశాల నుంచి కార్యకర్తలు, నేతలు హాజరయ్యారు. ఈ రెండు రోజుల మహానాడులో ఏకంగా 24.5 లక్షల మంది హాజరు కావటం ఓ రికార్డు. రికార్డులు సృష్టించడం, వాటిని తిరగరాయడం టీడీపీకి మాత్రమే సాధ్యం. కార్యకర్తే అధినేత అనే నినాదాన్ని ఆచరిస్తూ ఈ మహానాడులో వారికి భాగస్వామ్యం కల్పించాం. ఆకాశమే హద్దుగా పార్టీలో కార్యకర్తలు ఎదిగేందుకు అవకాశాలు కల్పించాం. నేతలు, కార్యకర్తలను చూసి నేను కూడా పోటీ పడే పరిస్థితి వచ్చింది. శాశ్వతంగా పార్టీని మోసింది, మోసేది, మోయబోయేది కార్యకర్తలే. వారందరికీ పాదాభివందనం. కార్యకర్తల సంక్షేమం కోసం రూ.160 కోట్ల మేర ఖర్చు చేశాం. నాపై కార్యకర్తలు, ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా పని చేస్తున్నాను. టీడీపీ కుటుంబ సభ్యులకు నేను ఎప్పుడూ రుణపడి ఉంటాను. కార్యకర్తల బిడ్డలకు విద్య, సాధికారత, నైపుణ్యం లాంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాం. సోషల్ రీ ఇంజనీరింగ్ ద్వారా విస్తృత అవకాశాలు కల్పిస్తున్నాం, బూత్ కమిటీలు, యూనిట్లు, క్లస్టర్ల వరకూ అందరికీ న్యాయం చేస్తున్నాం. ఎథికల్ ఎకనమిక్ ఎంపవర్మెంట్ మా లక్ష్యం. నీతి నిజాయితీగా కార్యకర్తలు ఆర్థికంగా ఎదిగేలా నేను బాధ్యత తీసుకుంటాను. ప్రజల కోసం, పని చేసే కార్యకర్తల కోసం నేతలు కూడా పనిచేయాలి. పార్టీ కోసం, జెండా కోసం నేతలు, కార్యకర్తలు తమ ఆస్తులు అమ్ముకున్నారు. మెడపై కత్తి పెట్టినా జై చంద్రబాబు, జై తెలుగుదేశం అంటూ ప్రాణం వదిలిన కార్యకర్తలే నాకు శిరోధార్యం."అని చంద్రబాబు స్పష్టం చేశారు.



**రాష్ట్రం మీద గొడ్డలి వేటు పడకూడదు..** "రాష్ట్రంలో గొడ్డలి పార్టీ నేరాలు ఘోరాలు చేస్తోంది. రాజకీయాల్లో ఇలాంటి వాటిని నేను ఎప్పుడూ ఊహించలేదు. బాబాయిని హత్య చేసి నాచేతికే మరక అంటించే ప్రయత్నం చేశారు. గొడ్డలి పార్టీకి అధికారం పోయింది.. ప్రతిపక్ష హోదా పోయింది.. అయినా అహంకారం మాత్రం పోలేదు. కుట్ర, కుతంత్రాలు మాత్రం మానటం లేదు. దేశంలో ఏ రాజకీయ పార్టీకైనా యువత, రైతులు, మహిళలు ఇతర వర్గాలు విభాగాలుగా ఉంటాయి. కానీ గొడ్డలి పార్టీకి గంజాయి బ్యాచ్, బ్లేడ్ బ్యాచ్, సోషల్ మీడియా సైకోల బ్యాచ్, ఫేక్ ప్రచారాల కోసం పేటీఎం బ్యాచ్, హత్యా రాజకీయాల కిరాయి హంతక బ్యాచ్, దేవాలయాలపై దాడి చేసే బ్యాచ్, కల్తీ లిక్కర్ బ్యాచ్ కూడా మరో విభాగంగా గొడ్డలి పార్టీకి ఉంది. ఇలా ఏడు విభాగాలు ఏర్పాటు చేసుకుని రాష్ట్రాన్ని విధ్వంసం చేసేందుకు కుట్రలు పన్నుతోంది. ప్రభుత్వం చేసే మంచి పనులను ప్రజలకు అర్థమయ్యే చెప్పడాన్ను ఎంత బాధ్యతగా తీసుకుంటారో... గొడ్డలి పార్టీ కుట్రలను ఎండగట్టే విషయంలోనూ అంతే బాధ్యత తీసుకోవాలి. గొడ్డలి పార్టీ కుట్రలను ప్రజలకు వివరించాలి... వాళ్లు చేసే నష్టాన్ని ప్రజలకు అవగాహన కల్పించాలి. ఇవన్నీ చేయాలంటే పబ్లిక్‌తో కనెక్టివిటీ అనేది ముఖ్యం. వాళ్ల తప్పులను ఎండగడుతున్న సందర్భంలో మనం కూడా జాగ్రత్తగా ఉండాలి. ఏ స్థాయి వాళ్లకైనా క్యారెక్టర్ ముఖ్యం. మరక అంటకూడదు. ఎవరూ వేలెత్తి తప్పు పట్టని విధంగా నేతలు, కార్యకర్తలు పని చేయాలి. ప్రజా జీవితంలో ఉండే వాళ్లకు ఓపిక అవసరం. స్థానిక ఎన్నికల్లో మనం అంతా కలిసి సత్తా చాటాలి. ప్రతి ఎన్నికల్లో గెలవాలి. 2029 ఎన్నికలకు ఇప్పటి నుంచే సిద్ధం కావాలి. ఎన్డీఏ భాగస్వామ్య పార్టీలు, నేతలు, కార్యకర్తలతో సమన్వయంతో పాటు సఖ్యతతో మెలగాలి. గొడ్డలి పార్టీ నెవర్ అగైన్, ఎన్డీఏ అగైన్ అండ్ అగైన్ అనేదే నినాదమే మనది కావాలి."అని టీడీపీ అధినేత పిలుపు ఇచ్చారు.

**గతంలో పరదాల పాలన... ఇప్పుడు ప్రజల మధ్య పాలన..** "గత ప్రభుత్వ నిర్వాకం వల్ల అన్ని వ్యవస్థలు విధ్వంసం అయ్యాయి. అన్నింటినీ గాడిన పెట్టి పని చేస్తున్నాం. ఆర్థిక పరిస్థితి సహకరించకున్నా ఇచ్చిన మాటను నిలబెట్టుకునేందుకు సంక్షేమం చేస్తూనే... అభివృద్ధి పనులు పెద్ద ఎత్తున చేపడుతున్నాం... పెట్టుబడులు తెస్తున్నాం. విభజన తర్వాత మనపై నమ్మకంతోనే రైతులు రాజధాని అమరావతి కోసం భూములిచ్చారు. గత పాలకులు ప్రజావేదికను కూల్చారు, పెట్టుబడులను తరిమేసి విధ్వంసం సృష్టించారు. వారు సృష్టించిన విధ్వంసంతో రాష్ట్రానికి పెట్టుబడిదారులు రావాలంటే భయపడ్డారు. కూటమి అధికారంలోకి వచ్చాక మళ్లీ ఏపీ బ్రాండ్ పునరుద్ధరించి విశ్వాసం కల్పించాం. అమరావతిని, పోలవరం ప్రాజెక్టు, స్టీల్ ప్లాంట్‌లను తిరిగి నిలబెట్టేందుకు కేంద్రం సహకారం అందించింది. వెంటిలేటర్‌పై ఉండే ఆర్థిక వ్యవస్థకు కేంద్ర సహకారంతో ఆక్సిజన్ ఇచ్చాం. ఇదేమీ సులువుగా అయిపోలేదు. గత పాలకులు చేసిన రూ.10 లక్షల కోట్ల అప్పు కారణంగా ఏపీ దివాలా తీసే పరిస్థితికి చేరుకుంది. వాటన్నింటినీ రీషెడ్యూలు చేసి అప్పుల భారాన్ని తగ్గించుకునేందుకు ప్రయత్నిస్తున్నాం. రూ.12 వేల కోట్లతో మళ్లీ కేంద్ర పథకాలను పునరుద్ధరించాం. కుప్పకూలిన వ్యవస్థలన్నింటినీ సరిదిద్దాం. కేబినెట్ సమావేశాలు, ఎస్ఐపీబీ సమావేశాలు, కలెక్టర్ల సదస్సులు, స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలతో పాటు పట్టాదారు పాస్ పుస్తకాల కోసం క్షేత్రస్థాయిలో సమావేశాలు ఏర్పాటు చేస్తున్నాం. గతంలో పరదాల పాలన జరిగితే ఇప్పుడు ప్రజల మధ్య పాలన చేస్తున్నాం. లబ్దిదారుల ఇళ్లకు వెళ్లి సంక్షేమ పథకం అందిందా లేదా అని తనిఖీ చేస్తున్నాం. సీఎం అంటే కామన్ మ్యాన్ అనే విధానంలో మా పాలన కొనసాగుతోంది. గూగుల్ లాంటి దిగ్గజ ఐటీ సంస్థ, ఆర్సెలార్ మిట్టల్ లాంటి సంస్థలు వచ్చాయంటే చాలా సంతోషం అనిపించింది. 23 నెలల్లోనే రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులు తేగలిగాం. ఉద్యోగ అవకాశాలు కల్పించేలా చేస్తున్నాం. సమాజమే దేవాలయం అన్న ఎన్టీఆర్ ఆశయాన్ని శిరోధార్యంగా భావించి అభివృద్ధి చేస్తున్నాం. ఆదాయం లేకుండా, అప్పులు చేసి సంక్షేమం చేయటం ఏమిటి? సంపద సృష్టించి సంక్షేమం ఇవ్వటమే టీడీపీ లక్ష్యం. మొదటి తేదీనే పెన్షన్, మహిళలకు స్త్రీశక్తి, తల్లికి వందనం, దీపం 2.0 లాంటి పథకాలను అందిస్తున్నాం. పేదల జీవన ప్రమాణాలు పెంచాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యం. ఆర్థిక అసమానతలు తగ్గించి ప్రతీ ఒక్కరికీ మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించాలన్నదే ఆశయం. అందరికీ ఉద్యోగం, ఉపాధి కల్పించేలా పెట్టుబడి దారుల్లో నమ్మకాన్ని కల్పిస్తున్నాం. దేశంలోకి వచ్చిన విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల్లో ఏపీకి 25 శాతం వచ్చాయి.

## తెలుగువారి ఆత్మ గౌరవం ఎన్.టి.అర్ - మంత్రి కొలుసు పార్థసారథి



**నూజివీడు,మే 28 (వార్తాప్రభ) :** ఆగిరపల్లి మండలం ఆగిరిపల్లి గ్రామంలో నిర్మించిన స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహాన్ని అవిష్కరించిన రాష్ట్ర గృహ నిర్మాణ మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు కొలుసు పార్థసారథి. మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవం మన అన్న నందమూరి తారక రామారావు అన్నారు. తెలుగువారి గౌరవాన్ని ప్రపంచపటంలో నిలబెట్టిన ఘనత నందమూరి తారక రామారావుదని అన్నారు. ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ స్థాపించిన తొమ్మిది నెలలో ముఖ్యమంత్రి అయ్యి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారు. బడుగు బలహీన వర్గాలకు రాజకీయ చైతన్యం తెచ్చి పెట్టారన్నారు. బడుగు బలహీన వర్గాలను చట్టసభలో పంపిన మొట్టమొదటి పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు. అన్న నందమూరి తారక రామారావు పెట్టిన పథకాలలో ముఖ్యంగా కూడు,గుడ్డా, నీడ, పక్కా ఇల్లు, రెండు రూపాయలకే కిలో బియ్యం, మహిళలకు ఆస్తి హక్కు, కల్పించడం అన్న నందమూరి తారక రామారావు పెట్టిన గొప్ప పథకాలు అన్నారు. కూలీ నాలీ చేసుకుని చిరు ఉద్యోగాల నుండి ఒక ఆర్టిసి కండక్టర్ వరకు ఎమ్మెల్యే సీటు ఇచ్చి చట్టసభలుకు పంపిణీ ఘనత రామారావుదని అన్నారు. రాజకీయ చైతన్యంతో పాటు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి బలహీన వర్గాల అభివృద్ధికి బాటలు వేసిన మహానుభావుడు అన్నారు. రామారావు రాకతో చట్ట సభల్లో బీసీ ఎస్సీ ఎస్టీ నాయకులు అవకాశం దక్కిందన్నారు. గురుకుల పాఠశాల నుండి అనేక ప్రభుత్వ సంస్కరణలు తీసుకొచ్చి విద్యాభివృద్ధికి మూల కారణమైన నందమూరి తారక రామారావును ఎవరు మరువలేరని,తెలుగు రాష్ట్రాల ఆత్మగౌరవాణి కి ప్రతీక రామారావు అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలుగు వాళ్ల ఆత్మగౌరవ ప్రతీక, సంక్షేమ సారథి ఎన్టీఆర్

-టి.ఎన్.టి.యు.సి.నాయకులు గార్లపాటి విజయ కుమార్, గరిమెళ్ళ చిన్న



**విజయవాడ,మే 28 (వార్తాప్రభ) :** విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం బాబురావు మేడ సెంటర్ లో టి ఎన్ టి యు సి యూనియన్ ఆటో స్టాండ్ ప్రెసిడెంట్ సందక సత్యనారాయణ గంగరాజు ఆధ్వర్యంలో ఘనంగా విశ్వవిఖ్యాత నట సార్వభౌమ పద్మశ్రీ డాక్టర్ నందమూరి తారక రామారావు 103 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గార్లపాటి విజయ్ కుమార్, టిఎన్టియుసి సెంట్రల్ నియోజకవర్గం అధ్యక్షులు గరిమెళ్ళ చిన్నా పాల్గొని ఎన్ టి ఆర్ చిత్రపటానికి పూలదండ వేసి, కేక్ కట్ చేసి అనంతరం మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేయడం జరిగినది. ఈ సందర్భంగా గార్లపాటి విజయకుమార్,గరిమెళ్ళ చిన్నా మాట్లాడుతూ వెండి తెర ఇలవేల్పు రాజకీయ దురంధరుడు తెలుగువాడి ఆత్మగౌరవం కోసం తెలుగుదేశం పార్టీ స్థాపించిన 9 నెలల కాలంలోనే తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకువచ్చిన ఏకైక నాయకుడు నందమూరి తారక రామారావు అని అలాగే బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారంలో అధికారాలు ఇచ్చిన మహా నాయకుడు నందమూరి తారక రామారావు అని మహిళలకు ఆస్తివాటాలో సమాన హక్కులు కల్పించిన నాయకుడు నందమూరి తారక రామారావు అని, సంక్షేమ పథకాలు అనేవి నందమూరి తారక రామారావు తోనే ప్రారంభమైనవని గుర్తు చేయడం జరిగినది. రాబోయే ఏ ఎన్నికలలో అయినా ప్రజలందరూ తెలుగుదేశం పార్టీ వైపు ఉండి జరిగే ప్రతి ఎన్నికలకు తెలుగుదేశం పార్టీని గెలిపించాలని చెప్పడం జరిగినది . ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు కొర్ని రమణ పీతల రమణ ముని అప్పలస్వామి శ్రీను ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు....

## అన్నదానం కు, గోసంరక్షణ కు లక్ష రూపాయల విరాళం



**పెనుగంచిప్రోలు,మే 28 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు లో వేంచేసి వున్న శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం లో జరుగు అన్నదానం కు ఎన్టీఆర్ జిల్లా విజయవాడ నగరం మొగల్రాజపురం వాస్తవ్యులు నిమ్మగడ్డ చక్రపాణి లావణ్య దంపతులు కుటుంబ సమేతంగా శ్రీ తిరుపతమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ కార్య నిర్వహణ అధికారి బి మహేశ్వర్ రెడ్డి సూచనల మేరకు శ్రీ తిరుపతమ్మ అమ్మవారి నిత్య అన్నదాన పథకమునకు 50 వేల రూపాయలు, శ్రీ అమ్మవారి గోశాల గోసంరక్షణకు 50 వేల రూపాయలు విరాళముగా ఆలయ ఏఈవో జె శ్రీనివాసరావు సూపర్నెంట్ లక్ష్మణ్ లకు అందజేశారు. వారికి ఆలయ ఇన్స్పెక్టర్ బద్ధుల కృష్ణమోహన్ అర్చకులు వేద పండితులచే వేద ఆశీర్వచనం చేసి అమ్మవారి శేష వస్త్రములు తీర్థప్రసాదములు అందజేశారు..

## ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే



**ఎల్బీనగర్,మే 28 (వార్తాప్రభ) :** పద్మశ్రీ నందమూరి నందమూరి తారకరామారావు (ఎన్టీఆర్) 103వ జయంతి సందర్భంగా ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి వనస్థలిపురం పనామా వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన మహానేత ఎన్టీఆర్ అని కొనియాడారు. ప్రజా సేవలోనూ, సినీ రంగంలోనూ ఆయన చూపిన మార్గం భావితరాలకు ఎల్లప్పుడూ ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, పలు డివిజన్ల అధ్యక్షులు, కార్యకర్తలు, ఎన్టీఆర్ అభిమానులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఘన నివాళులు అర్పించారు.

## ప్రజల ఆరాధ్య దైవం స్వర్గీయ ఎన్టీఆర్: నాగుల్ మీరా

- పేరాబత్తుల రమణ ఆధ్వర్యంలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి



**విజయవాడ పశ్చిమ,మే 28 (వార్తాప్రభ) :** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీ రామారావు 103 జయంతి వేడుకలు తెలుగుదేశం ఎన్టీఆర్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ పేరాబత్తుల రమణ ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం చిట్టినగర్ సెంటర్లో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర నూర్ భాష్ కార్పొరేషన్ చైర్మన్ నాగుల మీరా తొలుత ఎన్టీఆర్ కు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మహిళలకు జాకెట్ ముక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాగుల్ మీరా మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమమే పరమావధిగా ఎన్టీఆర్ పరిపాలన చేశారని, ప్రజల ఆరాధ్య దైవంగా నిలిచారని అన్నారు. అదే రీతిలో నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజా సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా చక్కటి పరిపాలన సాగిస్తున్నారని చెప్పారు. యువతకు ఉద్యోగాలు, విద్యాభివృద్ధి కోసం మంత్రి నారా లోకేష్ నిరంతరం కృషి చేస్తున్నారని చెప్పారు. రాజధాని అమరావతి అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు చేపట్టిందన్నారు. కార్యక్రమంలో పేరాబత్తుల రమణ మాట్లాడుతూ ప్రజలందరికీ సంక్షేమ ఫలాలు అన్న లక్ష్యంతో ఎన్టీఆర్ చేపట్టిన కార్యక్రమాలను ముఖ్యమంత్రి చంద్రబాబు చక్కగా అమలు చేస్తున్నారని కొనియాడారు. విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్, తెలుగుదేశం నాయకులు నాగుల్ మీరా ,గద్దె అనురాధ సారథ్యంలో తాము తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తున్నట్లు చెప్పారు. శ్రీ శనీశ్వర దేవస్థానం కమిటీ చైర్మన్ గణపా రామారావు మాట్లాడుతూ తెలుగుదేశంతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని అన్నారు. అభివృద్ధి, సంక్షేమం తెలుగుదేశం లక్ష్యాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు తమ్మిన శేఖర్, చొక్కర అప్పారావు, ఉప్పాడి రాము, నవిరి మహేష్ ,కాజా రహంతుల్లా, ఎస్.కె నూర్మి , పేటేటి రాజమోహన్, ఎస్కే సుభాని, ఎస్.కె . కాజా, నేర్జి రామారావు, రాయన రాజా, పేరాబత్తుల వీరకుమార్, మహిళా నాయకురాళ్లు పేరా బత్తుల రాజేశ్వరి, ఈది పార్వతి, బొంత సీత, వీర్ల రమణమ్మ, ఆర్. లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామస్థాయిలో పార్టీ బలోపేతమే లక్ష్యం

- మహానాడులో పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేసిన పులివర్తి సుధా రెడ్డి



**చంద్రగిరి,మే 28 (వార్తాప్రభ) :** చంద్రగిరి నియోజకవర్గంలో రెండో రోజు పసుపు పండుగ మహానాడు అంగరంగ వైభవంగా జరిగింది. స్థానిక ఎంఎస్ఆర్ కళ్యాణ మండపంలో నిర్వహించిన మహానాడు కార్యక్రమానికి ఎమ్మెల్యే పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధా రెడ్డి హాజరై పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పాల్గొన్నారు.తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, తెలుగుజాతి గర్వకారణమైన నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నాయకులతో కలిసి పులివర్తి సుధా రెడ్డి నివాళులర్పించారు. కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరిని ఆమె ఆప్యాయంగా పలకరిస్తూ అభినందించారు. అనంతరం మంగళగిరిలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో జరుగుతున్న మహానాడు కార్యక్రమాన్ని డిజిటల్ స్క్రీన్ల ద్వారా పార్టీ కుటుంబ సభ్యులతో కలిసి వీక్షించారు. తెలుగుదేశం పార్టీ స్థాపన నుంచి ఇప్పటి వరకు పార్టీ అభివృద్ధికి సేవలందించిన సీనియర్ నాయకులు, కార్యకర్తలు, యువతకు ఆమె ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. మండలంలోని క్లస్టర్ల వారీగా మహానాడులో ఆమోదించిన తీర్మానాలను అమలు చేసే దిశగా చర్యలు తీసుకుంటామని పులివర్తి సుధా రెడ్డి పేర్కొన్నారు.ఇదిలా ఉండగా, మహానాడు వర్చువల్ సమావేశానికి రాయల్ వారి కోట యూనిట్ ఇంచార్జ్ లోకేష్ రాయల్ ఆధ్వర్యంలో కోట వాసవీయులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. పార్టీ అధినాయకత్వం ఇచ్చిన పిలుపుకు స్పందిస్తూ కార్యకర్తలు, అభిమానులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## పార్టీకి లక్ష రూపాయలు అందజేసిన టిడిపి సీనియర్ నాయకులు యలమంచిలి



**కంకిపాడు,మే 28 (వార్తాప్రభ) :** తెలుగుదేశం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పగ్గాలు చేపట్టిన యువనేత నారా లోకేష్ నాయకత్వంలో తొలిసారిగా వర్చువల్‌గా క్లస్టర్స్ స్థాయిలో నిర్వహిస్తున్న మహానాడు సంబరాల్లో భాగంగా, స్థానిక శాసనసభ్యులు బోడె ప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొన్న క్లస్టర్-07 మహానాడును సీతారామ గార్డెన్స్ నందు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నగారి 103వ జయంతికి స్మారకంగా పార్టీ ఫండ్ నిమిత్తం యలమంచిలి కిషోర్ బాబు దంపతుల పేరిట రూ.1,00,103/-ల చెక్కును బోడె ప్రసాద్ ద్వారా అందజేశారు. ఈ సందర్భంగా బోడె ప్రసాద్ మాట్లాడుతూ సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు అన్న తెలుగుదేశం పార్టీ మూల సిద్ధాంతానికి కట్టుబడి పార్టీ శ్రేణులంతా తోటి వారి బాగు కోసం తమ వంతు కృషి చేయాలని ఇచ్చిన పిలుపుమేరకు ముందుకు వచ్చి ఇవ్వడం అభినందనీయమన్నారు. తెలుగు భాష, సంస్కృతితో పాటు తెలుగు జాతిని సగర్వంగా ప్రపంచ యవనికపై నిలబెట్టిన యుగపురుషుడు స్వర్గీయ నందమూరి తారకరామారావు అని కంకిపాడు మండల టిడిపి సీనియర్ నాయకులు, ఎన్టీఆర్ సేవారత్న పురస్కార గ్రహీత యలమంచిలి కిషోర్ బాబు అన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్-07 ఇంచార్జ్ దేవినేని రాజా, కంకిపాడు గ్రామ పార్టీ అధ్యక్షులు చిట్టూరి నాగేశ్వరరావు, యూనిట్ ఇంచార్జ్ కాకుమాను రమేష్ చౌదరి, స్థానిక పార్టీ నాయకులు ఏనుగ జయ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## కారణజన్ముడు ఎన్టీఆర్ కలగర గ్రామ పార్టీ అధ్యక్షులు వల్లభనేని వెంకటేశ్వరావు



**విస్సన్నపేట,మే 28 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలోని కలగర గ్రామం లో గ్రామ పార్టీ అధ్యక్షుడు వల్లభనేని వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు మాజీ ముఖ్యమంత్రి తెలుగు ప్రజల ఆరాధ్య దైవం డాక్టర్ నందమూరి తారక రామారావు జయంతి ఉత్సవ మహోత్సవ వేడుకల సందర్భంగా ఆయన విగ్రహం కు పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఐ వల్లభనేని గిరి, తెలుగుయువత కార్యనిర్వహణ కార్యదర్శి తుమ్మలపల్లి అనిల్, గరిమెల్లా భాస్కరరావు, గరికపాటి రాంబాబు, కాంకూరి చెన్నారావు, తుమ్మలపల్లి చెన్నారావు, గరిమెల్లా శ్రీనివాసరావు, గరికపాటి మోహన్ అల్లాడి శ్రీను వడ్లమూడి మాధవరావు ,పగుట్ల రమేష్, పి మారేశ్వరావు ,వగ్ర వెంకన్న , రాము , తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు సానుభూతిపరులు పాల్గొన్నారు.

## దివంగత ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులర్పించిన టిడిపి పెద్దలు





**విస్సన్నపేట,మే 28 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో డిజిటల్ మహానాడు కార్యక్రమంలో విశ్వ నటుడు ఎన్టీఆర్ జయంతి కార్యక్రమం లో భాగంగా ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు తిరువూరు ఏఎంసీ వైస్ చైర్మన్ కుక్కడపు వెంకట నాగేశ్వరరావు క్లస్టర్ ఇంచార్జ్ నెక్కలపు శ్రీనివాసరావు ( డాబా శీను), మండల పార్టీ అధ్యక్షులు రాయల సుబ్బారావు, పట్టణ అధ్యక్షులు కొండల శ్రీనివాసరావు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలదండలు వేసిన వాళ్ళు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాగంటి నాని, జిల్లా నాయకురాలు నాదెండ్ల నాగమణి మండల మహిళా అధ్యక్షురాలు సాంబారు నాగలక్ష్మి కృష్ణ ప్రసాద్ లలితా రామకృష్ణ బహదూర్ భాష ఏ రాధాకృష్ణ,టి అనిల్ పి రాంబాబు గిరి రెడ్డి కె సురేష్ ఏ మల్లి తదితరులు పాల్గొన్నారు. బస్టాండ్ సెంటర్ లో ఏపీ స్టేట్ ఆర్గానిక్ సర్టిఫికేషన్ చైర్మన్ ఎస్ దేవదాత్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు , మర్రి బోయిన వెంకటేశ్వరరావు( చిన్నోడు ), పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు అనుమోలు శివ బాజీ, ముత్తం శెట్టి వంశీ తదితరులు పాల్గొన్నారు.

## డిస్టిబూటర్ నిర్మాత అయిన వేళ





**విస్సన్నపేట,మే 28 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలోని కలగర లక్ష్మీపురం గ్రామానికి చెందిన తిరువూరు నియోజకవర్గ టిడిపి యువ నాయకులు ఎన్ఆర్ఐ గిరిబాబు సినీ రంగంలో డిస్ట్రిబ్యూటర్ స్థాయి నుండి నిర్మాతగా మారిన వైనం తెలియ వచ్చింది. మరిన్ని వివరాలు లోకి వెళితే దేవర సినిమాతో డిస్ట్రిబ్యూటర్ రంగంలో అడుగుపెట్టిన ఆయన రెండవ చిత్రం డాకు మహారాజు అనంతరం ధీరజ్ డైరెక్షన్ లో యువతకు నచ్చే మెచ్చే యూత్ ఫిల్మ్ ను తీయటం జరిగిందని ప్రతి వ్యక్తి చిన్నప్పుడు తమ జీవితంలో చిన్నప్పుడు జరిగిన సంఘటనలను మరి ఒకసారి నెమరీ వేసుకునే విధంగా విధంగా ఉంటుందని నేటి యువత నాటి యువత అందరి ఆశీస్సులు కూడా అందించవలసిందిగా మీడియా సమావేశంలో తెలియజేశారు. ఈ సందర్భంగా కలగర రామచంద్రపురం శ్రీ కోదండ రామ స్వామి వారి ఆలయ అభివృద్ధికి ఆయన లక్ష రూపాయలు వితరణగా అందించారు.

## అన్నదానం కు 10,116/- రూపాయలు విరాళం



**పెనుగంచిప్రోలు,మే 28 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు లో వేంచేసి వున్న శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం లో జరుగు అన్నదానం కు తెలంగాణ రాష్ట్రం ఖమ్మం జిల్లా చింతకాని మండలం నాగిలి గుండ గ్రామ వాస్తవ్యులు అరికోట్ల పిచ్చయ్య శ్రీ తిరుపతమ్మ అమ్మవారినిత్య అన్నదాన పథకమునకు10,116/- రూపాయలు విరాళంగా ఆలయ సూపరిన్టెంట్ డి వి ఎన్ రాజుకు అందజేశారు. వారికి ఆలయ అర్చకులు వేద పండితులచే వేద ఆశీర్వచనం చేసి అమ్మవారి శేష వస్త్రములు తీర్థప్రసాదములు అందజేసారు.

## వర్చువల్ మహానాడులో టీడీపీ వైభవం ప్రతిబింబం - ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

- ఎన్టీఆర్ సేవలను స్మరించిన నేతలు
- కోటి సభ్యత్వంతో దేశంలోనే ప్రత్యేక స్థానం టీడీపీదే



**నందిగామ,మే 28 (వార్తాప్రభ) :** స్థానిక చందాపురం క్రాస్ రోడ్డు సమీపంలోని శ్రీరస్తు కళ్యాణమండపంలో మండలం క్లస్టర్--3 పరిధిలో నిర్వహించిన నందిగామ మండల వర్చువల్ మహానాడు కార్యక్రమం గురువారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య,తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, నియోజకవర్గ పరిశీలకులు అఖిల్ , మాజీ మంత్రి వసంత నాగేశ్వరరావు, విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని)లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ వ్యవస్థాపకుడు, తెలుగు జాతి ఆత్మగౌరవానికి ప్రతీక అయిన నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. తెదేపా నేతలతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలలో ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ విశిష్టతను, ఎన్టీఆర్ తెలుగు ప్రజలకు అందించిన అపూర్వ సేవలను కొనియాడారు. తెలుగు దేశం పార్టీ ప్రజల విశ్వాసాన్ని సంపాదించుకున్న బలమైన రాజకీయ శక్తిగా ఎదిగిందని పేర్కొన్న తంగిరాల సౌమ్య కోటి సభ్యత్వం కలిగిన పార్టీగా టీడీపీ దేశ రాజకీయాల్లో ప్రత్యేక గుర్తింపు సాధించిందన్నారు. ఎన్టీఆర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ ప్రజా సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా పార్టీ పని చేస్తోందని తెలిపారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త అంకితభావంతో పని చేయాలని పిలుపునిచ్చిన ఆమె, మహానాడు ద్వారా కార్యకర్తల్లో మరింత ఉత్సాహం, చైతన్యం పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ యూనిట్ కన్వీనర్లు, కో కన్వీనర్లు, పోలింగ్ బూత్ కన్వీనర్లు, కో కన్వీనర్లు పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని మహానాడును విజయవంతం చేశారు.

## కృష్ణ మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు ఆధ్వర్యంలో ఎన్ టి ఆర్ 103 వ జయంతి వేడుకలు





**హనుమాన్ జంక్షన్,మే 28 (వార్తాప్రభ) :** హనుమాన్ జంక్షన్ లో తెలుగు జాతి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన మహానేత నందమూరి తారక రామారావు 103వ జయంతి వేడుకలను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. హనుమాన్ జంక్షన్ చిల్లింగ్ సెంటర్ ఆవరణలో ఉన్న ఎన్.టి.ఆర్ కాంస్య విగ్రహానికి చలసాని ఆంజనేయులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మహిళ పాడి రైతులకు, ఆటోరిక్షా కార్మికులకు, రిక్షా కార్మికులకు నూతన వస్త్రాలను చలసాని ఆంజనేయులు చేతుల మీదగా పంపిణీ చేశారు. సమాజ సేవే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ, ఎన్.టి.ఆర్ కేవలం రాజకీయ నాయకుడు మాత్రమే కాకుండా, తెలుగు ప్రజల ఆత్మవిశ్వాసాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. రైతు, కార్మికుడు, సామాన్యుడు ఆత్మగౌరవంతో జీవించాలనే సంకల్పంతో ఆయన ప్రవేశపెట్టిన విధానాలు నేటికీ ప్రజలకు మార్గదర్శకంగా నిలుస్తున్నాయని తెలిపారు. ముఖ్యంగా సహకార రంగ బలోపేతానికి ఆయన తీసుకొచ్చిన సంస్కరణలు గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు కొత్త దిశను చూపాయని అన్నారు. రైతులకు స్వయం ప్రతిపత్తి కల్పిస్తూ, "రైతు ఉత్పత్తికి రైతే యజమాని" అనే భావనతో తీసుకొచ్చిన మాక్స్ చట్టం సహకార రంగ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. ఆ మహానేత ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని, పాడి రైతుల సంక్షేమమే లక్ష్యంగా కృష్ణా మిల్క్ యూనియన్ పనిచేస్తోందని తెలిపారు. దేశంలోనే అత్యధిక పాల సేకరణ ధర చెల్లించడమే కాకుండా, ధర వ్యత్యాసం, పశు సంక్షేమ కార్యక్రమాలు, రైతు అభివృద్ధి పథకాల ద్వారా లక్షలాది పాడి రైతు కుటుంబాల ఆర్థిక స్థిరత్వానికి తోడ్పడుతున్నామని పేర్కొన్నారు. ఎన్.టి.ఆర్ కలగన్న రైతు సాధికారత, గ్రామీణ అభివృద్ధి లక్ష్యాలను కార్యరూపంలోకి తీసుకురావడమే తమ బాధ్యతగా భావిస్తున్నామని, భవిష్యత్తులో కూడా ఆయన స్ఫూర్తితో పాడి రైతుల అభ్యున్నతికి మరింత అంకితభావంతో పనిచేస్తామని ఛైర్మన్ పిలుపునిచ్చారు. అనంతరం టిడిపి పార్టీ సీనియర్ కార్యకర్తలను కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పాల సంఘం అధ్యక్షులు, సమితి అధికారులు, టిడిపి పార్టీ కార్యకర్తలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


## కేరళ మాజీ విజయన్ నివాసాలపై ఇడి దాడులకు నిరసనగా సిపిఎం ధర్నా


- అవినీతిపరులతో నిండిన బీజేపీకి అందరూ అలాగే కనిపిస్తున్నారు



**కాకినాడ, మే 28 (వార్తాప్రభ) :** కేరళం మాజీ ముఖ్యమంత్రి, సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు పినరయి విజయన్ నివాసాలపై కేంద్ర ప్రభుత్వ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ (ఇడి) దాడులకు నిరసనగా సిపిఎం కాకినాడ నగర కమిటీ ఆధ్వర్యంలో గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు దువ్వ శేషబాబ్జి, నగర కమిటీ సభ్యుడు కె సత్తిరాజులు మాట్లాడుతూ బీజేపీ వాషింగ్ మెషిన్ రాజకీయాలు మానుకోవాలని దుయ్యబట్టారు. బీజేపీ అవినీతి, కుంభకోణాల బండారాన్ని బయట పెడుతుంది సిపిఎం అని గమనించాలన్నారు. మోడీ అధికారం చేపట్టిన 12 ఏళ్ళ కాలంలో ఇడి, సిబిఐ, ఎన్ఐఎ వంటి రాజ్యాంగ వ్యవస్థలను ప్రతిపక్ష పార్టీల నేతలపై దాడులకు, లొంగదీసు కోవడానికి దుర్వినియోగం చేస్తున్నారని విమర్శించారు. ఇతర పార్టీల్లో ఉన్నప్పుడు అవినీతిపరులు, బీజేపీలో చేరగానే సచ్చీలురుగా మారిపోతారా అని ప్రశ్నించారు. వారి ఆగడాలను ఈ దేశ ప్రజలు సాగనివ్వరని, వారికి ప్రజలు గుణపాఠం చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని హెచ్చరించారు. ధర్నాకు అంబేద్కర్ ఉద్యమ సీనియర్ నేత అయితాబత్తుల రామేశ్వరరావు మద్దతు పలికి ప్రతిపక్షాలను, ప్రభుత్వ విధానాలను ప్రశ్నించే వారిని, మీడియాను గొంతు నొక్కడమే బీజేపీ విధానంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కన్వీనర్ పలివెల వీరబాబు, నగర కమిటీ సభ్యులు మలక వెంకటరమణ, నాగాబత్తుల సూర్యనారాయణ, దుంపల ప్రసాద్, చంద్రమళ్ళ పద్మ, మేడిశెట్టి వెంకటరమణ, ఎం హరనాథ్, కె వీరబాబు, అనపర్తి ఏడుకొండలు, సిహెచ్ సతీష్ ,కె చిట్టిబాబు, విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## వీరవల్లిలో జరిగిన క్లస్టర్ -07 డిజిటల్ మహానాడులో ఎన్టీఆర్ 103వ జయంతి వేడుకలు





**బాపులపాడు/వీరవల్లి,మే 28 (వార్తాప్రభ) :** తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు, బాపులపాడు మండలం, వీరవల్లి గ్రామంలోని పి.ఏ.సి.ఎస్ భవనంలో డిజిటల్ మహానాడు క్లస్టర్- 07 పరిధిలో, 7గ్రామాల టీడీపీ శ్రేణులు సమావేశమై తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం క్లస్టర్ -07 ఇంచార్జి కలపాల కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర టీడీపీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్.డి.ఏ ప్రభుత్వం గత 23 నెలల్లో 23వేల కోట్లు సాగునీటి ప్రాజెక్ట్ లకు ఖర్చు చేసి, రాయలసీమ, ఉత్తరాంధ్ర తో పాటు, యావత్ రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసే దిశగా, ఇరిగేషన్ క్యాలెండర్ రూపొందించి రాబోయే 3సంవత్సరాలలో 36 సాగునీటి ప్రాజెక్ట్ ల పూర్తికి వినూత్న కార్యాచరణ అమలుచేస్తుందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ జీవనాడి పోలవరం ప్రాజెక్ట్ ను, ఈ 23 నెలల్లో ప్రాజెక్ట్ పనులను 90 శాతానికి తీసుకువెళ్లి, 2027జూన్ గోదావరి పుష్కరాలకు పూర్తిచేయడమే లక్ష్యంగా పనిచేస్తుందని అన్నారు. క్లస్టర్ -07 పరిది లోని 7 గ్రామాలలో గ్రామానికి 4గురు చొప్పున సీనియర్ కార్యకర్తలను శాలువాతో సన్మానించి పూలమాలతో సత్కరించడం జరిగింది. ఈ సమావేశంలో పోలవరం కుడి కాలువ 137కి.మీ బండారుగూడెం నుండి తేలప్రోలు ఏలూరు కెనాల్ కు గోదావరి జలాలను తీసుకువెళ్లే లింకు ఛానల్ కు తుది అంచనాలు 32కోట్లు వెంటనే మంజూరు చేయాలని, వీరవల్లి నుండి వట్టిగుడిపాడు ఆర్ & బి రోడ్డులో వీరవల్లి రైల్వే ఎల్. సి. నెంబర్. 331వద్ద రైల్వే గేట్ స్థానంలో మంజూరైనా ఆర్ఓబిపనులను వెంటనే మొదలుపెట్టడానికి చర్యలు తీసుకోవాలని డి ఆర్ యం, విజయవాడ వారిని కోరుతూ, నాగార్జున సాగర్ ఎడమ కాలువ 3వ జోన్ మెట్టప్రాంతానికి గోదావరి జలాలను తీసుకువచ్చే చింతలపూడి ఎత్తిపోతల పథకానికి వెంటనే నిధులు మంజూరు చేసి, పనులను పునః ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానాలను ఏకగ్రీవంగా అమోధించి జిల్లా టీడీపీ కమిటీకి పంపించడమైనది. ఈ సమావేశంలో ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు, గుండపనేని ఉమా వరప్రసాద్, వేములపల్లి శ్రీనివాసరావు, పిఏసిఎస్ అధ్యక్షులు కలపాల నాని, అమృతపల్లి సూర్యనారాయణ, మండాది రవీంద్ర, మాజీ ఉప సర్పంచ్ లంక అజయ్ కుమార్, మాజీ జడ్పీటీసీ వేగిరెడ్డి పాపారావు, రేమల్లి గ్రామ పార్టీల అధ్యక్షులు కొల్లూరి చంద్ర కాంత్, కలపాల సూర్యనారాయణ (పింకు) లంక రత్న కిషోర్, కాజ సురేష్, సుంకర రాజా, గరికపాటి వెంకన్న, వీరాంజనేయులు, కొండేటి నాగరాజు, మాజీ సర్పంచ్ ఆర్నేపల్లి సూరిబాబు, చిలకపాటి శ్రీనివాసరావు, గుడివాడ విజయానంద్ మరియు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గ కుటుంబాన్ని ఆదుకున్న టిడిపి కుటుంబ పెద్దలు



**విస్సన్నపేట,మే 28 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో తిరువూరు క్లస్టర్ 8 డిజిటల్ మహానాడు కార్యక్రమంలో బడుగు బలహీన వర్గ కుటుంబానికి టిడిపి పెద్దలు ఆర్థిక చేయూత అందించారు. క్లస్టర్ ఇంచార్జి ఎన్ శ్రీనివాసరావు మండల టిడిపి అధ్యక్షులు రాయల సుబ్బారావు ఎన్టీఆర్ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆకుల రాధాకృష్ణ జిల్లా మహిళా నాయకురాలు నాదెళ్ల నాగమణి, బీసీ నాయకులు పలగాని మాధవరావు, టిడిపి గ్రామ పార్టీ మాజీ అధ్యక్షులు ఎం వెంకటేశ్వరరావు (చిన్నోడు ) లలితా రామకృష్ణ, రెడ్డి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కొర్లమండ క్లస్టర్ ఎన్టీఆర్ జయంతి వేడుకలు



**విస్సన్నపేట,మే 28 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలోని కొర్లమండ క్లస్టర్ పరిధిలో జరుగుతున్న డిజిటల్ మహానాడు కార్యక్రమంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు జయంతి వేడుకలను తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి క్లస్టర్ ఇంచార్జ్ కె రాజా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఐ గిరిబాబు, అరిగే శ్రీనివాసరావు, మాగంటి నాని, మండల టిడిపి అధ్యక్షులు రాయల సుబ్బారావు, ఆకుల సత్యనారాయణ సాంబశివరావు, క్లస్టర్ పరిధి లోని టిడిపి నాయకులు కార్యకర్తలు సానుభూతిపరులు పాల్గొన్నారు.

## ఘనంగా యుగ పురుషుడు



**తిరువూరు,మే 28 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ జయంతి తిరువూరు విశ్వవిఖ్యాత నటసార్వభౌమ తెలుగు ప్రజల ఆరాధ్య దైవం ప్రజల గుండెల్లో నాటికి నేటికి రాబోయే తరాలకు చెరగని తరగని ఆయన రూపం తెలుగుదేశం పార్టీ స్థాపించి పేద బడుగు బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతి కొరకు సుపరిపాలన రెండు రూపాయలకే కిలో బియ్యం పథకాన్ని ప్రారంభించి మహోన్నత సంక్షేమ పథకానికి శ్రీకారం చుట్టిన అన్న ఎన్టీ రామారావు పుట్టినరోజు సందర్భంగా మధిర రోడ్డులో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించిన ఎమ్మెల్యే కొలకపూడి అనంతరం శ్రీరస్తు కళ్యాణమండపంలో జరుగుతున్న డిజిటల్ మహానాడు కార్యక్రమానికి పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసి హాజరై మహానాడు కార్యక్రమాన్ని వీక్షించిన ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గద్దె అనురాధ ఎన్టీఆర్ పుట్టినరోజు సందర్భంగా కేకు కటింగ్ చేసి అన్న నందమూరి తారక రాముడికి జయంతి శుభాకాంక్షలు ఒకరికొకరు తెలుపుకున్నారు అనంతరం మాట్లాడుతూ ఆన్లైన్ డిజిటల్ మహానాడు ప్రోగ్రాం అయినప్పటికీ ఉత్సాహంతో కార్యకర్తలు మహానాడు ను నడుపుతున్నారు ఒక ప్రాంతీయ పార్టీ నడుపుతున్నారు దానికి ఆనాడు అన్న ఎన్టీ రామారావు వేసిన పునాది ఆయన ప్రతి ఒక్కరికి కూడు గుడ్డ ఆశయాలు పేదవాడి కొరకు కిలో రెండు పథకం ప్రవేశపెట్టిన వ్యక్తి ఎన్టీఆర్ ఎస్సీ ఎస్టీ బీసీ మహిళలకు సమాజంలో గౌరవం దక్కాలని మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్ కల్పించిన వ్యక్తి అన్న తారక రాముడని ఆమె తెలిపారు

## కనుల పండువగా శ్రీ వేంకటేశ్వరుని కల్యాణ మహోత్సవం....



**గుడ్లవల్లేరు,మే 28 (వార్తాప్రభ) :** మండలంలోని డోకిపర్రు మహాక్షేత్రంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి వారి విశేష శాంతి కళ్యాణం దేవస్థాన వార్షికోత్సవాల్లో భాగంగా కనుల పండువగా నిర్వహించారు. మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్(మెయిల్) అధినేతలు, దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్తలు పురిటిపాటి వేంకట కష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శ్రీదేవి, భూదేవీ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణం సాధారణ సమయాల్లో కూడా నిర్వహిస్తారు. ఈ ఏడాది అధిక జేష్ఠ మాసం రావటంతో పద్మావతీ, గోదాదేవి , శ్రీదేవీ, భూదేవీ సమేత వేంకటేశ్వరునికి విశేష శాంతి కళ్యాణం నిర్వహించారు. మెయిల్ సీఈఓ పురిటిపాటి వేంకట సుబ్బారెడ్డి స్వామివారి సేవలో పాల్గొన్నారు. ఈ కల్యాణంలో ఆలయ నిర్వాహకులు కొమ్మారెడ్డి బాపిరెడ్డి, విజయ భాస్కరమ్మ దంపతులు పీటలపై కూర్చొని చేపట్టారు. కళ్యాణానికి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై వీక్షించి తరించారు. అంతకు ముందు ఆలయంలో మహా శాంతి హోమం, ధ్రువ మూర్తికి అష్టోత్తర శత కలశాభిషేకం నిర్వహించారు. దైవ సేవకు జేష్ఠ మాసంలో మనమెంత అధికంగా ఖర్చు చేస్తే అంత అధికంగా స్వామి వారి నుంచి ప్రతిఫలం లభిస్తుందని వేద పండితులు వివరించారు. అందువల్లే అధిక మాసం వచ్చిన సమయంలో ఇలాంటి విశేష కార్యక్రమాలు రెండు విడతలుగా నిర్వహిస్తారని వెల్లడించారు. శ్రీ వేంకటేశ్వరుని కల్యాణాన్ని వీక్షించి తరించిన భక్తులకు ఆలయ నిర్వాహకులు తీర్థ ప్రసాదాలు అందించారు.

# ప్రశాంతంగా ముగిసిన బక్రీద్ పండుగ ప్రార్థనలు

**ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ అధ్యక్షులు ఎండి పాషా మియా, కార్యదర్శి కాలేష,**



జవహర్ నగర్,మే 28 :(వార్తా ప్రభ)కీసర సర్కిల్ మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, కాప్రా మండలం, జవహర్ నగర్ పరిధిలో ఆయా.. ఈద్గా లలో బక్రీద్ పండుగ ప్రార్థనలు ప్రశాంతంగా జరిగాయి. గురువారం రోజున వెంకటేశ్వర కాలనీలో షేక్ అహ్మద్, వికలాంగుల కాలనీలో సయ్యద్ ముబషీర్, ఎండి మొయినుద్దీన్, సయ్యద్. సైడ్. అంబేద్కర్ నగర్ లో షేక్ అహ్మద్ భాష, ఎండి నూరుద్దీన్. మల్కారం లో ఎండి షాబుద్దీన్, ఫరానగర్ లో కరం ఖాన్, అరుంధతి నగర్ లో షేక్ సుల్తాన్, వైయస్సార్ నగర్ లో ఎండి జావీద్, ఎండి హుస్సేన్ ఆధ్వర్యంలో ప్రార్థనలు జరిగాయి. ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ అధ్యక్షులు ఎండి. పాషామియా, కార్యదర్శి కాలేష, ఎండి వహీద్, మహమ్మద్ షఫీ, షేక్ హబీబ్, అహీమ్ ఖాన్ సాబ్, టీ మస్తాన్, మహమ్మద్ సోహెల్, మహమ్మద్ మోహిత్, మొహమ్మద్ అజీమ్, ఎండి బషీర్ త్యాగానికి ప్రతిరూపంగా నిలిచే ఈ పండుగ రోజున సమస్త మానవాళికి శాంతి చేకూరాలని. అల్లా అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉండి మంచి జరిగేలా కరుణించాలని ప్రార్థించడం జరిగింది. కార్యక్రమం ప్రశాంతంగా ముగిసేందుకు పూర్తిస్థాయిలో సహకరించిన పోలీస్ శాఖకు ధన్యవాదములు తెలియజేయడం జరిగింది.

## సంక్షేమ పాలన అందించిన దూర దృష్టి గల నాయకుడు ఎన్టీఆర్ -ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ






శేరిలింగంపల్లి,మే 28 (వార్తాప్రభ):తెలుగు జాతి ఆత్మగౌరవ ప్రతీక,మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ నందమూరి తారక రామారావు 103వ జయంతి సందర్భంగా చందానగర్ డివిజన్ దీప్తి శ్రీనగర్ కాలనీలో ఆయన చిత్రపటానికి పిఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు నార్నె శ్రీనివాసరావు,ఉప్పలపాటి శ్రీకాంత్, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ ఎన్టీఆర్ తెలుగు వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహానుభావుడని,బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి విశేష కృషి చేశారని కొనియాడారు. మహిళలకు ఆస్తి హక్కులు,రిజర్వేషన్లు కల్పించి సంక్షేమ పాలన అందించిన దూరదృష్టి నాయకుడని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు,అభిమానులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


## మానవత్వానికి, త్యాగానికి ప్రతీక బక్రీద్

**-మాజీ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్**



శేరిలింగంపల్లి,మే 28 (వార్తాప్రభ):శేరిలింగంపల్లి డివిజన్ గోపినగర్ ఈద్గా లో ఘనంగా నిర్వహించిన బక్రీద్ పండుగ వేడుకలకు మాజీ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. బక్రీద్ పండుగ మానవత్వానికి,త్యాగానికి ప్రతీక అని పేర్కొన్నారు. ఇబ్రహీం అలైసలాం త్యాగస్ఫూర్తిని స్మరించుకోవడమే ఈ పండుగ ముఖ్య ఉద్దేశమని వివరించారు. సమాజంలో శాంతి,సౌభ్రాతృత్వం నెలకొనాలని ఆకాంక్షించారు. డివిజన్ అభివృద్ధికి అన్ని వర్గాల సహకారం అవసరమని తెలిపారు. బక్రీద్ పండుగను అందరూ ఐక్యతతో,సోదరభావంతో జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు,యువజన ప్రతినిధులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పల్లెటూరి మట్టి వాసన, పైర గాలి!!




మర్రిచెట్టు నీడలో ముచ్చట్లు మోగుతుంటే,
మట్టివాసనలో బాల్యం నవ్వులు పూస్తుంటే
వాన చినుకుల్లో వీధులు మెరిసిపోతే,
పల్లె దారుల్లో జ్ఞాపకాలు పరిమళిస్తే
బిందెలతో నడిచే అమ్మల అడుగుల్లో,
బాధ కన్నా బలం ఎక్కువగా కనిపిస్తుంది
పాఠశాలకు వెళ్లే చిన్నారి నవ్వుల్లో,
రేపటి వెలుగు మెల్లగా వెలిగిపోతుంది
చెక్కబండిపై చాయ్ వాసన విరజిమ్మగా,
చెరువు గాలి మనసును హత్తుకుంటుంది.
సైకిల్ చక్రాల చప్పుడు వినిపిస్తుంటే,
కాలం కూడా కాసేపు ఆగినట్టుంటుంది.
పచ్చని పొలాల మధ్య పల్లె జీవితం,
ప్రకృతితో కలిసిన ఓ మధుర గీతం.
సాదాసీదా మనుషుల ప్రేమల మధ్య,
మన ఊరు... మనసుకు ఎప్పటికీ ఓ నిలయం.

**గడ్డం సంతోష్ రాజ్**

9849555485, గోదావరిఖని

# ప్రేమ, సోదరభావ సందేశమే బక్రీద్

- అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం
- శాంతి, సామరస్యాల కోసం ప్రత్యేక ప్రార్థనలు
- రామగుండం అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం
- ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్





పెద్దపల్లి/ గోదావరిఖని: మే 28 (వార్తాప్రభ ప్రతినిధి)రామగుండం నియోజకవర్గంలోని శారద్ నగర్, ఫ్లోరింక్టెన్ ఈద్గా ప్రాంగణం గురువారం బక్రీద్ పండుగ సందడితో కళకళలాడింది. ప్రత్యేక ప్రార్థనల నడుమ నిర్వహించిన వేడుకల్లో రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ పాల్గొని ముస్లిం సోదరులకు హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, బక్రీద్ పండుగ మనుషుల మధ్య ప్రేమ, త్యాగం, సోదరభావాన్ని పెంపొందించే పవిత్రమైన పండుగ అని తెలిపారు. అన్ని మతాల ప్రజలు ఐక్యంగా జీవించాలనే సందేశాన్ని ఈ పండుగ ఇస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోందని, ముఖ్యంగా పేదలు, రైతులు, మహిళలు, యువత కోసం అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు. రామగుండం నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించామని, కాలనీల్లో రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి సదుపాయాల మెరుగుదలకు చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఎప్పుడూ అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. రాష్ట్రంలో శాంతి, సామరస్య వాతావరణం నెలకొనాలని కోరుతూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ముస్లిం మత పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణలో ఎన్టీపీసీ!!

- బస్ స్టేషన్ ప్రాంగణంలో పరిశుభ్రత, వ్యర్థాల సేకరణ
- ప్రజలలో పరిశుభ్రతపై అవగాహన కల్పించిన అధికారులు
- స్వచ్ఛ భారత్ విజన్‌తో పచ్చని సమాజం వైపు అడుగులు
- ఉద్యోగులు, పౌరులు, కార్మికుల చురుకైన భాగస్వామ్యం







పెద్దపల్లి/ గోదావరిఖని: మే 28 (వార్తాప్రభ ప్రతినిధి) పర్యావరణ పరిరక్షణ, సామాజిక సంక్షేమం పట్ల తమ నిబద్ధతను చాటుతూ, ఎన్టీపీసీ రామగుండం, టీజీఎస్ఆర్టీసీ సహకారంతో గోదావరిఖని బస్ స్టేషన్ వద్ద గురువారం నాడు ఒక అద్భుతమైన మొక్కలు నాటడం, స్వచ్ఛతా కార్యక్రమాన్ని నిర్వహించింది. ప్రజల్లో పర్యావరణ అవగాహనను పెంపొందించడం, బహిరంగ ప్రదేశాలను పరిశుభ్రంగా ఉంచడం లక్ష్యంగా ఎన్టీపీసీ చేపట్టిన నిరంతర ప్రయత్నాల్లో ఇది ఒక భాగంగా కంపెనీ అధికారులు తెలిపారు. బస్ స్టేషన్ ప్రాంగణంలో, చుట్టుపక్కల స్వచ్ఛతా డ్రైవ్ నిర్వహించబడింది. పాల్గొన్నవారు బహిరంగ ప్రదేశాలను శుభ్రం చేసి, వ్యర్థ పదార్థాలను సేకరించి, పరిశుభ్రత, ఆరోగ్యం, బాధ్యతాయుతమైన వ్యర్థాల తొలగింపు యొక్క ప్రాముఖ్యత గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎన్టీపీసీ అధికారులు మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ, ప్రజల పరిశుభ్రత సామూహిక బాధ్యతలని, ఇటువంటి కార్యక్రమాలు పరిశుభ్రమైన, పచ్చని సమాజాన్ని నిర్మించాలనే సంస్థ నిబద్ధతను ప్రతిబింబిస్తాయని తెలిపారు. టీజీఎస్ఆర్టీసీ ప్రతినిధులు ఈ సహకార ప్రయత్నాన్ని ప్రశంసించారు. ఇలాంటి కార్యకలాపాలలో ప్రజల నిరంతర భాగస్వామ్యాన్ని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీపీసీ రామగుండం, టీజీఎస్ఆర్టీసీ నుండి ఉద్యోగులు, స్థానిక పౌరులు, పారిశుద్ధ్య కార్మికులు, స్వచ్ఛంద సేవకులు, అధికారులు చురుకుగా పాల్గొని, జట్టు స్ఫూర్తిని, సామాజిక బాధ్యతను ప్రదర్శించారు.

# సండే... ఫ్యామిలీతో ఫన్ డే!!

- ఆదివారం... ఆత్మీయతల వారం
- ఒక్క రోజైనా మీ పిల్లల ప్రపంచంలోకి వెళ్లండి
- కష్టాల పరుగు ఆపండి
- కన్నపిల్లలకు సమయమివ్వండి
- చిన్నారుల ప్రపంచం మీరే... గడపండి కాసేపు ప్రేమతో






పెద్దపల్లి/ గోదావరిఖని: మే 28 (వార్తాప్రభ ప్రతినిధి) రెక్కాడితే గాని డొక్కాడని బతుకులు... నిత్యం శ్రమతో, రేపటి గురించిన ఆందోళనతో గడిచిపోయే కాలం. ఉరుకుల పరుగుల సమాజంలో బిజీ కుటుంబాల జీవన చిత్రం ఇది. ఉదయం లేచింది మొదలు రాత్రి పడుకునే వరకు ఏదో ఒక పని, వ్యాపారం, కూలీ లేదా వృత్తి ఉద్యోగాల్లో మునిగితేలుతూ... కన్నపిల్లలతో 10 నిమిషాలు ప్రశాంతంగా మాట్లాడేందుకే సమయం దొరకని పరిస్థితి. కానీ, ఒక్క క్షణం ఆలోచించండి... ఈ కష్టమంతా ఎవరి కోసం? ఎవరి భవిష్యత్తు కోసం మనం ఇంతలా శ్రమిస్తున్నాం?

**పిల్లల ప్రపంచం... మీరే!** చిన్నారుల ప్రపంచం చాలా చిన్నది, చాలా అమాయకమైనది. వారికి ఖరీదైన బొమ్మలు, పెద్ద పెద్ద బంగ్లాలు, విలాసవంతమైన జీవితాల కంటే... తల్లిదండ్రుల ప్రేమ, వారి ఇచ్చే సమయంమాత్రమే ముఖ్యం. పిల్లల దృష్టిలో ఈ సృష్టిలో అత్యంత గొప్ప వ్యక్తులు, హీరోలు ఎవరైనా ఉన్నారంటే అది వారి అమ్మానాన్నలే. వారానికి ఆరు రోజులు సమాజం కోసం, బతుకుదెరువు కోసం కష్టపడినా... ఈ ఒక్క ఆదివారాన్ని మాత్రం "ఫన్ డే"గా, **ఆత్మీయతల దినంగా మార్చుకోండి.**

**ప్రతి ఆదివారం ఇలా ప్లాన్ చేసుకోండి:**

**మనసు విప్పి మాట్లాడండి** సెల్‌ఫోన్లను కాసేపు పక్కన పెట్టి, పిల్లల పక్కన కూర్చోండి. వారి స్కూల్ విశేషాలు, వారి స్నేహితుల గురించి అడిగి తెలుసుకోండి. మీ చిన్ననాటి జ్ఞాపకాలను, కథలను వారికి చెప్పండి. చిన్న చిన్న ఆటలు పెద్ద పెద్ద పార్కులకు వెళ్లక్కర్లేదు. ఇంట్లోనే వాళ్లతో కలిసి దాగుడుమూతలు, క్యారమ్స్, లేదా పాతకాలపు ఆటలు ఆడండి. మీరు కూడా ఒక చిన్నపిల్లాడిగా మారిపోండి. ఆ సమయంలో వారి ముఖంలో విరిసే నవ్వు... మీరు పడ్డ వారం రోజుల అలసటను చిటికెలో మాయం చేస్తుంది. కలిసి భోజనం చేద్దాం వారమంతా ఎవరో ఒకరు త్వరగా తినేసి పనుల్లోకి పరిగెత్తే ఉంటారు. ఈ ఆదివారం పూట కుటుంబమంతా ఒకే చోట కూర్చుని, ఒకరికొకరు వడ్డించుకుంటూ ప్రేమగా భోజనం చేయండి. ఒక ముద్దు... ముచ్చట "మనం సంపాదించే డబ్బు రేపటి వారి అవసరాలను తీర్చవచ్చేమో... కానీ ఈరోజు మనం వారితో గడపని సమయం, పంచని ప్రేమ మాత్రం వారి బాల్యంలో ఎప్పటికీ ఒక వెలితిగానే మిగిలిపోతుంది."

**నిజం మరవద్దు...** బిజీ జీవితాల్లో కష్టాలు, సవాళ్లు ఎక్కువన్న మాట వాస్తవమే. కానీ, ఆ కష్టాలన్నింటికీ ఉపశమనం... మన ఇల్లే, మన పిల్లల నవ్వే. రేపటి సోమవారం మళ్లీ పరుగుల జీవితం ఎలాగూ తప్పదు. కాబట్టి, ఈ ఆదివారాన్ని మీ కుటుంబానికి అంకితం చేయండి. పిల్లల కళ్లల్లో ఆనందాన్ని నింపండి. ఎందుకంటే, వారికి మీకంటే మిన్నయిన ప్రపంచం ఇంకొకటి లేదు.

# త్యాగానికి ప్రతీక బక్రీద్ వేడుక: మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్

- మగ్దుమ్ నగర్ ఈద్గా ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న డివిజన్ నాయకులు
- మతసామరస్యాన్ని చాటాలని పిలుపు..
- మాజీ కార్పొరేటర్‌కు ముస్లిం సోదరుల ఘన సన్మానం



జగద్గిరిగుట్ట, మే 28, (వార్తాప్రభ) : ముస్లింలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే బక్రీద్ పండుగ త్యాగానికి ప్రతిరూపమని జగద్గిరిగుట్ట విభాగం (డివిజన్) మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్ అన్నారు. గురువారం బక్రీద్ పండుగను పురస్కరించుకుని నియోజకవర్గ పరిధిలోని మగ్దుమ్ నగర్ లో గల ప్రార్థనా స్థలం (ఈద్గా) లో ముస్లిం సోదరులు ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రార్థనలలో (నమాజ్) ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అక్కడి ముస్లిం పెద్దలు, సోదరులు ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు.

**సర్వమతాల నిలయం.. జగద్గిరిగుట్ట** అనంతరం కొలుకుల జగన్ మాట్లాడుతూ.. జగద్గిరిగుట్ట ప్రాంత ప్రజలందరికీ బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. బక్రీద్ పండుగ రోజున ముస్లింలు తమ సంపాదనలో కొంత భాగాన్ని నిరుపేదలకు దానం చేయడం ఒక పవిత్రమైన ఆనవాయితీగా కొనసాగుతుండటం అభినందనీయమన్నారు. జగద్గిరిగుట్ట ప్రాంతం సర్వ మతాలకు నిలయమని కొనియాడారు. ప్రజలందరూ కుల మతాలకు అతీతంగా కలిసిమెలిసి వేడుకలు నిర్వహించుకుని, ఇక్కడి మతసామరస్యాన్ని చాటిచెప్పాలని కోరారు. ఈ పవిత్ర ప్రార్థనా కార్యక్రమంలో ముస్లిం ప్రముఖులు, కాలనీ పెద్దలు సయ్యద్ రషీద్, మహమూద్, హాజీ, అన్వర్, యాసీన్, జాంగిర్, చాంద్ పాషా లతో పాటు స్థానిక నాయకులు సత్తిరెడ్డి, జనగామ శ్రీధర్, సాయిలు యాదవ్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఒకరికొకరు పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

వార్తా ప్రభ

# హైదరాబాద్

## బక్రీద్ వేళ విహెచ్ఆర్ చేయూత!!

**ఆటో కార్మికులకు నిత్యవసర సరుకులు పంపిణీ**
**ఉన్నత చదువుల కోసం ఒక విద్యార్థికి 10వేల ఆర్థిక సహాయం**



పెద్దపల్లి/ గోదావరిఖని : మే 28 (వార్తాప్రభ ప్రతినిధి)బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు హరీష్ రెడ్డి చేయూత ద్వారా గోదావరిఖని పట్టణంలోని చౌరస్తా అడ్డా–2 ఆటో కార్మిక సేవా సమితి ఆధ్వర్యంలో బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లిం ఆటో డ్రైవర్లకు నిత్యావసర సరుకులు పంపిణీ చేయబడ్డాయి. ఈ సామాజిక సేవా కార్యక్రమం జాహెద్ పాషా నిర్వహించారు. అంతేకాకుండా, వీహెచ్ఆర్ ఫౌండేషన్ తరపున ఆటో యూనియన్ అడ్డా–2 అధ్యక్షులు అన్ను భాయ్ కుమారుని ఉన్నత చదువుల కోసం పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందించబడింది. కేసీఆర్ అన్ని వర్గాల అభివృద్ధిని ధ్యేయంగా పెట్టుకున్నారని, వీహెచ్ఆర్ ఫౌండేషన్ లక్ష్యం పండుగల వేళ సంబంధిత సామాజిక వర్గాలకు చేయూత అందించడమేనని జాహెద్ పాషా వివరించారు. నాయకులు వ్యాళ్ల హరీష్ రెడ్డి ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు నింపడానికి కృషి చేస్తున్నారని, ఈ సామాజిక సేవా కార్యక్రమాలు అందరి జీవితాల్లో సంతోషాన్ని నింపడానికేనని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా నిత్యావసర సరుకులు అందించిన హరీష్ రెడ్డికి ఆటో కార్మిక సేవా సమితి ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కదార్ల శ్రీధర్, పొలాడి శ్రీనివాసరావు, బూరుగు వంశీకృష్ణ, నారమళ్ళ రమేష్, జక్కుల ప్రేమ్ కుమార్, కొండ సురేష్, నూతి రాజ్ కుమార్, అస్లాం, అంకూస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజామోదం ఉండే విధంగా నాలాల అభివృద్ధి పనుల కోసం ఏం.పి.తో చర్చిస్తాం.

**- స్థానికులతో బిజెపి ఇంచార్జ్ రవికుమార్ యాదవ్**



శేరిలింగంపల్లి,మే 28 (వార్తాప్రభ):మియాపూర్ డివిజన్‌లోని విడియా కాలనీలో చేపడుతున్న నాలా పనులను నిలిపివేసి,ప్రస్తుతం ఉన్న నాలాను విస్తరించి పునరుద్ధరణ పనులు చేపట్టాలని కాలనీ వాసులు కోరారు. ఈ సమస్యను ఎంపీ దృష్టికి తీసుకెళ్లి సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారం చూపిస్తామని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి,శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్ హామీ ఇచ్చారు. కాలనీలో జరుగుతున్న నాలా పనుల వల్ల భవిష్యత్తులో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై స్పందించిన రవికుమార్ యాదవ్,ఎంపీతో కలిసి ప్రాంతాన్ని పరిశీలించి అధికారులతో సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. కాలనీ ప్రజల అభిప్రాయాలను సేకరించి అందరికీ ఆమోదయోగ్యంగా ఉండే విధంగా నాలా పనులు చేపట్టేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సమ్మెట ప్రసాద్, ఎం.వి.రావు, శ్రీనివాస్ రెడ్డి, వెంకటేశ్వరరావు, సత్యనారాయణ,నరసింగరావు, శ్యాంరావు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచే నేత ఎన్టీఆర్.

**- మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్**



శేరిలింగంపల్లి,మే 28 (వార్తాప్రభ):తెలుగు జాతి ఆత్మగౌరవ ప్రతీక,విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు,మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ నందమూరి తారక రామారావు 103వ జయంతి సందర్భంగా మియాపూర్ డివిజన్ పరిధిలోని జయప్రకాశ్ నారాయణ్ నగర్ కాలనీలో ఆయన విగ్రహానికి తాజా మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ ఎన్టీఆర్ తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహానుభావుడని కొనియాడారు. "సమాజమే దేవాలయం..ప్రజలే దేవుళ్లు" అనే సిద్ధాంతంతో ప్రజా సంక్షేమానికి కొత్త నిర్వచనం ఇచ్చిన మహానేత అని పేర్కొన్నారు. రాజకీయాలకు కొత్త దిశానిర్దేశం చేసి కోట్లాది ప్రజల జీవితాల్లో వెలుగు నింపిన యుగపురుషుడు ఎన్టీఆర్ అని అన్నారు. తెలుగు వారి కీర్తిని ప్రపంచవ్యాప్తంగా చాటిచెప్పిన మహానుభావుడిగా ఆయనను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు,ఎన్టీఆర్ అభిమానులు,కాలనీ వాసులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సంపాదకీయం

## జెన్ ఆల్ఫా.. లోకేష్ ఫ్యూచర్ రెడీ ప్లాన్?

తెలుగుదేశం పార్టీ వార్షిక పండుగ మహానాడు తొలిరోజే ఒక స్పష్టమైన రాజకీయ దిశను చూపెట్టిందనే చర్చ జరుగుతోంది. పసుపు పండుగ వేదికగా టీడీపీ కేవలం ప్రస్తుత రాజకీయాల గురించే మాట్లాడటానికే పరిమితం కాకుండా, రాబోయే తరాలను దృష్టిలో పెట్టుకుని విజన్ పాలసీకి సిద్ధమవుతున్నట్లు సంకేతాలిచ్చిందని అంటున్నారు. ముఖ్యంగా టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి నారా లోకేశ్ ఏకకాలంలో రెండు వేర్వేరు తరాలను ఆకట్టుకునేలా వ్యూహాత్మకంగా ప్రసంగించారని అంటున్నారు . ఒకవైపు పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ నుంచి వస్తున్న వస్తున్న పాత క్యాడర్ భావోద్వేగాలకు పెద్దపీట వేస్తూనే మరోవైపు గ్లోబల్ ట్రెండ్స్ కు తగ్గట్టు జెన్ జీ, జెన్ ఆల్ఫా అంటూ కొత్త తరాన్ని ఆకర్షించేలా మంత్రి లోకేశ్ ప్రకటనలు ఉన్నాయని అంటున్నారు. మహానాడు తొలిరోజు తీసుకున్న నిర్ణయాలు, ఐటీ మంత్రి నారా లోకేష్ ప్రసంగం గమనిస్తే టీడీపీ తనను తాను ఒక 'ఫ్యూచర్ రెడీ' డిజిటల్ పార్టీగా ప్రొజెక్ట్ చేసుకోడానికి ప్రయత్నాలు ప్రారంభించిందని విశ్లేషిస్తున్నారు'జెన్ ఆల్ఫా'పై తొలిసారిగా చర్చ ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా జెన్ జీ కోసమే చర్చ జరుగుతోంది. ప్రపంచంలో ఎక్కడ ఏ రాజకీయ, సామాజిక ఉద్యమం జరిగినా దాని వెనుక జెన్ జీ యువతే ఉంటున్నారు. తాజాగా ఆన్ లైన్ సంచలనంగా మారిన 'కాక్రోచ్ జనతా పార్టీ' కూడా జెన్ జీ ప్రభావమే అని విశ్లేషిస్తున్నారు. జెన్ జీ అంటే 1997 నుంచి 2012 మధ్య పుట్టినవారు. అంటే దాదాపు 30 ఏళ్లలోపు ఉన్న యువత సామాజిక మాధ్యమాల్లోనూ సామాజిక కార్యక్రమాల్లోనూ ఎక్కువగా ప్రభావితమవుతున్నారని చెబుతున్నారు. ఈ తరాన్ని ఆకట్టుకోవడంతోపాటు వారి తర్వాత వచ్చే తరాన్ని ఆకర్షించేలా ఫ్యూచర్ ప్లాన్ రెడీ చేస్తున్నట్లు మంత్రి లోకేశ్ ప్రకటించడం ఆసక్తికర చర్చగా మారిందని అంటున్నారు. మహానాడు వేదికగా జెన్ జీతోపాటు జెన్ ఆల్ఫా కోసమూ తాము పనిచేస్తున్నామని, వారికి గొప్ప అవకాశాలు ఉన్నాయని లోకేశ్ ప్రకటించారు. దీంతో జెన్ ఆల్ఫా గ్రూప్ పై చర్చ మొదలైంది. 2010 నుంచి 2024 మధ్య జన్మించిన పిల్లలను జెన్ ఆల్ఫా తరంగా పిలుస్తున్నారని చెబుతున్నారు. లోకేష్ లాంగ్ టర్మ్ ఫోకస్ ప్రస్తుతం జెన్ జీ ఓటర్లను ఆకట్టుకునేందుకే రాజకీయ పార్టీలు ఆరాటపడుతుండగా, యువనేత నారా లోకేష్ ఒకడుగు ముందుకు వేసి 'జెన్ ఆల్ఫా' పేరు ప్రస్తావించడం రాజకీయ విశ్లేషకులను సైతం ఆశ్చర్యపరిచింది. ఇది కేవలం ఒక ప్రసంగ పాఠమే కాదని, రాబోయే 15–20 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ ప్రయాణానికి టీడీపీ సిద్ధమవుతోందనడానికి సంకేతంగా చూడాలని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. అమరావతి క్వాంటమ్ వ్యాలీ, ఏఐ సిటీ, గ్లోబల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ వంటి సాంకేతిక అంశాలను లోకేష్ నిరంతరం ప్రస్తావించడం వెనుక ఉద్దేశం ఇదే అంటున్నారు. సాంకేతికతతో పెరిగే 'జెన్ ఆల్ఫా' మానసిక స్థితికి తగ్గట్టుగా పార్టీని ఇప్పటి నుంచే మలచాలనేది లోకేశ్ వ్యూహంగా కనిపిస్తోందని చెబుతున్నారు. 33% మహిళా టికెట్లు ఈ ఫ్యూచర్–రెడీ మైండ్‌సెట్ మహానాడు నిర్వహణలోనూ స్పష్టంగా కనిపించిందని అంటున్నారు. భౌతికంగా హాజరైన క్యాడర్‌తో పాటు డిజిటల్ మాధ్యమాల ద్వారా లక్షలాది మందిని అనుసంధానిస్తూ నిర్వహించిన 'హైబ్రిడ్ మహానాడు' సాంకేతికతకు అద్దం పట్టిందని చెబుతున్నారు. దీనికి తోడు, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలకు 33 శాతం టికెట్లు కేటాయిస్తామని లోకేష్ ప్రకటించడం అత్యంత సాహసోపేతమైన నిర్ణయంగా అభివర్ణిస్తున్నారు. ఇటు సామాజిక సమీకరణాలను బ్యాలెన్స్ చేస్తూనే, అటు భవిష్యత్తు రాజకీయాల్లో మహిళా నాయకత్వాన్ని పెంచేందుకు ఇది ఉపయోగపడుతుందని చెబుతున్నారు. భావోద్వేగానికి.. టెక్నాలజీకి ముడిపడేనా? పార్టీ వర్కింగ్ ప్రెసిడెంటుగా బాధ్యతలు స్వీకరించిన లోకేశ్ అత్యంత కఠినమైన సవాల్ స్వీకరించారని అంటున్నారు. ఎన్టీఆర్ ఆశయాలు, సంక్షేమ పథకాలు, పాత తరం గ్రౌండ్ లెవెల్ పాలిటిక్స్‌ను వదలకుండా... ఈ సరికొత్త 'జెన్ జీ', 'జెన్ ఆల్ఫా' టెక్నాలజీ విజన్‌తో ఎలా అనుసంధానిస్తారు అనేది చూడాల్సివుందని అంటున్నారు. ఈ సరికొత్త 'టూ–జెనరేషన్' పొలిటికల్ థియరీ వినడానికి, వెబ్ వేదికలపై చర్చించడానికి చాలా ఆకర్షణీయంగా ఉన్నప్పటికీ, క్షేత్రస్థాయిలో అంత సులభంగా అమలవుతుందా? అనేది మిలియన్ డాలర్ల ప్రశ్నగా ఉందని అంటున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పాత క్యాడర్ ఇంకా సాంప్రదాయ రాజకీయ శైలిలోనే ఉన్నారని వారిని డిజిటల్ ఓటర్ల ఆలోచనలకు అనుగుణంగా మార్చడం పెద్ద సవాల్ గా చెబుతున్నారు.

## ఆకుల విజయ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా మజ్జిగ పంపిణీ

### సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుంటున్న ఆకుల శ్రీనివాస్ కుటుంబ సభ్యులు



విజయవాడ పశ్చిమ మే 28: (వార్తా ప్రభ ప్రతినిధి)ప్రముఖ వ్యాపారవేత్త ఆకుల విజయకుమార్ పుట్టినరోజు వేడుకలు భవానిపురంలోని ఆకుల రాజేశ్వరరావు వీధిలో గురువారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సామాజిక సేవా దృక్పథంతో ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని బాటసారులకు, వాహనదారులకు ఉపశమనం కలిగించేందుకు 'ఆకుల యూత్' సభ్యుల ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖ సామాజిక వేత్త ఆకుల శ్రీనివాస్ కుమార్ మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాల పట్ల తమ కుటుంబ సభ్యులు ఎల్లవేళలా ముందుంటారని చెప్పారు. తమ కుమారుడు ఆకుల విజయ్ కుమార్ సైతం అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని చెప్పారు. మండుతున్న ఎండల్లో వాహనదారులకు, ప్రయాణికులకు చల్లటి మజ్జిగను అందించడం అభినందనీయమని అన్నారు. ఈ మజ్జిగ పంపిణీ కార్యక్రమంలో సిహెచ్. వెంకటరావు (సివిఆర్), వంశీ, భాస్కర్, ఎం.రవి, సంజయ్, రఫ్, పులి కార్తీక్, పులి క్రాంతి, ఫ్రోజన్ ఖాన్, వినయ్, రాజాబాబు, ఆకుల దినేష్ కుమార్, ఆకుల విజయ్ కుమార్, సూర్య, శ్రీకాంత్, అవినాష్ ఖాజా తదితరులు పాల్గొన్నారు. మండుతున్న ఎండల్లో ప్రజలకు ఉపశమనం కలిగించేలా చల్లటి మజ్జిగను పంపిణీ చేయడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ సామాజిక సేవలో ఆకుల శ్రీనివాస్ కుటుంబ సభ్యులు ఎల్లప్పుడు ముందు ఉండటం అభినందనీయమని ప్రశంసించారు.

# మహానాడు వేదికగా చంద్రబాబు అబద్ధాల జాతర

- సొంత ఎజెండా శూన్యం,జగన్ పై ఏడ్వడమే పని
- తండ్రీకొడుకుల దిగజారుడు రాజకీయాలకు కాలం చెల్లింది- కామరాజ్ హరీష్



విజయవాడ పశ్చిమ మే 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)తెలుగుదేశం పార్టీ పసుపు పండుగ 'మహానాడు' కాస్తా, వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పై అడ్డగోలుగా నూరిపోసే విష ప్రచార వేదికగా మారిపోయిందని ఎన్టీఆర్ జిల్లా వైఎస్సార్సీపీ అధికార ప్రతినిధి కామరాజ్ హరీష్ కుమార్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గురువారం మీడియాకు విడుదల చేసిన ఓ పత్రిక ప్రకటనలో చంద్రబాబు,లోకేష్‌ల వైఖరిపై ఆయన నిప్పులు చెరిగారు. మహానాడులో తమ పార్టీ సంస్థాగత బలం గురించి మాట్లాడుకునే దమ్ములేక,ఉదయం లేచింది మొదలు రాత్రి పడుకునే వరకు కేవలం 'జగన్నామస్మరణ' చేయడమే పరమావధిగా పెట్టుకున్నారని దుయ్యబట్టారు. వైఎస్ జగన్ పేరు ఎత్తకుండా,ఆయనపై ఏడవకుండా చంద్రబాబుకు ముద్ద దిగడం లేదని హరీష్ కుమార్ ఎద్దేవా చేశారు. సూపర్ 6 ఒక పచ్చి మోసం -- రెండేళ్ల బాబు పాలన దారుణ వైఫల్యం!?ఎన్నికల నాడు అధికార దాహంతో ప్రజలకు అడ్డగోలు హామీలిచ్చి,నేడు రెండేళ్లు గడుస్తున్నా ఆ 'సూపర్ 6' వాగ్దానాలను తుంగలో తొక్కారని హరీష్ కుమార్ మండిపడ్డారు. ?తల్లికి వందనం ఎటు పోయింది??మహిళలకు నెలకు రూ. 1500 ఏమయ్యాయి??ఉచిత సిలిండర్లు,నిరుద్యోగ భృతి హామీలు ఏ కడలిలో కలిశాయి??ఇలాంటి ఏ ఒక్క హామీని నెరవేర్చకుండా,నిస్సిగ్గుగా రెండేళ్లు పూర్తి చేసుకున్న చంద్రబాబు నాయుడుకు పేద ప్రజల కష్టాలు,కన్నీళ్లు పట్టవా అని నిలదీశారు. నమ్మి ఓట్లేసిన ప్రజలను దగా చేసినందుకు చంద్రబాబు,లోకేష్‌లు రాష్ట్ర ప్రజలకు బహిరంగ క్షమాపణచెప్పాలని డిమాండ్ చేశారు. ??చంద్రబాబు,లోకేష్‌ల అసమర్థత వల్లే రాష్ట్రంలో పేదలు అల్లాడిపోతున్నారని హరీష్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో గడప గడపకూ అందిన సంక్షేమ పథకాలను రద్దు చేసి,పేదల పొట్టగొట్టిన ఈ తండ్రీకొడుకులు,మహానాడులో కూర్చుని ఇంకా నీతులు చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. మీ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి ప్రతిపక్షంపై బురదజల్లడం మానుకోవాలని హెచ్చరించారు. ప్రజల సమస్యలను గాలికొదిలేసి,కేవలం రాజకీయ లబ్ధి కోసం పాకులాడుతున్న చంద్రబాబు ప్రభుత్వానికి కాలం దగ్గరపడిందని,ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే వరకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున అసెంబ్లీ లోపలా,బయటా చంద్రబాబు సర్కార్‌ను ఉక్కిరిబిక్కిరి చేస్తామని,ప్రజా క్షేత్రంలో వీరికి తగిన బుద్ధి చెబుతామని కామరాజ్ హరీష్ కుమార్ ఘాటుగా హెచ్చరించారు.

ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, పద్మశ్రీ, కళాప్రపూర్ణ డా. నందమూరి తారక రామారావు గారి జయంతి సందర్భంగా......

# ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి స్మరించుకున్న నగర పోలీస్ కమీషనర్ ఎస్. వి. రాజ శేఖర బాబు



విజయవాడ పశ్చిమ మే 28 :(వార్తా ప్రభ ప్రతినిధి) ఆంధ్రప్రదేశ్ దివంగత మాజీ ముఖ్యమంత్రి పద్మశ్రీ, కళాప్రపూర్ణ డాక్టర్ నందమూరి తారక రామారావు (యన్.టి.ఆర్) జయంతి సందర్భంగా నగర పోలీస్ కమీషనర్ ఎస్. వి. రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్. వారి కార్యాలయంలో డాక్టర్ నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలవేసి వారు చేసిన సేవలను స్మరించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నగర పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ.....దివంగత నందమూరి తారక రామారావు (యన్.టి.ఆర్) 1923, మే 28 వ తేదీన కృష్ణా జిల్లా, పామర్రు మండలంలోని, నిమ్మకూరు గ్రామంలో లక్ష్మయ్య, వెంకట రామమ్మ దంపతులకు జన్మించారని, పట్టుదలకూ, క్రమశిక్షణకు మారుపేరైన వ్యక్తిగా పేరుగాంచారని, తెలుగుజాతికీ, తెలుగుభాషకూ దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చిన వ్యక్తి, విశ్వ విఖ్యాత నటసార్వభౌముడుగా బిరుదాంకితుడైన రామారావు , తన 44 ఏళ్ళ సినిమా జీవితంలో 13 చారిత్రికాలు, 55 జానపద, 186 సాంఘిక, 44 పౌరాణిక చిత్రాలు చేసారని, ఎన్.టి.ఆర్. క్రమశిక్షణ, పట్టుధల భావి తరాలకు స్ఫూర్తిదాయకమని, వారి నైతిక విలువలను యువత ఆదర్శంగా తీసుకోవాలి అని సీ పి అన్నారు. తెలుగు జాతికి నందమూరి తారక రామారావు అందించిన సేవలు అమోఘమని, ఎన్నో రంగాలలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిన వ్యక్తి అని, ఎన్టీఆర్ అసాధారణ జీవితం, దూరదృష్టితో కూడిన నాయకత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధిపై గాఢమైన ముద్రవేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర పోలీస్ కమీషనర్ తో పాటు సి. పి. ఓ అధికారులు, పోలీస్ అధికారులు, సి.పి.ఓ.సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


# ఆకుల విజయ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా మజ్జిగ పంపిణీ

### సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుంటున్న ఆకుల శ్రీనివాస్ కుటుంబ సభ్యులు





విజయవాడ పశ్చిమ మే 28: (వార్తా ప్రభ ప్రతినిధి)ప్రముఖ వ్యాపారవేత్త ఆకుల విజయకుమార్ పుట్టినరోజు వేడుకలు భవానిపురంలోని ఆకుల రాజేశ్వరరావు వీధిలో గురువారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సామాజిక సేవా దృక్పథంతో ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని బాటసారులకు, వాహనదారులకు ఉపశమనం కలిగించేందుకు 'ఆకుల యూత్' సభ్యుల ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖ సామాజిక వేత్త ఆకుల శ్రీనివాస్ కుమార్ మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాల పట్ల తమ కుటుంబ సభ్యులు ఎల్లవేళలా ముందుంటారని చెప్పారు. తమ కుమారుడు ఆకుల విజయ్ కుమార్ సైతం అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని చెప్పారు. మండుతున్న ఎండల్లో వాహనదారులకు, ప్రయాణికులకు చల్లటి మజ్జిగను అందించడం అభినందనీయమని అన్నారు. ఈ మజ్జిగ పంపిణీ కార్యక్రమంలో సిహెచ్. వెంకటరావు (సివిఆర్), వంశీ, భాస్కర్, ఎం.రవి, సంజయ్, రఫ్, పులి కార్తీక్, పులి క్రాంతి, ఫ్రోజన్ ఖాన్, వినయ్, రాజాబాబు, ఆకుల దినేష్ కుమార్, ఆకుల విజయ్ కుమార్, సూర్య, శ్రీకాంత్, అవినాష్ ఖాజా తదితరులు పాల్గొన్నారు. మండుతున్న ఎండల్లో ప్రజలకు ఉపశమనం కలిగించేలా చల్లటి మజ్జిగను పంపిణీ చేయడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ సామాజిక సేవలో ఆకుల శ్రీనివాస్ కుటుంబ సభ్యులు ఎల్లప్పుడు ముందు ఉండటం అభినందనీయమని ప్రశంసించారు.


# 46, 47 మ డివిజన్లో దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ కి ఘన నివాళులు



విజయవాడ పశ్చిమ మే 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 46,47 డివిజనుల్లో దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరుగుతున్న మహానాడు కార్యక్రమంగుర్రం కొండ ఆఫీసు నందు రెండు రోజులు తెలుగుదేశం కార్యకర్తలు, నాయకులు అందరూ పాల్గొని ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ స్థాపకులు స్వర్గీయ కీర్తిశేషులు నందమూరి తారకరామారావు 103 వ జయంతి సందర్భంగా కేక్ కటింగ్ చేసి ,ఆర్యవైశ్య చైర్మన్ దూండి రాకేష్ అధ్యక్షున 46 47 డివిజన్లో తెలుగుదేశం కార్యకర్తలకి సన్మానం చేసి తెలుగుదేశం స్టేట్ ఆఫీసు నుంచి లైవ్ ద్వారా కార్యక్రమానికి వీక్షించి , విజయవంతం చేసినందుకు అందరికీ డివిజన్ అధ్యక్షులు నాగోతి రామారావు , మరియు ప్రధాన కార్యదర్శి కట్టా సాంబయ్య ద్వారా అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.

# ఎన్టీఆర్ జయంతి తెలుగు వారందరికీ పండుగ రోజు

- తొమ్మిది నెలల్లోనే పార్టీని అధికారంలోకి తెచ్చిన మహానుభావుడు ఎన్టీఆర్
- బడుగు బలహీన వర్గాల కోసం పెట్టిన పార్టీ టిడిపి
- ఎన్టీఆర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎంపీ కేశినేని చిన్ని



విజయవాడ పశ్చిమ మే 28 :(వార్తా ప్రభ ప్రతినిధి) విజయవాడ గురునానక్ కాలనీలోని ఎంపీ కార్యాలయం నందు ఎన్టీఆర్ 103 వ జయంతి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకకు విజయవాడ పార్లమెంటు సభ్యులు ఎంపీ కేశినేని చిన్ని ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ని సంవత్సరాలైనా ఎన్టీఆర్ యుగపురుషుడైనని కేవలం 9 నెలల్లోనే పార్టీని స్థాపించి అధికారంలోకి తీసుకువచ్చిన మహానుభావుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం తెలుగుదేశం పార్టీని స్థాపించారని అన్నారు. పటేల్ పట్వారి వ్యవస్థను రూపుమాపి సామాన్య ప్రజలకు న్యాయం చేసిన వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ ఆధిపత్యాన్ని తగ్గించి జాతీయస్థాయిలో ఫ్రంట్ ను అధికారంలోకి తెచ్చిన గొప్ప వ్యక్తి ఎన్టీఆర్ అని అన్నారు. ఎన్టీఆర్ ఆశయాల బాటలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు పార్టీని అన్ని విధాలుగా ముందుకు నడిపిస్తూ అధికారంలోకి పార్టీని తీసుకువచ్చారని యువ నేత లోకేష్ సైతం పార్టీని అన్ని విధాలుగా ముందుండి నడిపిస్తూ పాత తరం నవతరం యువతరం అందరినీ సమన్వయం చేస్తూ నడిపిస్తున్నారని కొనియాడారుత్వరలో వైసిపి చేపట్టబోయే వెన్నుపోటు కార్యక్రమాలపై మాజీ సీఎం జగన్ పై ఎంపీ చిన్ని కీలక వ్యాఖ్యలు చేశారు. తల్లి చెల్లిని జగన్ వెన్నుపోటు పొడిచారని బాబాయిని గొడ్డలి పోటు పొడిచాడని అందుకే వైసిపి గొడ్డలి పార్టీ అని వెన్నుపోటు దారులంతా ఆ పార్టీలోనే ఉన్నారని తీవ్రంగా విమర్శించారు. జగన్ కుటుంబ సభ్యులనే కాదు రాష్ట్ర ప్రజలందరినీ కూడా వెన్నుపోటు పొడిచారని అన్నారు. ఎన్టీఆర్ జయంతి వేడుకల్లో టిడిపి సీనియర్ నాయకులు బొప్పన భవకుమార్ నాగ వంశం కార్పొరేషన్ చైర్మన్ ఎరుపోతు రమణ జాస్తి సాంబశివరావు చెన్నుపాటి గాంధీ చెన్నుపాటి ఉషారాణి నరసింహ చౌదరి సొంగ సంజయ్ వర్మ సంతోష్ కుమార్ చలసాని రమణ ప్రేమనాథ్ కోనేరు కిషోర్ బంక నాగమణి వ్యాస్ మాదిగని గురునాథం మరియు టిడిపి నేతలు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి పేర్ని నానిని మర్యాదపూర్వకంగా కలిసిన జడ్పిటిసి...



కృత్తివెన్ను మే 28 :(వార్తా ప్రభ ప్రతినిధి) వైఎస్ఆర్ సి పి కృష్ణాజిల్లా అధ్యక్షుడు మాజీ మంత్రి పేర్ని నాని ని మర్యాదపూర్వకంగా కలిసిన కృత్తివెన్ను జడ్పిటిసి మైలా రత్నకుమారి. ఇటీవల వైఎస్ఆర్సిపి జోన్ 3 వర్కింగ్ ప్రెసిడెంట్ గా అధినాయకత్వం నియమించిన సందర్భంగా గురువారం తన నియామకానికి సహకరించిన మాజీ దచీశీఅవగమంత్రి పేర్ని నాని ని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. తనమీద నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకులు అందరికీ ఆమె ధన్యవాదాలు తెలియజేశారు.

# మిల్క్ ఫ్యాక్టరీ ప్రాంగణంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ కి ఘన నివాళులు





విజయవాడ పశ్చిమ మే 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)మిల్క్ ఫ్యాక్టరీ ఆవరణలో దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 103 వ జయంతి వేడుకలను నిర్వహించారు. విజయ వాడ, మిల్క్ ఫ్యాక్టరీ ఆవరణలో గల ఎన్.టి.ఆర్ కాంస్య విగ్రహము నకు పూలమాలలు వేసిన కృష్ణా మిల్క్ యూనియన్ ఛైర్మన్ చలసాని ఆంజనేయులు ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భముగా ఛైర్మన్ మాట్లాడుతూ మ్యాక్స్ చట్ట రూపకర్త, సహకార రంగ స్ఫూర్తి ప్రదాత, సహకార రంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చిన మహనీయుడు ఎన్.టి.ఆర్ అని, ఆయన అవలంబించిన విధానములు మరియు సహకార రంగము బలోపేతానికి ఆయన చేసిన కృషి ఫలితమే జిల్లా లో సహకార వ్యవస్థ భారతదేశంలోనే అత్యుత్తమమైనదిగా, ఆదర్శవంతంగా పనిచేస్తుందన్నారు. మ్యాక్స్ చట్టము ద్వారా రైతులకు స్వయం ప్రతిపత్తి కలిపించి వారి ఉత్పాదనలకు వారే ధర నిర్ణయించుకోవాలి అనే ఎన్.టి.ఆర్ ఆశయాలు మరియు ఆలోచనలను తు.చా. తప్పకుండా పాటిస్తూ, దేశంలోనే అత్యధిక పాల సేకరణ ధరను చెలిస్తున్న సహకార సంస్థ కృష్ణా మిల్క్ యూనియన్ అని ఛైర్మన్ ఈ సందర్భముగా తెలిపారు. అంతే కాకుండా పాడి రైతులకు క్రమం తప్పకుండా ధర వ్యత్యాసము చెల్లించుట, మరియు వివిధ పాడి రైతు మరియు పశు సంక్షేమ కార్యక్రమాలు అందిస్తూ అహర్నిశలు పాడి రైతుల ఆర్థిక స్వావలంబనకు మరియు అభివృద్ధికి కృషి చేస్తున్న సంస్థ కృష్ణా మిల్క్ యూనియన్ అని తెలిపారు. ఈ కార్యక్రమములో మేనేజింగ్ డైరెక్టర్ కొల్లి ఈశ్వర బాబు , సమితి అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులతో కలిసి బక్రీద్ ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు





విజయవాడ పశ్చిమ మే 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)త్యాగానికి, భక్తికి ప్రతీకగా నిలిచే బక్రీద్ పండుగను పురస్కరించుకొని విజయవాడలో ముస్లిం సోదరులతో కలిసి మాజీ మంత్రి, విజయవాడ పశ్చిమ నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇంచార్జ్ వెలంపల్లి శ్రీనివాసరావు ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. స్థానిక చిట్టినగర్‌లోని మోతి మస్జీద్ ఈద్గా వద్ద గురువారం నిర్వహించిన బక్రీద్ ప్రార్థనలకు ఆయన హాజరయ్యారు.?ఈ సందర్భంగా ముస్లిం సోదరులందరికీ మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈద్గా వద్దకు వచ్చిన ప్రతి ఒక్కరినీ ఆయన ఆత్మీయంగా ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు మార్చుకున్నారు. సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వాలు వర్ధిల్లాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు.?ఈ సందర్భంగా మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ బక్రీద్ పండుగ త్యాగ నిరతిని, దైవభక్తిని చాటిచెప్పే గొప్ప పండుగని. సమాజంలో ప్రతి ఒక్కరూ సమానత్వంతో, కలిసిమెలిసి జీవించాలనేదే ఈ పండుగ ఇచ్చే సందేశమన్నారు. ప్రజలందరి జీవితాల్లో అల్లాహ్ ఆశీస్సులతో సుఖసంతోషాలు, ఐశ్వర్యం కలగాలని కోరుకున్నారు.

## ముస్లిం సోదరులకు గౌస్ మొహిద్దిన్ బక్రీద్ శుభాకాంక్షలు!



విజయవాడ పశ్చిమ మే 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)బక్రీద్ సందర్భంగా ఈరోజు పాత రాజ రాజేశ్వరిపేట లోని నయూశీ మసీదు వద్ద జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో వైయస్ఆర్ సిపి రాష్ట్ర కార్యదర్శి,పార్టీ సెంట్రల్ నియోజకవర్గ పరిశీలకులు షేక్ గౌస్ మొహిద్దీన్ పాల్గొని ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## త్యాగానికి ప్రతీక బక్రీద్ పండుగ



చేజర్ల మే 28 (వార్తాప్రభ) చేజర్లలో గురువారం ముస్లిం సోదరులు బక్రీదు పండుగను పుర స్కరించుకుని భక్తిశ్రద్ధలతో బస్టాండ్ లో ఉన్న ఈద్గా లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించడం జరిగినది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బక్రీద్ పండుగను త్యాగానికి ప్రతీకగా జరుపుకుంటామని తెలపడం జరిగింది. ప్రతి ఒక్కరి మీద సహృదయం కలిగిన మనసు ఉండాలని వారు తెలిపారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు ఒకరికొకరు బక్రీద్ పండుగను పురస్కరించుకొని శుభాకాంక్షలు తెలుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో చేజర్ల ముస్లిం సోదరులు మత గురువులు పాల్గొని అల్లా ఆశీస్సులను ఆశీర్వాదాలు పొందడం జరిగింది.

# కల్తీ కి బ్రాండ్ అంబాసిడర్ జగన్

- జగన్ రాష్ట్రానికి పట్టిన క్యాన్సర్ వ్యాధి లాంటివాడు
- టిడిపిలో మహిళలకు 33% రిజర్వేషన్ అమలు చారిత్రాత్మక నిర్ణయం
- మంత్రి వాసంశెట్టి సుభాష్, ఎంపీ హరీష్ మాధుర్

**కాజులూరు:మే 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)** వైసీపీ అధినేత జగన్ రాష్ట్రానికి పట్టిన క్యాన్సర్ వ్యాధి లాంటివాడని, అలాగే కల్తీకి బ్రాండ్ అంబాసిడర్ అని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఘాటుగా విమర్శించారు. మహానాడు రెండో రోజు కార్యక్రమంలో భాగంగా రామచంద్రపురం నియోజవర్గం కాజులూరు మండలం కోలంక గ్రామంలో అమలాపురం ఎంపీ హరీష్ మాధూర్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుత్తుల సాయి, జిల్లా ప్రధాన కార్యదర్శి గంధం పల్లంరాజు, నియోజకవర్గ పరిశీలకు రాలు మజ్జి పద్మావతి, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ రాష్ట్రంలో రెండో రోజు హైబ్రిడ్ మహానాడు ఉత్సాహభరితంగా జరుగుతుందన్నారు. మహిళలకు పెద్దపీట వేస్తూ అధిష్టానం పలు కీలక తీర్మానాలు చేయడం హర్షనీయమన్నారు. మహిళలకు సమాన హక్కులు కల్పించడంతోపాటు, సూపర్ సిక్స్ హామీలు విజయవంతంగా అమలు చేశామన్నారు. స్త్రీ శక్తి పథకం, ఏడాదికి మూడు గ్యాస్



సిలిండర్లు పంపిణీ, తల్లికి వందనం వంటి మహిళా సంక్షేమ పథకాలు అమలు చేశామన్నారు. మహిళా సాధికారత లక్ష్యంగా ప్రభుత్వ పాలన సాగుతుందని, దీనికి విరుద్ధంగా జగన్ తన తల్లిని, చెల్లిని బయటకు గెంటేసిన పరిస్థితి ఉందన్నారు. వైసీపీకు టిడిపి పార్టీకు నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా ఉందని చమత్కరించారు. జగన్ రాష్ట్రానికి పట్టిన క్యాన్సర్ వ్యాధి లాంటి వాడని, జే బ్రాండ్ పేరుతో నకిలీ మద్యం, గంజాయి, అక్రమ మైనింగ్ లను పెంచి పోషించారన్నారు. కూటమి ప్రభుత్వం చరిత్రను తిరగరాస్తు 164 సీట్లు సాధిస్తే, జగన్ 154 సీట్ల నుంచి 11 సీట్లకు తగ్గించుకుని రికార్డు నమోదు చేశారన్నారు. రానున్న ఎన్నికల్లో 11 సీట్ల నుంచి ఒక సీటుకే పరిమితం అవుతారని జోస్యం చెప్పారు. టిడిపి పార్టీ కార్యకర్తల సంక్షేమం లక్ష్యంగా ఎవరైనా అకాల మరణం చెందితే ఐదు లక్షల ప్రమాద బీమా అమలు చేస్తున్నామన్నారు. అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాధుర్ బాలయోగి మాట్లాడుతూ రానున్న 2029 ఎన్నికల్లో తమ పార్టీ మహిళలకు 33% రిజర్వేషన్లు అమలు కోసం అధిష్టానం తీర్మానం చేయడం చారిత్రాత్మక నిర్ణయం అన్నారు. కేంద్ర ప్రభుత్వం 33% అమలు చేసేందుకు చేసిన ప్రయత్నాలు విపక్షాల వల్ల అమలు కాకపోయినా, మహిళా సాధికారత లక్ష్యంగా టిడిపి ఈ నిర్ణయం తీసుకోవడం మహిళ లోకానికి ఇచ్చే గౌరవంగా భావిస్తున్నానన్నారు. రాష్ట్రంలో 1875 క్లస్టర్లలో విజయవంతంగా హైబ్రిడ్ మహానాడు రికార్డు స్థాయిలో జరిగిందన్నారు. పార్టీ స్థాపించిన తొమ్మిది మాసాల్లోనే అధికారం చేపట్టిన ఎన్టీఆర్ ఆశయ సాధనలో సీఎం చంద్రబాబు నాయుడు, పార్టీ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ నడుస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ అక్కల రిశ్వంత్ రాయ్, నియోజకవర్గ పరిశీలకులు మజ్జి పద్మావతి, కాజులూరు మండల టిడిపి అధ్యక్షులు చవ్వాకుల నారాయణమూర్తి, క్లస్టర్ ఇంచార్జ్ వనుం వీరబ్రహ్మం, కో క్లస్టర్ దదాల సత్తిబాబు, రామచంద్రపురం పట్టణ అధ్యక్షులు ఉండవెల్లి శివ, రేవు శ్రీను, సుబ్రహ్మణ్యం, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం పలువురు సీనియర్ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను మంత్రి సుభాష్, ఎంపీ హరీష్, వాసంశెట్టి సత్యం చేతుల మీదుగా ఘనంగా సత్కరించారు. తదనంతరం టి.మామిడాడ, గొల్లపాలెం, వెల్ల లో జరిగిన మహానాడులో మంత్రి సుభాష్ పాల్గొని మాట్లాడారు.

## విద్యుత్ శాఖ ఘోర వైఫల్యం

### - జిల్లా వినియోగదారుల రక్షణ మండలి ప్రతినిధి కర్లపాటి ఆక్షేపణ



**జగ్గయ్యపేట మే 28 (వార్తప్రభ)** జగ్గయ్యపేట అర్బన్ మరియు రూరల్ పరిధిలో షుమారు 24 గంటలపాటు తలెత్తిన సుదీర్ఘ విద్యుత్ కోతపై జిల్లా వినియో గదారుల రక్షణ మండలి (డిస్ట్రిక్ట్ కన్స్యూ మర్ ప్రొ టెక్షన్ కౌన్సిల్ ) ప్రతినిధి, రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య (క్యాపో) ఉపాధ్యక్షులు కర్లపాటి ఒక ప్రకటనలో తీవ్ర ఆక్షేపణ వ్యక్తం చేశారు. నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయలేకపోవడం విద్యుత్ శాఖ సేవలందించడంలో (సర్వీస్ డెలివరీ ) పూర్తిగా విఫలమైంది అనడానికి నిదర్శనమని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వానికి మచ్చ తెచ్చే విధంగా స్థానిక అధికారుల పనితీరు ఉందని ఆక్షేపించారు.ముఖ్యంగా, ఇంత పెద్ద ఎత్తున విద్యుత్ నిలిచిపోయినప్పుడు స్థానిక వినియోగదారులను అప్రమత్తం చేయాల్సిన బాధ్యత ఉన్న అసిస్టెంట్ ఇంజనీర్, అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్లు తమ బాధ్యతను పూర్తిగా విస్మరించారని ఆయన ధ్వజమెత్తారు. లోకల్ వాట్సాప్ గ్రూపుల్లో గానీ, ఇతర మాధ్యమాల్లో గానీ అసలు విద్యుత్ ఎప్పుడు వస్తుంది? సమస్య ఎక్కడ వచ్చింది? అనే విషయాలపై ఒక చిన్న అధికారిక బులిటెన్ కూడా విడుదల చేసి ప్రజలకు సమాచారం ఇవ్వడంలో పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు.' 'వినియోగదారుల రక్షణ చట్టం ప్రకారం నాణ్యమైన సేవలను అందించకపోవడం తీవ్రమైన నేరమన్నారు. విద్యుత్ శాఖ ప్రజల నుండి సకాలంలో బిల్లులు వసూలు చేయడంలో చూపిస్తున్న శ్రద్ధ, సేవలందించడంలో చూపించడం లేదన్నారు. తీవ్రమైన ఎండలకు తోడు దాదాపు 24 గంటల పాటు కరెంట్ లేకపోవడంతో చంటిపిల్లలు, వృద్ధులు, మరియు అనారోగ్యంతో బాధపడుతున్న రోగులు తీవ్ర నరకయాతన అనుభవించారని." ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.గాలివానలు వస్తాయని తెలిసినా ముందస్తు చర్యలు తీసుకోకపోగా, సమస్య వచ్చాక పునరుద్ధరణలో మరియు ప్రజలకు సమాధానం చెప్పడంలో ఘోరంగా విఫలమైన జగ్గయ్యపేట అర్బన్, రూరల్ విద్యుత్ అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు లేఖ వ్రాసినట్లు తెలిపారు.

### జగ్గయ్యపేట నియోజకవర్గంలో రెండవ రోజు మహానాడు

## పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహణ



**జగ్గయ్యపేట మే 28 (వార్తప్రభ)**నియోజకవర్గంలోని 11 క్లస్టర్లలో గురువారం మహానాడు కార్యక్రమం రెండవ రోజు పండుగ వాతావరణంలో ఉత్సాహభరితంగా నిర్వహించబడింది. శాసనసభ్యులు తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమాల్లో పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొని మహానాడును విజయవంతం చేశారు.ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) , శ్రీరాం కృష్ణ పవన్ పెనుగంచిప్రోలు గ్రామంలోని కంతమనేని ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన మహానాడు కార్యక్రమంలో పాల్గొని కేక్ కట్ చేసి అనంతరం చలివేంద్రాన్ని ప్రారంభించి మజ్జిగ పంపిణీ చేశారు.అలాగే జగ్గయ్యపేట పట్టణంలోని అమ్మాని కళాశాలలో నిర్వహించిన మహానాడు కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు పాల్గొన్నారు.జగ్గయ్యపేట, పెనుగంచిప్రోలు, వత్సవాయి, నందిగామ మండలాలలో జరిగిన మహానాడు కార్యక్రమాల్లో శాసనసభ్యులు తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) తనయుడు శ్రీరాం కృష్ణ పవన్ పాల్గొని పార్టీ శ్రేణులను ఉత్సాహపరిచారు.ప్రతి క్లస్టర్‌లో తెలుగుదేశం పార్టీ సిద్ధాంతాలు, పార్టీ అభివృద్ధి కార్యక్రమాలు, భవిష్యత్ కార్యాచరణపై విస్తృతంగా చర్చలు నిర్వహించారు.నాయకుల ప్రసంగాలు, కార్యకర్తల నినాదాలతో మహానాడు ప్రాంగణాలు సందడిగా మారాయి.ఈ కార్యక్రమంలో పెనుగంచిప్రోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల సీతారామయ్య, వత్సవాయి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వడ్లమూడి రాంబాబు, జగ్గయ్యపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కట్టా వెంకట నరసింహారావు, నందిగామ మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి తోట నాగమల్లేశ్వరరావు మరియు నియోజకవర్గంలో వివిధ హోదాలలో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు, సానుభూతి పరులు, తెలుగుదేశం పార్టీ కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అన్న ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగిస్తాం...

### ఎన్టీఆర్ 103 వ జయంతి వేడుకలలో కూటమినేతలు..






**విజయవాడ పశ్చిమ మే 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)**అన్న ఎన్టీఆర్ ఆశయాల కొనసాగింపునకు ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కట్టుబడి ఉన్నారని ఆయన ఆశయాలను కొనసాగిస్తామని మాజీ కార్పొరేటర్లు ఉమ్మడి వెంకటేశ్వరరావు( చంటి) బుల్లా విజయ్ కుమార్, మహాదేవు అప్పాజీరావు, అత్తలూరి ఆదిలక్ష్మీ పెదబాబు , మైలవరపు దుర్గారావు, జనసేన నేత సాయి శరత్, టీడీపీ నేత దాడి మురళి కృష్ణ అన్నారు.. టీడీపీ వ్యవస్థాపకులు ,మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 103 వ జయంతి వేడుకలు గురువారం భవాని పురం ఎన్డీఏ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.. కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ తో కలిసి కూటమి మాజీ కార్పొరేటర్లు, టీడీపీ, బీజేపీ, జనసేన నేతలు కేక్ కట్ చేసి ఎన్టీఆర్ చేసిన సేవలను స్మరించుకున్నారు..ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ ఉమ్మడి వెంకటేశ్వరరావు (చంటి) మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహానేత ఎన్టీఆర్ అని కొనియాడారు. సినీ రంగంలో రాముడు, కృష్ణుడిగా కోట్లాది ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచారన్నారు. ప్రజలకు సేవ చేయడం కోసం తెలుగుదేశం పార్టీని స్థాపించి విజయం సాధించి తెలుగువారి ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన నాయకుడు ఎన్టీఆర్ అని గుర్తు చేశారు.... ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతిని ప్రపంచం మెచ్చే రాజధానిగా తీర్చిదిద్దుతున్నారని అభివృద్ధి వికేంద్రీకరణ చేస్తూ అన్ని ప్రాంతాలను ప్రగతి పదంలో నడిపిస్తున్నారని తెలిపారు.మహిళా సాధికారతకు ఎన్టీఆర్ ప్రాధాన్యం టిడిపి నగర మహిళా ఉపాధ్యక్షురాలు పువ్వుల సలోమిమహిళా సాధికారతే లక్ష్యంగా మహిళలకు ఆస్తి హక్కులు కల్పించిన ఘనత ఎన్టీఆర్ దేనని టీడీపీ నగర మహిళా ఉపాధ్యక్షురాలు పువ్వుల సలోమి అన్నారు.. సంక్షేమ పథకాల ద్వారా సామాన్య ప్రజలకు అండగా నిలిచారని ఎన్టీఆర్ ఆశయాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందుకు తీసుకెళ్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని అన్నారు.. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నేతలు రౌతు రమ్యప్రియ, సరస్వతి,సారిపల్లి రాధ కృష్ణ, బూర కనకరావు, బెవర శ్రీనివాసరావు,గంజి పవన్, ఈగల సాంబశివరావు, శనివారపు శివ, ఇంతియాజ్,పిళ్ళ శ్రీనివాసరావు,సోము వెంకటేశ్వర్లు, బాల కోటి (దాసు), బొల్లేపల్లి కోటేశ్వరరావు,గడ్డిపాటి కిరణ్ తదితరులు పాల్గొన్నారు...

## కేరళ మాజీ సిఎం, సిపిఎం అగ్రనేత పినరయ్ విజయన్ ఇండ్లపై ఇడి దాడులకు వ్యతిరేకంగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం



**జగ్గయ్యపేట మే 28 (వార్తప్రభ)**కేరళలో మాజీ సిఎం, సిపిఎం పోలిట్‌బ్యూరో సభ్యులు పినరయి విజయన్ ఇంటి మీద, త్రివేంద్రం, కన్నూర్, ఇతర అనేక ప్రాంతాల్లో ఉద్దేశ్యపూర్వకంగా, పథకం ప్రకారం, కుట్రపూరితంగా ఈడీ (ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్) దాడులు జరపడాన్ని నిరసిస్తూ గురువారం పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద జగ్గయ్యపేట మండల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం ప్రణయ్ తేజ మాట్లాడుతూ కేరళ మాజీ సిఎం, సిపిఎం అగ్రనేత పినరయి విజయన్ కేరళలో 10 సంవత్సరాల ముఖ్యమంత్రి పాలనలో నిజాయితీకి ఆయన నిదర్శనం అన్నారు. బిజెపి పార్టీకి ఇడి, ఎన్ ఐ ఎ, సిబిఐ తొత్తులుగా మారాయి అన్నారు. బిజెపి, కాంగ్రెస్ ఆయనపై రాజకీయ కక్షలతో ఈ దాడులు చేయించిందన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని కాల రాస్తుందని ఇటువంటి దాడులను ప్రతిపక్షాలు సైతం తిప్పి కొట్టాలని, రానున్న రోజులలో ప్రజలు ఆయా పార్టీలను భూస్థాపితం చేస్తాయని హెచ్చరించారు. ఇదే రకమైన కక్షపూరిత వ్యవహారం కొనసాగితే మాత్రం, ఇది దేశవ్యాప్త ఉద్యమంగా కూడా మారుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జగ్గయ్యపేట మండల, పట్టణ కార్యదర్శి ఎస్ నాగమణి, సిపిఎం పార్టీ నాయకులు కాకనబోయిన లింగారావు, కోట కృష్ణ, దంతాల వెంకటేశ్వర్లు, దంతాల నరేంద్ర, కోట రవికుమార్, రావెళ్ల శేషు, వివి రాంప్రసాద్, కే రామకృష్ణ, కే శ్రీనివాసరావు, షేక్ మేరా సాహెబ్, కాకనబోయిన సుబ్బారావు, ఆలీ, బూచమ్మ, ఎస్ రామనాథం తదితరులు పాల్గొన్నారు.

# పేటలో ఘనంగా మహానాడు - ఎన్టీఆర్ జయంతి



**అనుమసముద్రంపేట మే 28 (వార్తాప్రభ ప్రతినిధి)** తెలుగుదేశం పార్టీ అధినేత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయాలకు అనుగుణంగా రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆత్మకూరు శాసనసభ్యులు ఆనం రామనారాయణరెడ్డి ఆదేశాల మేరకు మండల కేంద్రమైన ఏఎస్ పేట లోని కామాక్షి కళ్యాణ మండపంలో వర్చువల్ మహానాడు వేడుకలను రెండవ రోజైన గురువారం ఘనంగా నిర్వహించారు మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆదేశాల మేరకు రెండు రోజులపాటు ఏఎస్ పేట లోని కామాక్షి కళ్యాణ మండపంలో వర్చువల్ మహానాడు ను నిర్వహించారు ఈ మేరకు మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని ఎల్ఈడి స్క్రీన్ ల ద్వారా మహానాడు కార్యక్రమాన్ని వీక్షించారు ఈ సందర్భంగా మండల టిడిపి కన్వీనర్ రాష్ట్ర ఎడ్యుకేషన్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ అబ్బూరి రమేష్ నాయుడు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి నియోజకవర్గ టిడిపి సీనియర్ నాయకులు కే రవీంద్రారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా తొలుత తెలుగు జాతి ఆత్మగౌరవ ప్రతీక టిడిపి పార్టీ వ్యవస్థాపకుడు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఏఎస్పేటలోని బస్టాండ్ సెంటర్లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు అనంతరం మహానాడు ప్రాంగణం వద్ద ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు అలాగే భారీ కేక్ ను కట్ చేసి పార్టీ నేతలు కార్యకర్తలు అభిమానులకు పంచిపెట్టారు ఈ సందర్భంగా టిడిపి నేతలు మాట్లాడుతూ ఎన్టీఆర్ తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహా నేత అని కొనియాడారు పేద బడుగు వర్గాల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేశారని పేర్కొన్నారు. అలాగే ఎన్టీఆర్ ఆశయాలను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముందుకు తీసుకెళ్తూ రాష్ట్ర అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని మంత్రి నారా లోకేష్ యువతకు పూర్తిగా నిలుస్తున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి నేత కే రవీంద్రారెడ్డి మండల టిడిపి నాయకులు కె నరసింహారెడ్డి పులిమి సుధాకర్ రెడ్డి ఏలూరి మాల్యాద్రి నాయుడు నంది వివేకానంద రెడ్డి అల్లంపాటి మాధవరెడ్డి దేవరాల హజరతయ్యా పైడి శ్రీనివాసులు దలువాయి వెంకటేశ్వర్లు సురేష్ నాయుడు వెంకటేశ్వర్లు నాయుడు తెలుగు యువత మండల అధ్యక్షులు సూరం నవీన్ కుమార్ నరసయ్య షేక్ రహమత్ నవాజ్ రఫీ ఖాజా మియా వెంకట్ రెడ్డి అల్లంపాటి సుబ్బారెడ్డి లక్ష్మీనరసయ్య పద్మయ్య మండలంలోని టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు





**చేజర్ల మే 28 (వార్తాప్రభ)** మండల కేంద్రంలోని చేజర్ల గ్రామంలో మహానాడు రెండవ రోజు కార్యక్రమంలో భాగంగా ఘనంగా ఈ వేడుకలు నిర్వహించారు.అలాగే తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ డాక్టర్ నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా బుధవారం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మరియు కిమ్స్ హాస్పిటల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తాళ్లూరి గిరినాయుడు పాల్గొని చేజర్ల బస్టాండ్ లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించి టిడిపి పార్టీ జెండా ఆవిష్కరణ చేసారు.బారీ కేక్ కటింగ్ అనంతరం మహానాడు కార్యక్రమాన్ని తిలకించారు.ఈ కార్యక్రమంలో గొల్లపల్లి తెలుగుదేశం పార్టీ నాయకులు సోమశిల 24 ఎల్ కాలువ అధ్యక్షులు ఉడత హజరత్తయ్య యాదవ్ వారి కార్యకర్తలుతో కలిసి మహానాడులో పాల్గొన్నారు. అలాగే ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు షేక్ సిరాజుద్దీన్ సీనియర్ నాయకులు రావి లక్ష్మీనరసారెడ్డి సొసైటీ చైర్మన్ బూదళ్ళ వీర రాఘవరెడ్డి ఎన్టీఆర్ అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విజయన్ పై దాడి గర్హనీయం




**విజయవాడ పశ్చిమ మే 28 :(వార్తా ప్రభ ప్రతినిధి )** కేరళం రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, సీపీఐ (ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు పినరయి విజయన్ కుటుంబం పై ఈడీ దాడులు అత్యంత గర్హనీయమని వక్తలు పేర్కొన్నారు. మండలంలోని నున్న గ్రామంలో గురువారం కోటకట్ట సెంటర్, కో-ఆపరేటివ్ సొసైటీ వద్ద సిపిఐ(ఎం) నున్న శాఖ ఆధ్వర్యంలో సభలు జరిగాయి. దేశంలో ఎక్కడ ఈడీ దాడులు జరిగినా డజన్ల కొద్దీ సాక్ష్యాధార డాక్యుమెంట్లు స్వాధీనం చేసుకున్న ఉదంతాలు ప్రజలందరికీ తెలుసని- మొదటిసారిగా విజయన్, 12 మంది బంధువుల కుటుంబాలపై ఏడున్నర గంటల పాటు ఏకధాటిగా దాడులు జరిపినా ఒక్క పత్రమూ ఆధారమూ లభించకపోవడం విశేషమని పార్టీ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎన్సీహెచ్ శ్రీనివాస్, పి.ఎన్.ఎం. జిల్లా అధ్యక్షుడు జి.వి.రంగారెడ్డి, పార్టీ స్థానిక శాఖ కార్యదర్శి జి.చినవెంకటరెడ్డి పేర్కొన్నారు. యావన్మందీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అప్రజాస్వామిక పద్ధతుల్ని అర్ధంచేసుకోవాలని, ఐక్యంగా ప్రతిఘటించాలని విజ్ఞప్తిచేశారు. విజయన్ హయాంలో ఆ రాష్ట్రంలో అత్యంత దారిద్ర్య రేఖను రూపుమాపి కేంద్ర ప్రభుత్వ ప్రశంసలందుకున్న విషయాన్ని ఎన్సీహెచ్ గుర్తుచేశారు. రైతాంగాన్ని ఆదుకోవడం, కార్మికులకు కనీస వేతనాలు అమలుజేయడం... విద్య, వైద్యం సహా అనేక రంగాల్లో రాష్ట్రాన్ని దేశంలోనే ముందుపీఠిన నిలిపిన ఘనత విజయన్ సర్కారుదేనన్నారు. విజయన్ ఈడీ దాడుల్ని దేశంలో అనేక పార్టీలు ఖండించినా తెలుగుదేశం, మిత్రపక్షాలకు మాత్రం నోరుపెగలడంలేదని నిరసించారు. అనేకానేక తీవ్ర ఆరోపణలు చేసి.. తీరా పార్టీలో చేర్చుకున్నాక వారినే అందలమెక్కించిన చరిత్ర బీజేపీదని రంగారెడ్డి దుయ్యబట్టారు. కేరళంలో సిపిఐ(ఎం) ను బలహీనపరచకపోతే బీజేపీకి నూకలు దక్కవని తేలినందునే కేంద్రం కుట్రపూరితంగా దాడులు చేయించిందని నిరసించారు. ఎరువులు, పెట్రో ఉత్పత్తుల ధరలు భారీగా పెరిగి రైతులకు మోడీ సర్కారులో తీవ్ర అన్యాయం జరుగుతోందని వెంకటరెడ్డి ఆవేదనచెందారు. కార్యక్రమంలో ఇంకా ఎం.ఆంజనేయులు (పార్టీ మండల కార్యదర్శి), కె.శ్రీనివాసరెడ్డి, గుంటక హనుమాన్ రెడ్డి, పి.వెంకటేశ్వరరెడ్డి, సురేష్, కోటేశ్వరరావు, గుర్రప్ప తదితరులు కూడా పాల్గొన్నారు.

### కార్పొరేషన్ లో దివంగత నందమూరి తారక రామారావు గారి 103 జయంతి వేడుకలు



**విజయవాడ పశ్చిమ మే 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ ఏ.రవీంద్రరావు గురువారం ఉదయం విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో గల కమాండ్ కంట్రోల్ రూమ్ నందు స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి వేడుకలను సిబ్బందితో ఘనంగా నిర్వహించారు. ముందుగా నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ నందమూరి తారక రామారావు తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానుభావులని, ఆయన ప్రజాసేవతో అపారమైన పేరు ప్రఖ్యాతులను సంతరించుకున్నారు. ఆయన నేతృత్వంలో రాష్ట్రానికి చేసిన సేవలను మనం ఎప్పటికీ మరిచిపోలేమని అన్నారు. ఈ కార్యక్రమంలో విఎంసి సిబ్బంది పాల్గొన్నారు.

### అన్నదానం కు, గోసంరక్షణ కు లక్ష రూపాయల విరాళం



**పెనుగంచిప్రోలు, మే 28( వార్త ప్రభ )**పెనుగంచిప్రోలు లో వేంచేసి వున్న శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం లో జరుగు అన్నదానం కు ఎన్టీఆర్ జిల్లా విజయవాడ నగరం మొగల్రాజపురం వాస్తవ్యులు నిమ్మగడ్డ చక్రపాణి లావణ్య దంపతులు కుటుంబ సమేతంగా శ్రీ తిరుపతమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ కార్య నిర్వహణ అధికారి బి మహేశ్వర్ రెడ్డి సూచనల మేరకు శ్రీ తిరుపతమ్మ అమ్మవారి నిత్య అన్నదాన పథకమునకు 50 వేల రూపాయలు, శ్రీ అమ్మవారి గోశాల గోసంరక్షణకు 50 వేల రూపాయలు విరాళముగా ఆలయ ఏఈవో జె శ్రీనివాసరావు సూపరింటెంట్ లక్ష్మణ్ లకు అందజేశారు. వారికి ఆలయ ఇన్స్పెక్టర్ బద్దుల కృష్ణమోహన్ అర్చకులు వేద పండితులచే వేద ఆశీర్వచనం చేసి అమ్మవారి శేష వస్త్రములు తీర్థప్రసాదములు అందజేశారు..

# అర్హులైన ప్రతి ఒక్కరూ సి.ఎం. సహాయనిధిని వినియోగించుకోవాలి

**● లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి ధృవీకరణ పత్రాలను అందజేసిన బిఆర్ఎస్ నాయకులు ● చింతల్ పార్టీ కార్యాలయంలో పత్రాల పంపిణీ.. ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ చొరవపై హర్షం**

**చింతల్, మే 28, (వార్తాప్రభ)** : అనారోగ్యంతో బాధపడుతూ మెరుగైన వైద్యం కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) ఒక వరమని బిఆర్ఎస్ శాసనసభాపక్ష విప్, నియోజకవర్గ శాసనసభ్యులు (ఎమ్మెల్యే) కేపీ. వివేకానంద్ పేర్కొన్నారు. ఎమ్మెల్యే చొరవతో మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి ధృవీకరణ పత్రాలను (ఎల్ఓసీ) గురువారం చింతల్‌లోని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు ఘనంగా అందజేశారు.

**లబ్ధిదారుల వివరాలు:** వైద్య ఖర్చుల నిమిత్తం నియోజకవర్గ పరిధిలోని వివిధ విభాగాలకు (డివిజన్లు) చెందిన ఇద్దరు అభాగ్యులకు ఈ సహాయం అందింది.లి లిసూరారం విభాగం:లి నెహ్రూ నగర్ ప్రాంతానికి చెందిన కొండవీటి అన్నమ్మ భర్త కె. మంతెనయ్య వైద్య నిమిత్తం డెబ్బై ఐదు వేల రూపాయలు మంజూరయ్యాయి.లి లిసుభాష్ నగర్ విభాగం:లి సూరారం కాలనీకి చెందిన నూకారపు సూర్యనారాయణ తండ్రి ఎన్. రామి నాయుడు వైద్య ఖర్చుల నిమిత్తం ఒక లక్ష యాభై వేల రూపాయలు మంజూరయ్యాయి.ఆయా విభాగాలకు చెందిన ముఖ్య నాయకులు ఈ ధృవీకరణ పత్రాలను



లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి వారి కుటుంబ సభ్యులకు అందజేసి, ధైర్యం చెప్పారు. ఆపత్కాలంలో తమకు ఆర్థిక భరోసా కల్పించినందుకు లబ్ధిదారుల కుటుంబాలు ముఖ్యమంత్రికి, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశాయి. ఈ పంపిణీ కార్యక్రమంలో మాజీ



కార్పొరేటర్లు మంత్రి సత్యనారాయణ, సురేష్ రెడ్డి, విభాగం అధ్యక్షులు పోలే శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి సిద్దిక్ లతో పాటు పార్టీ ప్రముఖులు, నాయకులు బలరాం రెడ్డి, గుబ్బల లక్ష్మీనారాయణ, ప్రభుదాస్, దుర్గారావు, వెంకట్ రెడ్డి, విజయ్ కుమార్, లక్ష్మణ్, రాజు, సత్యనారాయణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఈడీ దాడులు ప్రజాస్వామ్యానికి విఘాతం - సిపిఎం



**గన్నవరం,మే 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కేరళ మాజీ ముఖ్యమంత్రి పినరయి విజయన్ కుటుంబ సభ్యులు ఉండే 12 ప్రాంతాల్లో ఈడీ బుధవారం ఉదయం ఐదు గంటలపాటు చేసిన దాడులు విఫలమయ్యాయని సీపీఎం జిల్లా కార్యదర్శి వై. నరసింహారావు అన్నారు.గన్నవరం మండల కేంద్రంలో వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. 'ఈడీ–మోడీ డౌన్ డౌన్', 'గో బ్యాక్' అంటూ నినాదాలు చేశారు. ప్రశ్నించే గొంతులను దాడులతో అణచలేరని నరసింహారావు పేర్కొన్నారు.కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరల పెంపును కప్పిపుచ్చేందుకు ఈ దాడులు చేస్తుందని విమర్శించారు. ప్రజా వ్యతిరేక విధానాలను ప్రశ్నిస్తే దాడులతో ఆపలేరని, ఇది మరిన్ని పోరాటాలకు దోహదపడుతుందని హెచ్చరించారు.ప్రజాస్వామ్య దేశమా లేక దాడుల దేశమా అనే సందేహం కలిగేలా మోడీ పరిపాలన సాగుతోందని, ఈ దాడులతో ప్రతిపక్షాలను భయపెట్టలేరన్నారు. ఈడీ దాడులను నిరసిస్తున్న సీపీఎం ఆల్ ఇండియా కార్యదర్శి ఎంఏ బేబీతోపాటు పలువురిని అరెస్టు చేయడం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు. దుర్మార్గంగా కాంగ్రెస్ బిజెపితో కలిసి ఈ దాడులకు పురికొల్పడం మరింత దుర్మార్గమని అన్నారు.ప్రముఖ న్యాయవాది అనుమోలు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, ప్రజాస్వామ్యాన్ని పాతర పెట్టే పద్ధతుల్లో బీజేపీ పరిపాలన సాగుతుందని, ప్రజా ఉద్యమాల ద్వారానే బీజేపీకి అడ్డుకట్ట వేయగలమని అన్నారు. సీపీఐ నాయకులు విజయరావు మాట్లాడుతూ, ఈవీఎంల ద్వారా ప్రజలను మోసగించి అధికారంలోకి వచ్చి దాడులు, బెదిరింపులతో ప్రతిపక్షాలను అణచలేరని అన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి మల్లంపల్లి ఆంజనేయులు, బి. మరియదాసు, మాజీ సర్పంచ్ లు బడుగు బాలమ్మ, గొంగటి వీర్రాజు,మిరప నాగేశ్వరావు, ఆవుటపల్లి సాంబశివరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఈడీ దాడులను ఖండిస్తూ సీపీఎం నిరసన



**ఇబ్రహీంపట్నం,మే 28 (వార్తా ప్రభ ప్రతినిధి):** కేరళ ముఖ్యమంత్రి, సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యులు కామ్రేడ్ పినరయి విజయన్ ఇళ్లపై రాజకీయ ప్రేరేపిత ఈడీ దాడులను తీవ్రంగా ఖండిస్తూ, దేశవ్యాప్త నిరసనల్లో భాగంగా ఇబ్రహీంపట్నం రింగ్ సెంటర్ వద్ద గురువారం సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం రింగ్ సెంటర్లో నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ నిరసనను ఉద్దేశించి సీపీఎం మండల కార్యదర్శి ఎం. మహేష్ మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ముఖ్యంగా వామపక్ష నాయకులను లక్ష్యంగా చేసుకుని ఈడీ, సీబీఐ వంటి కేంద్ర దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేస్తోందని ఆరోపించారు.ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడానికి ప్రజలంతా ఏకం కావాలని ఇదే సమయంలో బిజెపి ప్రభుత్వం ఈడి లాంటి కేంద్ర సంస్థలను జేబు సంస్థలుగా మార్చి ప్రధాన ప్రతిపక్షాలపై దాడులకు పులికల్పటం బిజెపి ప్రభుత్వ సంకుచిత వక్ర రాజకీయ ధోరణికి అర్థం పడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.సిపిఎం పార్టీని,పార్టీ అగ్ర నాయకులు మాజీ ముఖ్యమంత్రి పినరాయ్ విజయన్ బలహీనపరచాలని చూస్తే సహించేది లేదని , ప్రజా సమస్యలు పెరిగిన అధిక ధరలు తగ్గించకుండా సిపిఎం పై దాడులు చేయడం దుర్మార్గమన్నారు భవిష్యత్తులో ఎలాంటి దాడులు కొనసాగితే దేశవ్యాప్తంగా సిపిఎం ఆధ్వర్యంలో ఉద్యమాలు ఉధృతం చేస్తామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం సీనియర్ నాయ కులు ఎ.విఠల్ రావు, నారాయణ,పాపయ్య,రాజేశ్వరి సత్య గౌరీ, కొండమ్మ, శివ, కోటేశ్వరరావు పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు,పార్టీ సానుభూతిపరులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈడీ దాడులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

## ఆణిముత్యాలు -బ్రతుకు పాఠాలు




తొందరపాటు వద్దు
సర్దుబాటే ముద్దు
వెనుకడుగు వేయొద్దు
అశ్రద్ధ చేయొద్దు
విలువైనది సమయము
చేయరాదు వ్యర్థము

చేసుకుంటే మంచిది
ఇల సద్వినియోగము
శ్రమతత్వమే మలుపు
జీవితాల్లో గెలుపు
నోటిని చేస్తే అదుపు
ఉపయోగమే పొదుపు
అగ్నిలాంటిది అహము
చేస్తుందోయ్! భస్మము
జాగ్రత్త దానితో
జయించుము ఓర్పుతో

**-గద్వాల సోమన్న,**
గణితోపాధ్యాయుడు
, ఎమ్మిగనూరు.

## చిత్రకారిణి నాగలక్ష్మీ కుమారి చిత్రాలు మనల్ని పలకరిస్తాయి...

**స్వయంకృషితో పైకి వస్తున్న ఆమెను అభినందిస్తున్నారు...**
**భర్త ప్రోత్సాహం వల్లనే తనీస్థితికి రావడానికి కారణం - నాగలక్ష్మీ కుమారి**





**మచిలీపట్నం, మే 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఏ వ్యక్తి అయినా ఏ రంగంలోనైనా రాణించాలంటే అందుకు తగిన కృషి, పట్టుదల ఉండాలి. కలలు కంటూ కాలక్షేపం చేస్తూ ఉంటే ఫలితాలు ఉండవు. కొందరు గురువుల దగ్గర శిక్షణ పొందుతూ తాను ఎంచుకున్న రంగంలో విశేషంగా కష్టపడుతూ అనుకున్నది సాధిస్తారు. మరికొందరు గురువుల దగ్గర శిక్షణ పొందే అవకాశం లేనివారు తమంతట తాము పుస్తకాలు చదువుతూ ప్రఖ్యాతిగాంచిన మేధావులను స్ఫూర్తిగా తీసుకొని రాణిస్తారు. అతి తక్కువ కాలంలోనే గుర్తింపు పొందుతారు.అటువంటి వారిలో బండి కట్ల నాగలక్ష్మీ కుమారి ఒకరు. చిన్నతనం నుంచి ఆమెకు చిత్రలేఖనంపై అభిరుచి. అభిరుచికి అనుగుణంగానే ఇతర చిత్రకారుల బొమ్మలు చూసి అనుకరిస్తూ పెన్సిల్ తో బొమ్మలు వేయసాగారు. పదవ తరగతి వరకు చదువుకున్న నాగలక్ష్మీకుమారికి వివాహం అయింది. ఆ తర్వాత సంసారం, బాధ్యతలు. భర్త బండి కట్ల సుష్మణాచారి, భార్య అభిరుచిని గమనించి అప్పటివరకు ఆమె చిత్రీకరించిన బొమ్మలను చూసి ప్రోత్సహించాలన్న నిర్ణయం తీసుకున్నారు. అప్పటినుంచి భార్యకు కావలసిన పెన్సిల్లు, రంగులు, కాగితాలు, కార్డు బోర్డు అన్నీ సమీకరించి వెన్నంటి ఉంటూ వచ్చారు. నాగలక్ష్మీ కుమారి భర్త సుష్మణాచారి వడ్రంగి పనిచేస్తూ, తన పనిలో బిజీగా ఉన్న భార్యను ప్రతిరోజూ ఈరోజు ఏ ఏ బొమ్మలు వేశావు.. ఇంకేం బొమ్మలు వేయాలనుకుంటున్నావు.. ఏ రంగులు కావాలి అంటూ అడిగి, కావలసిన వాటిని విజయవాడ నుంచి కొనుగోలు చేసి తీసుకొచ్చేవారు. ఆ దంపతులు మచిలీపట్నంలో ఉంటున్న నాగలక్ష్మీ కుమారికి కావలసిన రంగులు మచిలీపట్నంలో దొరికేవి కావు. ఒక్కోసారి సుష్మణాచారి భార్యను తీసుకొని విజయవాడకు వెళ్లి రంగులు కొనుక్కుని వచ్చేవారు.హాయిగా సాగుతున్న వారి కుటుంబంలో ఒక్కసారిగా పెను చీకటి చోటు చేసుకుంది. చదువుకుంటున్న ఏడు సంవత్సరాల వాళ్ళ బాబును పాము కాటు వేయడంతో చనిపోయాడు. ఒక బాబు, ఒక పాపతో సంతోషంగా ఉంటున్న ఆ కుటుంబంలో బాబు చనిపోవడంతో ఈ లోకమంతా నాగలక్ష్మీ కుమారికి దూరమైనట్లయింది. బాబు ఆలోచనలతో, దిగులుతో మానసికంగా కృంగిపోయింది. అనారోగ్యం పాలయింది. వేళకు తిండి లేదు, చిత్రాల సరంజా అంతా మూలకు వెళ్లిపోయింది. "ఇక ఇంతే ఈ జీవితం"! అనుకుంది.తన కళ్ళెదుట కటిక నేల మీద కూర్చుని చిత్రాలు గీసే భార్య నిర్జీవంగా ఉండటం తట్టుకోలేని భర్త, కుమార్తె తల్లడిల్లిపోయారు మళ్ళీ లక్ష్మీకుమారిని మామూలు మనిషిని చేసి, చిత్రాలు వేసే విధంగా ప్రోత్సహించాలని గతాన్ని మర్చిపోయే విధంగా తీర్చిదిద్దాలనుకున్నారు. నెమ్మదిగా ఆమె ఆరోగ్యం కుదుట పడసాగింది. అల్లికలతో బుట్టలు అల్లడం, మిషన్ కుట్టడం.. ఇలా రోజులు గడుస్తుండగా భర్త, కుమార్తె నాగ లావణ్యలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోగా మళ్లీ చిత్రాలు గీయడానికి ఆసక్తి కనపరచసాగింది. ఇప్పుడు నాగలక్ష్మీ కుమారి తనలో దాగివున్న సృజనాత్మక శక్తితో అనేక చిత్రాలను గీయడం మొదలుపెట్టారు. ఆర్ట్ ఎగ్జిబిషన్లో తన చిత్రాలను ప్రదర్శించడం మొదలుపెట్టారు. నాలుగు, ఐదు సంవత్సరాలలో చిత్రకారిణిగా 300కు పైగా చిత్రాలు గీశారు. ఎక్కువగా ఆమె చిత్రాలు దేవుళ్ళవే కాకుండా ప్రకృతి రమణీయంతో కూడుకున్న చిత్రాలు కూడా ఉండటం విశేషం. సొంతంగా తనకు తాను తీర్చిదిద్దుకున్న చిత్రకారిని నాగలక్ష్మీకుమారి. ప్రస్తుతం ఆర్ట్ లో డిప్లమో చేస్తున్నారు. మూడు సంవత్సరాల కోర్సులో ఇప్పుడు ఆఖరి సంవత్సరం గడుస్తోంది.చిత్రకళా ప్రదర్శనలో ఔత్సికరాలినైన తన చిత్రాలను పలువురు చూసి ప్రశంసిస్తున్నారు.. అభినందిస్తున్నారు. ఆమె చిత్రాలు మనల్ని పలకరిస్తాయి. చూసిన వెంటనే ఆకట్టుకుంటాయి. ఒక చిత్ర కళాకారుణికి అంతకంటే ఇంకేం కావాలి.వారి మనవడు త్రిలోక్ పదవ తరగతి చదువుతున్నాడు. మనవరాలు రాధా అక్షయ మూడవ తరగతి చదువుతోంది. ఆ ఇద్దరు పలు చిత్రకళ పోటీలలో పాల్గొని బహుమతులు పొందుతూ ఆశీస్సులు అందుకుంటున్నారు. చిత్రకారిణి బండికట్ల నాగలక్ష్మీ కుమారి (55) మరింతగా రాణించి ఇంకా ఇంకా పేరు ప్రఖ్యాతులు పొందాలని ఆశిస్తున్నాం.

## తెలుగు తమ్ముళ్లలో ఉత్సాహం నింపిన పసుపు పండుగ

**రాష్ట్ర వ్యాప్తంగా 7 లక్షలకుపైగా వీక్షణ**
**నేతలు, కార్యకర్తల్లో నూతనోత్సాహం నింపిన మహానాడు**
**టీడీపీ రాష్ట్ర సీనియర్ నేత జంపాల**



**ఇబ్రహీంపట్నం, మే 28 (వార్తా ప్రభ ప్రతినిధి):** రాష్ట్ర వ్యాప్తంగా టీడీపీ మహానాడును ఏడు లక్షల మంది వీక్షించడంతో రెండో రోజు విజయవంతంగా ముగిసిందని టీడీపీ రాష్ట్ర సీనియర్ నేత జంపాల సీతారామయ్య అన్నారు. కొండపల్లి పట్టణ పరిధిలోని ఇబ్రహీంపట్నం క్లస్టర్ 009కు సంబంధించి స్థానిక స్వర్ణ కన్వెన్షన్ లో జరుగుతున్న పసుపు పండుగ మహానాడు గురువారం రెండో రోజుకు చేరింది. నాయకులు, కార్యకర్తలు హాజరై వర్చువల్ గా మహానాడును వీక్షించారు. ఈ సందర్భంగా జంపాల మాట్లాడుతూ టీడీపీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు, వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న టీడీపీ పసుపు పండుగ మహానాడుతో నాయకులు, కార్యకర్తల్లో నూతనోత్సాహం



నెలకొందన్నారు. మైలవరం నియోజకవర్గ పరిధిలో వర్చువల్ గా జరుగుతున్న మహానాడుకు నాయకులు, కార్యకర్తల నుంచి విశేష స్పందన లభిస్తుందని చెప్పారు. ఇందులో భాగంగా క్లస్టర్ పరిధిలో సీనియర్ టీడీపీ కార్యకర్తలను సత్కరించి గౌరవించినట్లు తెలిపారు. మహానాడులో పలు అంశాలపై తీర్మానాలు ప్రవేశపెట్టి ఆమోదిస్తున్నారని చెప్పారు. తొలుత ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నుబోయిన చిట్టిబాబు, క్లస్టర్ ఇన్ చార్జి, కౌన్సిలర్ చనమోలు నారాయణ, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షురాలు, మున్సిపల్ కౌన్సిలర్ ధరణికోట విజయలక్ష్మి, ఇబ్రహీంపట్నం పీఏసీఎస్ చైర్మన్ కోయ నెహ్రూ, కౌన్సిలర్ మైల మహాలక్ష్మి, కో – ఆప్షన్ సభ్యుడు మాబు సుభాని తదితరులు పాల్గొన్నారు. ఇబ్రహీంపట్నం మండల టీడీపీ క్లస్టర్ ఇన్ చార్జి గరికపాటి శివ ఆధ్వర్యంలో జూపూడి శ్రీ వేంకటేశ్వర కళ్యాణ మంటపంలో వర్చువల్ మహానాడు ఘనంగా నిర్వహించారు. మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు పెదర్ల రవి, మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## త్యాగాలకు చిహ్నమే బక్రీద్

**షా బుఖారి ఆస్థాన పీఠాధిపతి అల్తాఫ్ బాబా**
**బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన సీఐ సుబ్రహ్మణ్యం**



**ఇబ్రహీంపట్నం, మే 28(వార్తా ప్రభ ప్రతినిధి):** ఇబ్రహీం ప్రవక్త కుమారుడు ఇస్మాయిల్ ప్రవక్త త్యాగాలకు చిహ్నంగా అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే పండుగ బక్రీద్ అని హజరత్ సయ్యద్ షా బుఖారి ఆస్థాన పీఠాధిపతి అల్తాఫ్ బాబా అన్నారు. పవిత్ర బక్రీద్



పర్వదినాన్ని పురస్కరించుకుని కొండపల్లిలోని షాబుఖారి మసీదులో, ఈద్గాలో గురువారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఒకరికొకరు ఆలింగనం చేసుకుని బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

**మసీదుల వద్ద పూర్తి భద్రత**

బక్రీద్ పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని మసీదుల వద్ద పూర్తి భద్రత ఏర్పాట్లు చేశామని, పండుగ ప్రశాంతంగా జరిగిందని ఇబ్రహీంపట్నం సర్కిల్ ఇన్ స్పెక్టర్ ఎ.సుబ్రహ్మణ్యం తెలిపారు. బందోబస్తు పర్యవేక్షణలో భాగంగా కొండపల్లిలోని హజరత్ సయ్యద్ షాబుఖారి ఆస్థానను సందర్శించారు. అల్తాఫ్ బాబాను కలిసి బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సీఐను ఇస్లాం సాంప్రదాయం ప్రకారం సన్మానించి... పండగ ప్రశాంతంగా జరిగేందుకు సహకరించిన సీఐకి అల్తాఫ్ బాబా ధన్యవాదాలు తెలిపారు.

## ఘనంగా నందమూరి తారక రామా రావు 103 వ జయంతి వేడుకలు



**మల్కాజిగిరి : మే 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ నందమూరి తారక రామా రావు 103 వ జయంతి సందర్భంగా మల్కాజిగిరి అసెంబ్లీ పరిధి లోని సఫిల్ గూడ, గాంధీ నగర్ లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి, కేక్ కట్ చేసి అందరికీ పంచి ఎన్టీఆర్ కు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి అసెంబ్లీ కోఆర్డినేటర్లు వగ్గు చంద్రశేఖర్ రావు, కరణం గోపి, డివిజన్ అధ్యక్షులు పిట్ల రామ క్రిష్ణ ముదిరాజ్, బిగుళ్ల శ్రీనివాస్, బుర్ర రాజు గౌడ్, సోమారం రమేష్, బిగుళ్ల ప్రతాప్, నర్సమ్మ, సుమన్ బాబు, సుధాకర్, సుందర్, లక్ష్మణ్, భాస్కర చారి,ఈశ్వర్,, శ్రీనివాస్, శ్రీనివాస్ నాయుడు, జాకి, రవి, మహేష్, రత్నభూషణ్, మోహన్, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పినరయి విజయన్‌పై ఈడీ దాడి రాజకీయ కక్షసాధింపే

**- సీపీఐ(ఎం) జవహర్‌నగర్ కార్యదర్శి టి.శివన్నారాయణ**
**న్యాయస్థానాలు కొట్టివేసిన కేసును మళ్లీ తెరపైకి తేవడం దురుద్దేశపూరితం**
**వామపక్ష ఉద్యమాన్ని అణచివేసే కుట్రలు ఫలించవని స్పష్టం**



**జవహర్ నగర్, మే 28:(వార్తా ప్రభ)** కేరళ మాజీ ముఖ్యమంత్రి కామ్రేడ్ పినరయి విజయన్ అద్దె ఇంటిపై ఈడీ దాడిని సీపీఐ(ఎం) జవహర్‌నగర్ కార్యదర్శి టి.శివన్నారాయణ తీవ్రంగా ఖండించారు. కేంద్ర ప్రభుత్వం దర్యాప్తు సంస్థలను రాజకీయ ప్రత్యర్థులపై ప్రయోగిస్తోందని విమర్శిం చారు. 1996లో పినరయి విజయన్ విద్యుత్ శాఖ మంత్రిగా ఉన్న సమయంలో జలవిద్యుత్ ప్రాజెక్టుల ఆధునీకరణ కాంట్రాక్టులపై సీబీఐ కేసు నమోదు చేసినప్పటికీ, 2013లో సీబీఐ ప్రత్యేక కోర్టు ఆయనపై ఉన్న అభియోగాలను కొట్టివేసిందని టి.శివన్నారాయణ తెలిపారు. అనంతరం కేరళ హైకోర్టు కూడా కేసును నిలబెట్టలేదన్నారు. ఇప్పటికే న్యాయస్థానాలు స్పష్టత ఇచ్చిన అంశాన్ని మళ్లీ ఈడీ ద్వారా తెరపైకి తేవడం రాజకీయ కక్షసాధింపేనని మండిపడ్డారు. సీబీఐ, ఈడీ, ఆదాయపన్ను శాఖలను కేంద్రం ప్రతిపక్షాలపై వాడుకుంటోందని ఆరోపించారు.ఎలక్టోరల్ బాండ్లను వ్యతిరేకించి, సుప్రీంకోర్టులో పోరాడిన పార్టీ సీపీఐ(ఎం) మాత్రమేనని, వామపక్ష ఉద్యమాన్ని భయపెట్టే ప్రయత్నాలు చెల్లవని టి.శివన్నారాయణ హెచ్చరించారు.

## విద్యుత్ హై వోల్టేజ్ తో నాలుగు లక్షలు విలువ చేసే కరెంట్ సామాన్లు దగ్ధం

**ప్రభుత్వ నుండి ఆర్థిక సహాయాన్ని కోరుతున్న బాధితుడు గోనుగుంట్ల ధనుంజయ**



**జగ్గయ్యపేట మే 28 (వార్తప్రభ)** పట్టణం బలుసుపాడు రోడ్డు కనక దుర్గమ్మ గుడి ఆర్చి ఎదురుగా గల డోర్ నెంబర్ 12–286 ఇంటిలో నివసిస్తున్న గోనుగుంట్ల ధనుంజయ ఇంట్లో విద్యుత్ హై వోల్టేజ్ రావడంతో 4లక్షల విలువ చేసే కరెంటు సామానులో ఏసి,టివి, కబోర్డ్ ,కరెంట్ వైరింగ్, కరెంట్ సామాను,గోడలు పూర్తిగ ధ్వంసం అయ్యాయి.బెడ్ రూంలో తెల్లవార జామున నిద్రిస్తున్న సమయంలో తన తండ్రి మీద నిప్పు రవ్వలు పడటంతో లుంగీ కాలి ప్రమాదం నుండి బయట పడ్డారు.వెంటనే జగ్గయ్యపేట అగ్ని మాపక సిబ్బంది హుటా హుటిన మంటలను ఆర్పి వేసారు.తనకి ఇద్దరు పాపలున్నారని, వీరిలో ఒక్క పాప పూర్తి అంగవైకల్యం కలిగి ఉందన్నారు.ప్రభుత్వ నుండి ఆర్థిక సహాయాన్ని ఇచ్చి చిన్న వ్యాపారస్తుని ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాని,మానవత్వం గలిగిన దాతలను వేడుకున్నారు.

## రెండు రోజుల్లో జనగణన సర్వే పూర్తి చేయాలి

**- జాయింట్ కలెక్టర్ ఇలక్కియా ఆదేశం**
**- ఈలప్రోలు, కొండపల్లిలో జనగణన సర్వే ఆకస్మిక తనిఖీ**



**ఇబ్రహీంపట్నం, మే 28 (వార్తా ప్రభ ప్రతినిధి):** రెండు రోజుల్లో జనగణన సర్వే పూర్తి చేయాలని ఎన్టీఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియా ఆదేశించారు. మండల పరిధిలోని ఈలప్రోలు, కొండపల్లి పట్టణ పరిధిలోని శ్రామిక నగర్, ఎన్టీటీపీఎస్ ఏ కాలనీలో జనగణన సర్వేను గురువారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది చేస్తున్న సర్వే విధానాన్ని పరిశీలించి తగు సూచనలు చేశారు. ఎన్టీటీపీఎస్ ఏ, సీ కాలనీలు, భీమరాజు గుట్ట ప్రాంతాల్లో 90 శాతం సర్వే పూర్తి చేయడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. మిగిలిన ప్రాంతాల్లో కూడా ఇదే స్ఫూర్తితో రెండు రోజుల్లోనే 100 శాతం పూర్తయ్యేలా చూడాలన్నారు. ఏ, సీ కాలనీలు, భీమరాజు గుట్ట ప్రాంతాల్లో జనగణన సర్వే చేసిన సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో ఆర్ అండ్ బీ ఎస్ఈ, ప్రత్యేక అధికారి జి.వి.భాస్కరరావు, మున్సిపల్ మేనేజర్ అండ్ రెవెన్యూ అధికారి వెంకటరత్నం, జనగణన సూపర్ వైజర్ పులి శ్యామల, ఎం.రాజ్యలక్ష్మి, ఎన్యుమరేటర్స్, మున్సిపల్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా అన్న ఎన్టీఆర్ 103వ జయంతి వేడుకలు

● కూటమి నేతలతో కలిసి నివాళులర్పించిన ఎమ్మెల్యే రాము..



గుడివాడ,మే 28 (వార్తాప్రభ) : తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిన మహోన్నతుడు అన్న ఎన్టీఆర్ అని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము కొనియాడారు. స్థానిక ఎన్టీఆర్ స్టేడియం ప్రాంగణంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు 103వ జయంతి వేడుకలు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కూటమి నేతలతో కలిసి ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ మాట్లాడుతూ బలమైన పునాదులతో పార్టీని నెలకొల్పి రాష్ట్ర దశ దిశ మార్చిన మహానాయకుడు ఎన్టీఆర్ అన్నారు. బడుగు బలహీన వర్గాలకు రాజకీయ ప్రాధాన్యత ఇచ్చి పేదవర్గాల అభ్యున్నతికి ఎనలేని కృషి చేశారని కొనియాడారు రాష్ట్రంలో గొప్ప సంస్కరణలు తెచ్చిన యుగపురుషుడు ఎన్టీఆర్, తెలుగు ప్రజల చరిత్రలో శిఖరాగ్రాన ఉన్న మహా మనిషి అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ స్టేట్ వేర్‌హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, గుడివాడ టిడిపి అధ్యక్షుడు పంద్రాజు సాంబయ్య, టిడిపి నాయకులు డాక్టర్ గోర్జి సత్యనారాయణ, లింగం ప్రసాద్, చేకూరు జగన్‌మోహన్‌రావు, ఎన్టీఆర్ స్టేడియం కమిటీ సంయుక్త కార్యదర్శి కిలారపు రంగప్రసాద్, జనసేన నాయకులు సాయన రాజేష్, బిజెపి నాయకులు అంగడాల సతీష్, యర్రపోతు అర్జున్, టిడిపి నాయకులు వంగపండు ఆదినారాయణ, శైలజ, స్టేడియం కమిటీ సభ్యులు, టిడిపి నాయకులు, పార్టీ కార్యకర్తలు, క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# త్యాగానికి ప్రతీక బక్రీద్.. సోదరభావంతో అందరూ కలిసిమెలిసి ఉండాలి

● బక్రీద్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రాము, కూటమి నేతలు..

గుడివాడ,మే 28 (వార్తాప్రభ) : త్యాగానికి, భక్తికి, విశ్వాసానికి ప్రతీకగా నిలిచే పండుగ బక్రీద్ అని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. గుడివాడలో బక్రీద్ పర్వదిన వేడుకలను ముస్లిం సోదరులు గురువారం భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. పట్టణంలోని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ వద్ద గల గుల్జార్ చౌక్ మసీదు ప్రాంగణంలో జరిగిన బక్రీద్ ప్రత్యేక ప్రార్థనల్లో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, కూటమి నాయకులు పాల్గొన్నారు. ప్రార్థనలకు విచ్చేసిన ఎమ్మెల్యే రామును ముస్లిం సాంప్రదాయం ప్రకారం మైనార్టీ నేతలు సత్కరించారు. అనంతరం ప్రార్థనలు ముగిసిన తర్వాత ముస్లిం సోదరులను ఆలింగనం చేసుకుంటూ ఎమ్మెల్యే రాము బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి కట్టుబడి ఉందనీ, మైనార్టీల అభ్యున్నతికి సీఎం చంద్రబాబు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. గుడివాడలో మైనార్టీల సమస్యల పరిష్కారానికి నా వంతు కృషి చేస్తాననీ పేర్కొన్నారు. బక్రీద్ వేడుకల్లో జనసేన ఇన్చార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, సీనియర్ టిడిపి నాయకులు లింగం ప్రసాద్, మైనార్టీ నేతలు షేక్ ఇబ్రహీం, సయ్యద్ జబీన్, జానీ



షరీఫ్, షేక్ సర్కార్, మహమ్మద్ రఫీ, నూర్, సర్తాజ్ పాషా, మోబీన్, హఫీజ్, నాగుల, సోము, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# చంద్రబాబు బూట్లు తుడిచి మాట్లాడు..

–కొడాలి నానిపై ఎమ్మెల్యే రాము ఫైర్



గుడివాడ,మే 28 (వార్తాప్రభ) : మాజీ మంత్రి, వైసీపీ నేత కొడాలి నానిపై గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ సీఎం చంద్రబాబు బూట్లు తుడిచిన తర్వాతే కొడాలి నాని రాజకీయాల గురించి మాట్లాడాలన్నారు. 'ప్రస్తుత పరిస్థితిలో కొడాలి నాని కార్పొరేటర్‌గా కూడా గెలవలేడు.. ఇది నా చాలెంజ్' అని ఎమ్మెల్యే అన్నారు. గుడివాడ ప్రజలు 53 వేల ఓట్ల తేడాతో ఓడించినా కొడాలి నానికి ఇంకా బుద్ధి రాలేదని వ్యాఖ్యానించారు. విజయవాడలో మీడియా ముందు మాట్లాడడం కాదని.. దమ్ముంటే గుడివాడ రావాలని సవాల్ విసిరారు. చేతనైతే గుడివాడ ప్రజలకు సాయం చేసి చూపించాలన్నారు. గుడివాడలో నాని సీటు ఖాళీ అని.. అలాంటి వ్యక్తి గురించి మాట్లాడడం దండగ అంటూ వెనిగండ్ల రాము వ్యాఖ్యానించారు. గుడివాడ ప్రజలు కొడాలి నానిని మరిచిపోయి చాలా కాలం అయిందన్నారు. రాజకీయాల్లో కొంతమందిని ఎన్నిసార్లు అవమానించినా సిగ్గు లేకుండా మీడియా ముందుకు వస్తున్నారంటూ ఫైర్ అయ్యారు. సమాజం ఛీ కొడుతున్నా కొడాలి నాని సిగ్గు శరం లేకుండా విమర్శలు చేస్తున్నారన్నారు. మోదీ, చంద్రబాబు స్థాయి ఏంటి.. కొడాలి నాని స్థాయి ఏంటి అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయాలలో ఏం సాధించావని విమర్శలు చేస్తున్నావని మాజీ మంత్రిని ఎమ్మెల్యే ప్రశ్నించారు. పేపర్ మీద రాసిన స్క్రిప్ట్ లేకుండా మాట్లాడలేని జగన్ ఎక్కడ.. రాజకీయ పరిజ్ఞానం కలిగిన చంద్రబాబు, మోదీ ఎక్కడ అని రాము అన్నారు. 'అమరావతిపై మాట మార్చిన వ్యక్తి జగన్.. మాట మీద నిలబడే వ్యక్తి ఎలా అవుతాడు. ఓడిపోతే చంద్రబాబు బూట్లు తుడుస్తా అన్నావ్.. ఎప్పుడు తుడుస్తావో చెప్పాలి. పనికిమాలిన వైసీపీ నాయకులు సోషల్ మీడియా రీల్స్ కోసం మాట్లాడడం తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదు. నువ్వు గుడివాడలో యాక్టివ్ అవ్వటమే మాకు కావాలి.. రా క్షేత్రస్థాయిలో తేల్చుకుందాం. గుడివాడపై రాజకీయ పరిజ్ఞానం లేని కొడాలి నాని రాష్ట్ర రాజకీయాలపై మాట్లాడడం అవసరమా' అంటూ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము విరుచుకుపడ్డారు.

# జూనియర్ ఎన్టీఆర్ పేరు చెప్పుకుని ఎదిగిన నువ్వా మాట్లాడేది.. ?

● కొడాలి నానికి మాజీ ఎమ్మెల్యే రావి కౌంటర్.. నోటికి వచ్చినట్టు మాట్లాడితే ఊరుకోం అంటూ వార్నింగ్..

గుడివాడ,మే 28 (వార్తాప్రభ) : గుడివాడ రాజకీయాలు మరోసారి వేడెక్కాయి. మాజీ మంత్రి కొడాలి నాని వ్యాఖ్యలకు మాజీ ఎమ్మెల్యే, స్టేట్ వేర్ హౌస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు తీవ్రస్థాయిలో కౌంటర్ ఇచ్చారు. జూనియర్ ఎన్టీఆర్ బూట్లు నాకి రాజకీయాల్లో సీటు తెచ్చుకున్న నువ్వు ఇప్పుడు సంస్కారం గురించి మాట్లాడటం హాస్యాస్పదం. నోటికి వచ్చినట్టు మాట్లాడితే ఇక్కడ ఊరుకునే వాళ్లు ఎవరూ లేరు అంటూ ఫైర్ అయ్యారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రధాని నరేంద్ర మోదీ, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు వంగి వంగి దండాలు పెడుతున్నారని కొడాలి నాని చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ, నీ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి ఎంతమంది కాళ్లు పట్టుకున్నారో ఒకసారి గుర్తు చేసుకో, అవసరమైతే మేమే ప్రజలకు చెబుతాం అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. అలాగే జగన్ కుటుంబ వ్యవహారాలపై వస్తున్న వివాదాలను ప్రస్తావిస్తూ, "మేము తెలుగు దేశం పార్టీగా విమర్శలు చేయాల్సిన అవసరమె లేదు. స్వయంగా వారి కుటుంబ సభ్యులే మాట్లాడుతున్నారు. జగన్మోహన్ రెడ్డికి భయపడి తల్లి అమెరికా వెళ్లి పోయిందని, మరో చెల్లి తన తండ్రిని గొడ్డలితో నరికించిన వారిని మా అన్న కాపాడుతున్నాడు అని మాట్లాడుతోందని, ఇంకో చెల్లి అన్న అని చెప్పుకోవడానికి కూడా పనికిరాడు అంటూ



వ్యాఖ్యలు చేస్తోందని ప్రజలందరూ వింటున్నారు. ఇవేమీ మేము చెబుతున్న మాటలు కావు.. వారి కుటుంబ సభ్యులే చెప్పిన మాటలు అన్నారు గుడివాడ అభివృద్ధిపై కూడా కొడాలి నానిపై తీవ్ర విమర్శలు గుప్పించిన రావి వెంకటేశ్వరరావు, క్యాసినోలు, పేకాటలు, బెట్టింగ్‌లతో యువత భవిష్యత్తును నాశనం చేసి, గుడ్డివాడను అభివృద్ధికి ప్రజలు నీ తీరును గమనించి ఇప్పటికే బుద్ధి చెప్పారు. అయినా నీకు సిగ్గు రాలేదు అంటూ మండిపడ్డారు.

# యుగపురుషుడు ఎన్టీఆర్‌కు ఘన నివాళి

–కోడూరులో టీడీపీ శ్రేణుల భారీ బైక్ ర్యాలీ



కోడూరు, మే 28 (వార్తాప్రభ) : తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి, విశ్వవిఖ్యాత నటసార్వభౌమ నందమూరి తారక రామారావు జయంతి వేడుకలను కోడూరు మండల టీడీపీ శ్రేణులు ఘనంగా నిర్వహించాయి. గురువారం కోడూరు వంతెన సెంటర్ నుంచి ప్రారంభమైన బైక్ ర్యాలీ మెయిన్ రోడ్డు మీదుగా,తూర్పు వైపు,ఎస్టీ కాలనీ మీదుగా మెరక గౌడపాలెంలోని ఎన్టీఆర్ విగ్రహం వరకు "జోహార్ ఎన్టీఆర్, జై తెలుగుదేశం" అంటూ ఉత్సాహంగా సాగింది. భారీ బైక్‌లతో,పార్టీ జెండాలు చేతబట్టి యువత ,పార్టీ శ్రేణులు,ఉత్సాహంగా పాల్గొనడంతో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కనపర్తి శ్రీనివాసరావు, మండల టీడీపీ నాయకులు బండే శ్రీనివాసరావు, కార్యకర్తలు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎన్టీఆర్ ఒక వ్యక్తి కాదు, ఒక శక్తి. తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిన యుగపురుషుడని, పేదలకు కూడు, గూడు, గుడ్డ కల్పించాలన్న ఆయన ఆశయ సాధనకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. రూ. 2కే కిలో బియ్యం, జనతా వస్త్రాలు, పక్కా ఇళ్లు, మహిళలకు ఆస్తిలో సమాన హక్కు, పటేల్ పట్వారీ వ్యవస్థ రద్దు లాంటి చారిత్రక నిర్ణయాలతో పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. ఆ మహనీయుడి స్ఫూర్తితోనే చంద్రబాబు నాయుడు పాలన సాగిస్తున్నారు. బైక్ ర్యాలీ అనంతరం నాయకులు, కార్యకర్తలు స్థానిక పార్టీ కార్యాలయం వద్ద భారీ కేక్ కట్ చేసారు. అనంతరం యధావిధిగా 'మహానాడు'కార్యక్రమంలో పాల్గొన్నారు. మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌చార్జిలు, యువజన విభాగం నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిన మహానేత ఎన్.టి.ఆర్.

–శ్రీ శక్తి మహానాడు లో ఎం.పీ..కేసి నేని శివనాథ్(చిన్ని)





పెనుగంచిప్రోలు, మే 28 (వార్తాప్రభ) : మాజీ ముఖ్యమంత్రివర్యులు, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, తెలుగు ప్రజల ఆత్మగౌరవ ప్రతీక స్వర్గీయ నందమూరి తారక రామారావు 103 జయంతి సందర్భంగా పెనుగంచిప్రోలు లోని ఎన్ టీ ఆర్ విగ్రహానికి ఎం పి కేశినేని శివన్నాద్ స్థానిక నాయకులు, పార్టీ శ్రేణులతో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి అనంతరం తెలుగుదేశం పార్టీ ఆది నాయకత్వం పిలుపు మేరకు పెనుగంచిప్రోలు కంఠ మనేని పంక్షన్ హాల్ లో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల సీతారామయ్య ఆధ్వర్యంలో జరుగు తున్న శ్రీ శక్తి మహానాడు డిజిటల్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎం.పి. శివ నాద్ మాట్లాడుతూఎన్.టీ.ఆర్. 103 వ జయంతి మనం మహానాడు లో జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని, తెలుగు జాతి గౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహానేత ఎన్టీఆర్ ని కొనియాడారు. రాజకీయాలలో ప్రజాసేవకు కొత్త నిర్వచనం ఇచ్చిన నాయకుడు ఎన్టీఆర్ గారేనని, పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ఆయన పాలన సాగిందన్నారు. సినీ రంగంలో అపార ఖ్యాతి గడించినప్పటికీ ప్రజల పట్ల ఉన్న అపారమైన ప్రేమతో రాజకీయాల్లోకి వచ్చి తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు తెలుగుదేశం పార్టీని స్థాపించారని గుర్తు చేశారు.కేవలం తొమ్మిది నెలల వ్యవధిలోనే ప్రజల ఆశీస్సులతో అధికారంలోకి వచ్చి దేశ రాజకీయ చరిత్రలోనే అరుదైన ఘనత సాధించిన మహానేత ఎన్టీఆర్ గారని పేర్కొన్నారు. రెండు రూపాయల కిలో బియ్యం పథకం, మహిళలకు ఆస్తి హక్కులు, పేదలకు గృహాల నిర్మాణం, రైతులకు ప్రోత్సాహక కార్యక్రమాలు, సామాన్య ప్రజలకు పరిపాలనను చేరువ చేసిన ఎన్నో సంస్కరణలు ఆయన దూరదృష్టికి నిదర్శనమని తెలిపారు.తెలుగు సంస్కృతి, సంప్రదాయాలకు ఎన్టీఆర్ చేసిన సేవలు చిరస్మరణీయమని ఎం పి పేర్కొన్నారు. సినిమాల్లో శ్రీరాముడు, శ్రీకృష్ణుడు వంటి పౌరాణిక పాత్రల ద్వారా కోట్లాది మంది ప్రజల హృదయాలలో చెరగని ముద్ర వేశారని అన్నారు. రాజకీయాల్లోనూ అదే నిబద్ధత, నిజాయితీతో ప్రజల కోసం పనిచేసి నాయకత్వానికి కొత్త ప్రమాణాలు ఏర్పరచారని కొనియాడారు.ప్రస్తుతం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం కోసం జరుగుతున్న కార్యక్రమాలన్నీ ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగానే కొనసాగుతున్నాయని తెలిపారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలందరూ ఎన్టీఆర్ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎన్టీఆర్ సేవలను స్మరించుకుంటూ నినాదాలు చేసి కేక్ కట్ చేశారు..అనంతరం ఎం పి శివ నాద్ కార్యకర్తలకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీఅధ్యక్షులు చింతల సీతారామయ్య, మాజీ ఎంపిపి వేగినేటి గోపాల కృష్ణ మూర్తి, సోసైటీ అధ్యక్షులు కర్ల వెంకట నారాయణ,అనిగండ్ల పాడు సోసైటీ అధ్యక్షులు అత్తు లూరి అచ్చు త రావు,పోలంపల్లి డ్యామ్ చైర్మన్ పొన్నం బాలాజీ విజయవాడ పార్లమెంట్ అధికార ప్రతినిధి నల్లమోలు శివ వర ప్రసాద్,శ్రీ తిరుపతమ్మ ఆలయ మాజీ చేర్మెన్లు నూతల పాటి చెన్న కేశవ రావు ఉత్సవ కమిటీ చైర్మన్ చుంచు రమేష్, మాజీ జెడ్ పి టీ సి లు కాకాని శ్రీను, గజ్జి కృష్ణ మూర్తి, గింజుపల్లి.దేవి తెలుగు యూవతనాయకులు గోపీ..లగడపాటి ప్రవీణ్,మాజీ సర్పంచ్ జిల్లేపల్లి సుదీర్ బాబు,మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మాదల శ్రీనివాసరరావు, ప్రెస్ క్లబ్ కార్యదర్శి బోళ్ల రవికుమార్, కొత్తపల్లి సతీష్ కుమార్,ఎం పిటిసి పొందూరి విజయలక్ష్మి మాజీ సోసైటీ అధ్యక్షులు పొందూరి శ్రీనివాసరావు తోట్టెం పూడి మురళీ దేవినేని చంద్రశేఖర్, మాదినేని వెంకట్రావు, శివా, నల్లపు నేని కొండ, మహమ్మద్ అజాద్,రాజు తెలుగు మహిళలు గింజుపల్లి అరుణ, సూర్య కుమారి,న ల్లపు నేని జ్యోతి మండల సమైఖ్య అధ్యక్షురాలు కర్ల కోటేశ్వరి,వివిధ హోదాలలో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మహిళా సాధికారతలో టీడీపీ మరో చారిత్రాత్మక ముందడుగు

● 33% రిజర్వేషన్లపై లోకేశ్ ప్రకటన ● మహిళా లోకానికి ఇది గర్వకారణమైన రోజు ● ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య

నందిగామ,మే 28 (వార్తాప్రభ) : మహానాడు వేదికగా తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ రానున్న ఎన్నికల నుంచే మహిళలకు 33 శాతం రాజకీయ రిజర్వేషన్లు అమలు చేస్తామని ప్రకటించడంపై నందిగామ శాసనసభ్యురాలు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య గారు హర్షం వ్యక్తం చేశారు.గురువారం ఎమ్మెల్యే కార్యలయం నుండి విడుదలైన ఒ ప్రకటనలో ఎమ్మెల్యే మాట్లాడుతూ "ఒక మహిళా ప్రజాప్రతినిధిగా లోకేశ్ ప్రకటన నా హృదయాన్ని ఆనందంతో, గర్వంతో నింపింది. ఇది ఎన్నికల నినాదం కాదు మహిళలను పాలనా పీఠాలపై కూర్చోబెట్టి, నిజమైన పాలకులను చేసే చారిత్రాత్మక సంకల్పం" అని కొనియాడారు.మహిళల అభ్యున్నతి, సాధికారత కోసం తెలుగుదేశం పార్టీ మొదటి నుంచీ అచంచల నిబద్ధతతో పనిచేస్తోందని ఆమె గుర్తుచేశారు.యుగపురుషుడు



ఎన్టీఆర్ గారు మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించి నాడే వారికి సమాజంలో ఆత్మగౌరవాన్ని అందించారు. పార్టీ అధినేత శ్రీ నారా చంద్రబాబు నాయుడు డ్వాక్రా విప్లవం ద్వారా ప్రతి మహిళను ఆర్థికంగా స్వావలంబన దిశగా నడిపించి, ఒక శక్తిగా నిలబెట్టారు.జాతీయ స్థాయిలో మహిళా రిజర్వేషన్ బిల్లు అమలులో జాప్యం జరుగుతున్నప్పటికీ, ఆ పరిస్థితులను సాకుగా తీసుకోకుండా మహిళల పట్ల తమకున్న చిత్తశుద్ధిని నిరూపిస్తూ తెలుగుదేశం పార్టీ స్వచ్ఛందంగా ఈ విప్లవాత్మక నిర్ణయం తీసుకోవడం దేశ రాజకీయాలకే దిక్సూచి అని ఆమె అభిప్రాయపడ్డారు.రాబోయే రోజుల్లో మరింత మంది మహిళలు చట్టసభల్లోకి అడుగుపెట్టి, ప్రజాసేవలో క్రియాశీలక పాత్ర పోషించేలా మార్గం సుగమం చేసిన నారా లోకేశ్ కు నందిగామ నియోజకవర్గ మహిళల తరపున, వ్యక్తిగతంగా తన తరపున తంగిరాల సౌమ్య గారు హృదయపూర్వక అభినందనలు కృతజ్ఞతలు తెలియజేశారు.

## పవన్, మోదీ, చంద్రబాబుతో రాష్ట్రాభివృద్ధి : ఎమ్మెల్యే రాము



గుడ్లవల్లేరు,మే 28 (వార్తాప్రభ) : పవన్ మద్దతుతో పాటు మోదీ సహకారంతో సీఎం చంద్రబాబు రాష్ట్రాన్ని అభివద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నారని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. గురువారం గుడ్లవల్లేరు, వేమవరంలో టీడీపీ నిర్వహించిన మహానాడు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. 44కిలోల భారీ కేక్ కట్ చేసి కార్యకర్తలకు ఆయన తినిపించారు. ఇటీవల మతి చెందిన స్వర్గీయ ఎన్టీఆర్, కష్ణాజిల్లా మాజీ టిడిపి అధ్యక్షుడు వల్లభనేని బాబురావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అలాగే ఎన్టీఆర్ జయంతి కేక్ కట్ చేసి కార్యకర్తలకు తినిపించారు. కుచికాయలపూడి గ్రామానికి చెందిన ఈశ్వరరావుకు మంజూరైన రూ. 10లక్షల సీఎం సహాయనిధి చెక్కును ఆయన చేతుల మీదుగా అందజేశారు. ఈ వేడుకల్లో మండల టిడిపి గౌరవ అధ్యక్షులు కొస రాజు బాపయ్య చౌదరి, మండల పార్టీ అధ్యక్షులు పోలవరపు వెంకటరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ పొట్లూరి రవి, శ్రీ కొండాలమ్మవారి దేవస్థానం కమిటీ చైర్మన్ ఈడే మోహన్, ఎస్ఈఆర్ఎమ్ విద్యా సంస్థల చైర్మన్ వల్లభనేని వెంకటరావు, క్లస్టర్ ఇంచార్జులు వల్లభనేని సుబ్బారావు, కొడాలి రామరాజు, పిఎసిఎస్ చైర్మన్లు అట్లూరి ప్రసాద్, యుగంధర్, వెనిగళ్ల నాగేశ్వరరావు, పెన్నేరు రమేష్, మండల టిడిపి నాయకులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, తెలుగు మహిళలు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## చంద్రగూడెంలో నేడు పి జి ఆర్ ఎస్

మైలవరం,మే 28 (వార్తాప్రభ) : ఎన్.టి.ఆర్ జిల్లా, విజయవాడ డివిజన్, మైలవరం మండలం పరిధిలోని చంద్రగూడెం గ్రామములో 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్)' కార్యక్రమం జిల్లా పరిషత్ హైస్కూల్ నందు ఉదయం 10 గంటలకు నిర్వహించడం జరుగుతుందని స్థానిక తహశీల్దార్ అబ్దుల్ దరియ గురువారం ప్రకటన లో తెలిపారు. ఈ కార్యక్రమానికి మైలవరం నియోజకవర్గం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్,ఎన్.టి.ఆర్ జిల్లా కలెక్టర్ హాజరు కానున్నట్లు తెలియజేశారు.అలాగే ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు పాల్గొంటారని తెలిపారు.మైలవరం మండల పరిధిలోని ప్రజలు తమ తమ సమస్యలకు సంబంధించిన అర్జీలు, వినతిపత్రాలు సదరు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో సమర్పించి పరిష్కారము పొందవచ్చునని తహశీల్దార్ పేర్కొన్నారు.

## టిడ్కో గృహాల తిరస్కరించిన లబ్ధిదారుల డీడీ లను వెంటనే చెల్లించాలి.. సిపిఎం పార్టీ



గుడివాడ,మే 28 (వార్తాప్రభ) : స్థానిక సుందరయ్య భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిపిఎం పార్టీ నాయకులు ఆర్ సి పి రెడ్డి మాట్లాడుతూ 2014 సంవత్సరంలో టిడ్కో గృహాల కోసం అనేకమంది ప్రజలు డీడీలు తీసేరని అన్నారు. కొంతమందిని ప్రభుత్వం అనర్హులుగా ప్రకటించింది అయితే అప్పటినుండి ఇప్పటివరకు అనర్హులకు డీడీలను ఇవ్వకపోవడం దారుణం అన్నారు. టిడ్కో గృహాలు అనర్హులు డీడీలను వెంటనే చెల్లించాలని అనేకసార్లు పోరాటం చేసిన అప్పటి వైఎస్ఆర్ ప్రభుత్వం స్పందించలేదు అన్నారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం అనర్హుల డిడిలను చెల్లించాలని నిర్ణయం తీసుకోవడం సంతోషకరమన్నారు అయితే అనేకమంది లబ్ధిదారులు డీడీలు కనపడ లేదు అని అధికారులు చెప్పడం చాలా దారుణం అన్నారు. డీడీలు కనిపించకుండా పోవడానికి కారణమైన అధికారులపై విచారించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ భారీ కుంభకోణం పై విచారణ జరిపించి ప్రజలకు న్యాయం చేయాలని అన్నారు. అంతేకాకుండా ప్రతి లబ్ధిదారుడు కు రూపాయితో సహా డబ్బులు చెల్లించాలని సిపిఎం పార్టీగా డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ సమావేశం లో ఐద్వా పట్టణ కార్యదర్శి పి రజిని తదితరులు పాల్గొన్నారు.

## ఆశీస్సులు అందించిన వైసీపీ పెద్దలు



విస్సన్నపేట,మే 28 (వార్తాప్రభ) : స్థానిక మండలంలోని కొండపర్వ గ్రామ వైసిపి నాయకులు పైడిపాల ప్రవీణ్ కుమార్తె వైష్ణవి నూతన వస్త్రాలంకరణ వేడుకలలో వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మద్దిరెడ్డి సూర్యనారాయణ రెడ్డి హాజరై తమ ఆశీస్సులు అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రామ సర్పంచ్ జి రమేష్ బాబు, ఎంపీపీ గద్దల మల్లయ్య, వైస్ ఎంపీపీ గాజుల శ్రీనివాసరావు,యన్. టి. ఆర్ జిల్లా వైసీపీ కార్యదర్శి పల్లెపాం లక్ష్మయ్య, మండల యస్ సి సెల్ అధ్యక్షులు సిద్దెల మంగయ్య, కోటగిరి రాంబాబు , పైడిపాల కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# కోటి సభ్యత్వం వున్న పార్టీ టీడీపీ ఒక్కటే - కాగిత

## -పెడనలో ముగిసిన రెండు రోజుల మహానాడు



**పెడన,మే 28 (వార్తాప్రభ) :** పెడన నియోజకవర్గంలో ని నాలుగు మండలాల్లో 10 క్లస్టర్ లలో నిర్వహించిన రెండురోజుల వర్చువల్ మహానాడు కార్యక్రమం గురువారం ముగిసింది. ఈ కార్యక్రమంలో పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి కొనకళ్ల బుల్లయ్య తెలుగుదేశం పార్టీ యువ నాయకులు బూరగడ్డ కిషన్ తేజ్ నియోజకవర్గ పరిశీలకులు షేక్ ఆషా తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ వ్యవస్థాపకుడు తెలుగు జాతి ఆత్మగౌరవ ప్రతీక అయిన ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులను సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ విశిష్టతను, ఎన్టీ రామారావు తెలుగు ప్రజలకు అందించిన సేవలను కొనియాడారు. తెలుగు దేశం పార్టీ కోట్లాది మంది ప్రజల విశ్వాసాన్ని సంపాదించుకున్న పార్టీ అని పేర్కొన్న కాగిత కృష్ణ ప్రసాద్ కోటి సభ్యత్వం కలిగిన ఏకైక పార్టీగా టీడీపీ ప్రత్యేక స్థానం సంపాదించుకుందని తెలిపారు. రాష్ట్రానికి భారీ పారిశ్రామిక పెట్టుబడులు తీసుకురావడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అహర్నిశలు కృషి చేస్తున్నారని చెప్పారు. రాష్ట్ర భవిష్యత్తుకు బంగారు బాటలు వేయగల విజనరీ నాయకత్వం చంద్రబాబు నాయుడు దేనని అలాంటి నాయకత్వం రాష్ట్రానికి దక్కడం ప్రజల అదృష్టమని అన్నారు. అలాగే యువనేత విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువస్తున్న మంత్రి నారా లోకేష్ కృషిని కూడా ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ ప్రశంసించారు. ఈకార్యక్రమంలో బొడ్డు వేణుగోపాలరావు అర్జా నగేష్ శలపాటి ప్రసాదోపేతన స్వామినాయుడు గోపి నాగబాబు శిరం ప్రసాద్ యక్కల శ్యామలయ్య పూలబాబు యర్రా రాజా చందన నారాయణరావు పంద్రాజు లక్ష్మణ తదితరులు పాల్గొన్నారు. నియోజకవర్గం కు చెందిన జాతీయ ఉపాధ్యక్షులు బూరగడ్డ వేద వ్యాస్ కేంద్ర కార్యాలయంలో జరిగిన మహానాడు లో పాల్గొన్నారు.

# ప్రైవేటు రంగంలోనూ పారిశ్రామికవాడల అభివృద్ధి

**● జాయింట్ వెంచర్‌గా పారిశ్రామిక పార్కుల ఏర్పాటు ● ఔత్సాహిక భూయజమానులకు గొప్ప అవకాశం ● ఈ చొరవలో భాగస్వాములయ్యేందుకు ముందుకు రావాలి ● జిల్లాల కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



**విజయవాడ,మే 28 (వార్తాప్రభ) :** స్వర్ణాంధ్ర, వికసిత్ భారత్ లక్ష్యాల సాధనగా రాష్ట్ర ప్రభుత్వం పారిశ్రామిక రంగ అభివృద్ధికి విశేష కృషి చేస్తోందని.. పెట్టుబడులను, పెట్టుబడిదారులను ప్రోత్సహిస్తూ అభివృద్ధి దిశగా పయనిస్తోందని.. ఇప్పుడు మరో అడుగు ముందుకేసి జిల్లాలో ప్రైవేటు రంగంలోనూ పారిశ్రామిక వాడల అభివృద్ధికి చొరవచూపుతున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. పారిశ్రామిక వృద్ధిని పరుగులు పెట్టించేందుకు వీలుగా పారిశ్రామికవేత్తలకు అనుకూలమైన స్థలాన్ని కేటాయించేందుకు జాయింట్ వెంచర్ విధానంలో ప్రభుత్వం.. ప్రైవేటు భూయజమానులతో కలిసి ఇండస్ట్రియల్ పార్కులు ఏర్పాటు చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన గురువారమిక్కడ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కొత్త చొరవ భూయజమానులకు గొప్ప అవకాశమన్నారు. వనరులు, అవకాశాలు, నైపుణ్యమున్న మానవ వనరులను సద్వినియోగం చేసుకుంటూ ఒక కుటుంబం-ఒక పారిశ్రామికవేత్త దిశగా ప్రభుత్వం వడివడిగా అడుగులేస్తోందని.. పెద్దఎత్తున ఎంఎస్ఎంఈలను ప్రోత్సహిస్తోందని వివరించారు. ఈ నేపథ్యంలో గౌరవ ముఖ్యమంత్రి దిశానిర్దేశానికి అనుగుణంగా జిల్లాలో పరిశ్రమల స్థాపనకు ఉన్న అనుకూల వాతావరణాన్ని ఉపయోగించుకుని ప్రైవేట్ రంగంలోని భూయజమానులతో కలిసి జాయింట్ వెంచర్ ఏర్పాటు చేసి ప్రభుత్వం డెవలపర్‌గా వ్యవహరించి, ఆ భూమిలో పరిశ్రమలకు అవసరమైన అన్నిమౌలిక వసతులు కల్పించి పారిశ్రామిక పార్కుగా అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. ఈ పార్కును ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు అందుబాటులోకి తేనున్నట్లు పేర్కొన్నారు. ఏపీఐఐసీ ద్వారా అభివృద్ధి చేసిన పారిశ్రామిక పార్కులకు అదనంగా అందుబాటులోకి వచ్చే కొత్త జాయింట్ వెంచర్ పారిశ్రామిక పార్కులు నవతరం, యువ పారిశ్రామికవేత్తలకు గొప్ప వరమని.. ఈ ప్రయత్నం భూయజమానులకు కూడా మంచి అవకాశమన్నారు. జిల్లాలో ఆసక్తి కలిగిన భూయజమానులు జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఇన్వెస్టర్ డెస్క్ ఇన్‌ఛార్జ్ అధికారి, జిల్లాపరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ (98857 29555)ను వ్యక్తిగతంగా లేదా ఫోన్‌ద్వారా సంప్రదించవచ్చని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు.

# పగలు ఇంటి దొంగతనాలకు పాల్పడుతున్న ముద్దాయి అరెస్టు



**కాకినాడ,మే 28 (వార్తాప్రభ) :** ఇంటి దొంగతనాలకు పాల్పడుతున్న ముద్దాయిని అరెస్టు చేసి అతని వద్ద నుండి రూ.32,00,000 లక్షల విలువైన 225 గ్రాముల బంగారం,ఒక ద్విచక్ర వాహనాన్ని రికవరీ చేశారు.సర్పవరం పోలీసు స్టేషన్ పరిధిలో పలు ప్రాంతాలలో జరిగిన 6పగటి ఇంటి నేరాలను ఛేదించి ముద్దాయి ములపర్తి దుర్గా ప్రసాద్ (31), బర్మా కాలనీ,రేచర్ల పేట, కాకినాడ.అరెస్టు చేశారు.ముద్దాయి పగటి సమయంలో తాళాలు వేసి ఉన్న ఇళ్ళను గుర్తించి తాళాలు పగల గొట్టి ఇంటిలోకి ప్రవేశించి దొంగతనాలకు పాల్పడుతున్నాడు. ఇంటి నేరాలకు పాల్పడుతున్న ముద్దాయిని అరెస్టు చేయడమైనది. ఈ సందర్భంగా కాకినాడ ఎఎస్పీ పాటిల్ దేవరాజ్ మనీష్ మీడియాతో మాట్లాడుతూ సదరు నేరస్తుడిని పట్టుకొని, రికవరీ చేయడంలో ప్రత్యేక కృషి చేసిన కాకినాడ సర్పవరం సి.ఐ. సిహెచ్. ప్రకాష్, సర్పవరం ఎస్.ఐ ఎం. ఏసుబాబు, క్రైమ్ ఎస్.ఐ బి.వెంకటేశ్వర్లు, క్రైమ్ సిబ్బంది, సర్పవరం పోలీసు స్టేషన్ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు.

# స్వచ్ఛభారత్- స్వచ్ఛ ఆంధ్ర




**కృత్తివెన్ను,మే 28 (వార్తాప్రభ) :** వాకర్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 2019 ఆధ్వర్యంలో భీమవరం నందు స్వచ్ఛభారత్ స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో 2019 క్యాబినెట్ సెక్రటరీ ఆధ్వర్యంలో భీమవరం మున్సిపాలిటీ సిబ్బందిమరియు శ్రీ విజ్ఞాన వేదిక వారి సహకారంతో గురువారం లూథరన్ కళాశాల నుండి రెస్ట్ హౌస్ రోడ్డు వరకు క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో గవర్నర్ ఒడుపు గోపి మాట్లాడుతూ వాకర్ ఇంటర్నేషనల్ 40 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడమైనదని ప్రతి ఒక్కరు స్వచ్ఛ ఆంధ్ర కోసం పాటుపడాలని,ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మించాలని కోరారు. క్యాబినెట్ సెక్రటరీ కొప్పినీడి సూర్యప్రకాష్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించుకోవాలని వేయాలని ప్రతి ఒక్కరు కూడా మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ డాక్టర్ చీడే సత్యనారాయణ, మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ ఏ రాంబాబు కన్వీనర్ బోండా శ్రీరామ్ ట్రెజరర్ హనుమంతరావు, గాంధీ రామ్మోహన్రావు, భీమాల శ్రీరామ్ మూర్తి మున్సిపల్ అధికారులు శానిటరీ ఇన్స్పెక్టర్ రమణ,మున్సిపల్ సిబ్బంది స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ చేసిన ఎన్ఆర్ఐ గిరిబాబు



**వినుకొండ/విసన్నపేట,మే 28 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో డిజిటల్ మహానాడు కార్యక్రమంలో భాగంగా కె ఎం ఆర్ వాసవి ఆర్యవైశ్య కళ్యాణ మండపం నందు ఎన్ఆర్ఐ గిరిబాబు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ చేశారు. క్లస్టర్ ఇంచార్జ్ 8 ఎన్ శ్రీనివాసరావు (దాబా శ్రీను), మండల టిడిపి అధ్యక్షులు రాయల సుబ్బారావు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆకుల రాధాకృష్ణ తుమ్మలపల్లి అనిల్ కిలారి అప్పారావు నాదెళ్ల నాగమణి రంగారావు రాజశేఖర్ కంభంపాటి బద్రీనాథ్ రాయల వేణు సాంబశివరావు వడ్లమూడి మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

# మారబోయిన రవి యాదవ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బేరి రామచందర్



**హైదరాబాద్,మే 28 (వార్తాప్రభ) :** శేరిలింగంపల్లి బిఆర్ఎస్ పార్టీ డివిజన్ ఇంచార్జ్ మారబోయిన రవి యాదవ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన బీసీ కులాల ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్. ఈ సందర్భంగా మాట్లాడుతూ మారబోయిన రవి యాదవ్ మునుముందు ఉన్నత పదవులు రావాలని మనస్ఫూర్తిగా భగవంతుని వేడుకొంటూ రవి యాదవ్ యువతరం రాజకీయంలోకి రావాలి మంచి పరిపాలన అందించాలని కోరారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ బహుజనులకు రాజ్యాధికార ఫలాలు అందాలని అన్నారు భేరి రామచంద్ర యాదవ్. యువతకు రాజకీయలో ముందుకు రాణించాలని నేటి సమాజంలో యువత మంచి ఆలోచన తోటి మంచి రాజకీయంతో పేద మధ్య తరగతి బడుగు బలహీన వర్గాలకు సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నేతాజీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కాలనీ ఉపాధ్యక్షులు రాయుడు, గోపి నగర్ బిసి నాయకులు నరసింహా గౌడ్ వెంకటేష్ మేస్త్రి, సందీప్ యాదవ్, రాజు గౌడ్, మేదరి మహేంద్ర సంఘం వెంకట్, గోపాల్ యాదవ్, రాజు యాదవ్, కిరణ్ ముదిరాజ్, శేరిలింగంపల్లి డివిజన్ లో ప్రజా ప్రతినిధులు యువజన నాయకులు మహిళా సోదరులు పెద్ద ఎత్తున పాల్గొని మారిపోయిన రవికుమార్ యాదవ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# ఎన్టీఆర్ కీర్తిప్రతిష్టలు అజరామరం..

**● ఆయన స్ఫూర్తి పథంలో జిల్లా అభివృద్ధికి కృషిచేద్దాం ● పేదల అభ్యున్నతికి సమష్టిగా సేవలందిద్దాం ● స్వర్ణాంధ్ర, వికసిత్ భారత్ లక్ష్యాల సాధనకు ముందడుగు వేద్దాం ● జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



**విజయవాడ,మే 28 (వార్తాప్రభ) :** తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిన మహానేత, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్)గారి కీర్తిప్రతిష్టలు అజరామరమని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పేర్కొన్నారు. ఎన్టీఆర్ జయంతి సందర్భంగా గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ.. ప్రజల సంక్షేమం, పేదల అభ్యున్నతి, సమాజ సేవకు ఎన్టీఆర్ చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. తెలుగు జాతి గర్వపడే విధంగా ఎన్టీఆర్ అమలుచేసిన విప్లవాత్మక పరిపాలనా సంస్కరణలు ప్రతిఒక్కరికీ స్ఫూర్తిదాయకమని.. పరిపాలనను ప్రజలకు చేరువచేయాలనే ఉద్దేశంతో సాహసోపేత నిర్ణయాలను తీసుకున్న మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు. ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సమష్టిగా పనిచేసి జిల్లాను అభివృద్ధి పథంలో నడిపిద్దామని, జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో మరింత ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేద్దామన్నారు. గౌరవ ప్రధాని, గౌరవ ముఖ్యమంత్రి ఆకాంక్షలకు అనుగుణంగా స్వర్ణాంధ్ర -- వికసిత్ భారత్ లక్ష్యాల సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కలెక్టర్ లక్ష్మీశ పిలుపునిచ్చారు.

# దుర్గా సోము ప్రసాద్ ట్రస్టు ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ





**కాకినాడ,మే 28 (వార్తాప్రభ) :** కాకినాడ నగర వాసులకు వేసవి తాపం తీర్చేందుకు దుర్గా సోము ప్రసాద్ ట్రస్టు ఆధ్వర్యంలో కాకినాడ బాలాజీ చెరువు సెంటర్ నందు మెగా చలివేంద్రాన్ని కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ తనయుడు,యువనేత సందీప్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం అధిక ఉష్ణోగ్రతలతో అల్లాడుతున్న నగర వాసులకు ఉపసమ నాన్ని అందించేందుకు దుర్గా సోము ప్రసాద్ ట్రస్టు ఆధ్వర్యంలో మెగా చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. సుమారు 5000 మందికి సరిపడా మజ్జిగను పంపిణీ చేసినట్లు తెలియజేశారు.అలాగే దుర్గా సోము ప్రసాద్ ట్రస్టు ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలను చేస్తూ నగర ప్రజలకు బ్లడ్ బ్యాంకు , ఐ బ్యాంకు ఎన్నో సేవా కార్యక్రమాల ద్వారా విశేష సేవలు అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం సోము స్వాతి మాట్లాడుతూ తమ ట్రస్టు ద్వారా కరోనా సమయంలో కష్టకాలంలో ఉన్న ప్రజలకు అండగా నిలిచి వారికి కావలసిన మెడికల్ కిట్లను పంపిణీ చేశామని,అలాగే గత ఐదు శతాబ్దాలుగా మా వద్దకు సహాయం కోసం వచ్చే ప్రతి కుటుంబానికి కావలసిన ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో యువసేన సతీష్ ,రాజ్ కుమార్, కాశీ ,ఎల్ ఎస్. రావు తదితరులు పాల్గొన్నారు.

# జి.కొండూరు లో ఘనంగా ఎన్టీఆర్ జయంతి



**జి.కొండూరు,మే 28 (వార్తాప్రభ) :** విశ్వవిఖ్యాత నవరస నటనా సార్వభౌమ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, దివంగత నేత డా. నందమూరి తారక రామారావు జయంతిని జి.కొండూరు గ్రామ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఆ పార్టీ నాయకులు,కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు.స్థానిక పీర్ల పంజా సెంటర్ లో ఎన్టీఆర్ నిలువెత్తు విగ్రహానికి, చిత్ర పటానికి పార్టీ నాయకులు పూలమాలలు వేసి జోహార్ ఎన్టీఆర్ అంటూ నినాదాలు చేస్తూ నివాళులర్పించారు.అనంతరం కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా గ్రామ పార్టీ అధ్యక్షుడు పజ్జూరు విజయ్ మాట్లాడుతూ తెలుగు వాడి గుండె గుడిలో కొలువైన యుగపురుషుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా పరిపాలన చేసిన కాలంలో రామ రాజ్యాన్ని తలపించిందని పేర్కొన్నారు. పేదలకు కూడు, గుడ్డ, నీడ అనే నినాదంతో కార్మిక కర్షక బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారం కట్టబెట్టిన ఏకైక సంఘసంస్కర్త నందమూరి తారక రామన్న అని అన్నారు.రెండు రూపాయలకే కిలో బియ్యం, జనతా వస్త్రాలు, పేదలకు పక్కా గృహాలు, ఆడబిడ్డలకు ఆస్తిలో హక్కు, వృద్ధాప్య పింఛన్లు వంటి ఎన్నో చారిత్రాత్మక సంస్కరణలు తీసుకొచ్చిన మహా నాయకుడు నందమూరి తారక రాముడు అని స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రావెళ్ళ కృష్ణ మెమోరియల్ కృష్ణా జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం..

## -టోర్నమెంట్ ప్రారంభించిన టిడిపి ఇన్చార్జి కనపర్తి శ్రీనివాసరావు.





**చల్లపల్లి/అవనిగడ్డ, మే 28 (వార్తాప్రభ) :** దివంగత నేత రావెళ్ళ కృష్ణ మెమోరియల్ ఆధ్వర్యంలో కృష్ణా జిల్లా స్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ ను అవనిగడ్డ నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి కనపర్తి శ్రీనివాసరావు ప్రారంభించారు.దివంగత ముఖ్యమంత్రి, నేషనల్ ఫ్రంట్ చైర్మన్, తెదేపా వ్యవస్థాపక అధినేత ఎన్టీఆర్ జయంతి, మాజీమంత్రి, దివిసీమ గాంధీ మండలి వెంకట కృష్ణారావు శతజయంతి ఉత్సవాల సందర్భంగా రావెళ్ళ కృష్ణ సేవా సమితి అధ్యక్షులు, ఆర్కే కన్వెన్షన్ అధినేత రావెళ్ళ ఉదయ్ కుమార్ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాటు చేశారు.చల్లపల్లి మండలం మంగళాపురం రోడ్డులో జాతీయ రహదారి ప్రక్కన ఆహ్లాదకరమైన వాతావరణంలో ఏర్పాటు చేసిన క్రికెట్ పోటీలను ప్రారంభించిన టిడిపి నేత కనపర్తి శ్రీనివాసరావు కొద్ది సేపు బ్యాటింగ్ చేసి క్రీడాకారుల్లో ఉత్సాహం నింపారు.ఈ సందర్భంగా రావెళ్ళ కృష్ణ మెమోరియల్ తరుపున రావెళ్ళ ఉదయ్ కుమార్ సమకూర్చిన టీ షర్ట్ లను క్రీడాకారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథి కనపర్తి శ్రీనివాసరావు , నిర్వాహకులు రావెళ్ళ ఉదయ్ కుమార్ లు మాట్లాడుతూ యువత చదువుతో పాటు క్రీడలను వ్యసనంగా మార్చుకుని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ నిర్మాణానికి కృషి చేయాలని కోరారు.యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు రావెళ్ళ కృష్ణ సేవా సమితి తరఫున జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు.ముందుగా దివంగత నేతలు ఎన్టీఆర్, మండలి వెంకట కృష్ణారావు,రావెళ్ళ కృష్ణ చిత్రపటాలకు పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.అనంతరం ఎన్టీఆర్ జయంతి సందర్భంగా బర్త్ డే కేక్ ను కట్ చేసి పంపిణీ చేశారు.ఈకార్యక్రమంలో సిఐ ఈశ్వరరావు,ఎస్ఐ దుర్గా వీరాంజనేయులు , పలువురు కూటమి నేతలు,క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



ఎన్టీఆర్ జిల్లా మైలవరం మండలం మైలవరం పట్టణంలో తెలుగు యువత అధ్యక్షులు లంక లితీష్ ఆధ్వర్యంలో టీడీపీ వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావు జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ జయంతి వేడుకలకు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు,తెలుగు యువత భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

-మైలవరం,మే 28 (వార్తాప్రభ) :

# కుంటముక్కలలో ఎన్టీఆర్ జయంతి వేడుకలు



**జి.కొండూరు,మే 28 (వార్తాప్రభ) :** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు జయంతి వేడుకలు కుంటముక్కల గ్రామంలో గురువారం ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో లంక రామకృష్ణ వరప్రసాద్, సందిపాం జయలక్ష్మి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి లంక నాగేశ్వరరావు, పిఎసిఎస్ చైర్మన్ సుఖవాసి శ్రీహరి,మన్నం నాగేశ్వరరావు,గోళ్ల శ్రీనివాసరావు, కె.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada, Andhra Pradesh and Published from D.No.30-22-3/11, Beside Union Bank Of India, Kotha Vantena Road, Seetaramapuram, Vijayawada - 520004, A.P. Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188